RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 320 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఫిబ్రవరి, 23, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ఒక్కసారిగా కూలిన పైకప్పు..

### శ్రీశైలం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం..

- 8 మంది గల్లంతు - ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ఘటన
- మూడు మీటర్ల మేర కుంగిన పైకప్పు...
- సీఎం రేవంత్‌కు ప్రధాని మోడీ ఫోన్
- ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంపై ఆరా..



**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి,22, తెలంగాణ పత్రిక :** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, లోపల పనిచేస్తున్న ఏడుగురు కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టుల లో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించకుండా పనులు వేగంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రమాదానికి దారితీసిందని కార్మికులు ఆరోపిస్తున్నారు.

# మా బిసి లెక్కలన్నీ పక్కా...



### కెసిఆర్‌వి అన్ని దొంగ లెక్కలే

### దేశవ్యాప్తంగా కులగణన చేయడమే రాహుల్ లక్ష్యం..

- తొలి అడుగుగా తెలంగాణ నుంచే ప్రారంభించాం - ఆ ఘనత నాకు దక్కడం అదృష్టం
- రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్, బిజెపిల విమర్శలు - బిసి నేతల సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి,22,తెలంగాణ పత్రిక :** కులగణన విషయంలో ఎంతో మంది రాష్ట్రానికి సీఎంలుగా పనిచేసినా ఎవరికీ రాని అవకాశం తనకు వచ్చిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ మోడల్‌ను దేశం మొత్తం అమలు చేయాలనే కార్యాచరణను రాహుల్ గాంధీ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రజాభవన్ లో ఇవాళ జరిగిన బిసి నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందుకే బీజేపీ నేతలు కులగణనను తప్పుబడుతున్నారన్నారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీసీలదేనని అంతా తానే చూసుకుంటానని అనుకోవడం సరికాదని తెలిపారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకుని శాస్త్రీయంగా కులగణ సర్వే నిర్వహించామని లెక్కలు తప్పు అని కొందరు విమర్శిస్తున్నారని.. ఎక్కడ తప్పు ఉందో బీఆర్ఎస్, బీజేపీ నేతలు చెప్పాలని సవాల్ విసిరారు. న్యాయపరంగా ఇబ్బందులు రావొద్దనే రెండోసారి కులగణన సర్వేకు అవకాశం కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్వాతంత్రం వచ్చాక ఇప్పటి వరకు బీసీల లెక్కలు ఎవరూ తీయలేదని గుర్తు చేశారు రేవంత్. రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాలు డిమాండ్ చేయకముందే రాహుల్ హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు సీఎంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసానికి తాను పూనుకున్నట్లుగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకలజనుల సర్వే పేరుతో కేసీఆర్ కాకి లెక్కలు చెప్పారని ఆ సర్వేలో తప్పులు ఉన్నాయి కాబట్టే లెక్కలు అధికారికంగా బయట పెట్టలేదని అన్నారు.

50ఇళ్లను క్లస్టర్‌గా తీసుకుని అత్యంత పకడ్బందీగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా సర్వే చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో తప్పులు ఎక్కడ ఉన్నాయో చూపించాలని సవాల్ విసిరారు. గణాంకాలు మా ఇష్టపూర్వకంగా తాము రాయలేదని.. ఇంటియజమాని స్వయంగా చెప్పినలెక్కలే మా సర్వేలోఉన్నాయని స్పష్టం చేశారు. తమ లెక్కలను తప్పునిచెప్పేవాళ్లు ఎక్కడైనా వెరిఫై చేసుకోవచ్చని అన్నారు.

పారదర్శకంగా సర్వే చేస్తే విపక్షాలు తప్పని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కామెంట్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు వివరాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓసీల సంఖ్యను కేసీఆర్ తన సకలజనుల సర్వేలో 21శాతంగా చూపించారని వాస్తవానికి తాము చేపట్టిన సమగ్ర సర్వేలో వారు 17శాతమే ఉన్నట్లుగా తేలిందన్నారు.

ఇక్కడే తప్పు ఎవరు చేశారో తేటతెల్లం అవుతోందని సెటైర్లు వేశారు. గుజరాత్‌లో ముస్లింలను బిసిలలో మోడీ కలిపారని అంటూ తమ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లింలను బీసీల్లో కలిపితే బండి సంజయ్ ఎట్లా విమర్శిస్తారని ఫైర్ అయ్యారు.



### దేశ ఎన్నికల ప్రక్రియలో అక్రమ వలసదారుల జోక్యం..

### - ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22 :** దేశ ఎన్నికల ప్రక్రియలో అక్రమ వలసదారులు జోక్యం చేసుకుంటున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఆరోపించారు. శనివారం ఆయన మహారాష్ట్రలోని బాబాసాహెబ్ అంబేడ్కర్ మరాఠ్వాడా యూనివర్సిటీ65వ స్నాతకోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. అక్రమ వలసదారులను అమెరికా ప్రభుత్వం బహిష్కరించడంపై ఆయన స్పందిస్తూ.. భారత్‌లోనూ ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందని ప్రతి భారతీయుడు ప్రశ్నించాలన్నారు. 'దేశంలో నివసించే హక్కు లేని అనేక మంది భారత్‌లో నివసిస్తున్నారు. ఇక్కడ జీవనోపాధిని పొందుతున్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖలో

# కొలువుల జాతర

- అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- ఫైల్ పై సంతకం చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం.



**హైదరాబాద్, ఫిబ్రవరి,22,తెలంగాణ పత్రిక :** తెలంగాణలోని మహిళా నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మహిళా శిశు సంక్షేమ శాఖలో పలు ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ క్రమంలో.. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అందుకు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేశారు.

6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేసింది. ఎన్నికల కోడ్ ముగియగానే ఈ ఉద్యోగ భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఆయా జిల్లా కలెక్టర్లు అందుకు సంబంధించిన నోటిఫికేషన్లను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి.. ఖాళీల భర్తీ ప్రక్రియతో అంగ న్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

### 57వ నేషనల్ డే ముఖ్య అతిథిగా

## మారిషస్‌కు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22 :** ప్రధాని నరేంద్ర మోడీ మారిషస్ పర్యటనకు వెళ్లనున్నారు. మారిషస్ 57వ నేషనల్ డే వేడుకల్లో నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు ఆ దేశ ప్రధాని నవీన్ రామ్ గూలమ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన రామ్ గూలమ్ 'మన దేశ 57వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు నా ఆహ్వానాన్ని మన్నించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరు కావడానికి ఒప్పుకున్నారు. ఈ విషయం తెలియజేయడానికి చాలా సంతోషంగా ఉంది. చాలా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. మన ఆహ్వానాన్ని అంగీకరించడం మనకు గౌరవం. అలాంటి విశిష్ట వ్యక్తికి మనం ఆతిథ్యం ఇవ్వడం కూడా ప్రత్యేక గౌరవమే' అని పార్లమెంటులో చెప్పారు ప్రధాని మోడీ ఇక్కడ ప్రత్యేక అ తిథిగా రావడం వల్ల రెండు దేశాల సన్ని హిత సంబంధాలు మరింతగా మెరుగుప డతాయని నవీన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి,22,తెలంగాణ పత్రిక :** ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కనీసం ఇప్పటివరకు కార్యాచరణ కూడా చేపట్టలేదని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ నెల 27న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి మాత్రమే అన్ని స్థానాల్లో పోటీ చేస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసేలా ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ప్రధాని రెండవ ప్రిన్సిపల్ కార్యదర్శిగా శక్తికాంత్ దాస్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధానినరేంద్ర మోడీకి రెండవ ప్రిన్సిపల్ కార్యదర్శిగా శనివారం నియుక్తుడయ్యారు. గుజరాత్ కేడర్‌కు చెందిన విశ్రాంత ఐఎఎస్ అధికారి పికె మిశ్రా ప్రస్తుతం ప్రధానికి ప్రిన్సిపల్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక అధికారిక ఉత్తర్వు ప్రకారం,తమిళనాడు కేడర్‌కు చెందిన విశ్రాంత ఐఎఎస్ అధికారి శక్తికాంత దాస్ పదవీకాలం ప్రధాని పదవీ కాలంతో పాటు లేదా తిరిగి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు, ఏది ముందైతే అదిముగుస్తుంది. 'ప్రధానికి ప్రిన్సిపల్ కార్యదర్శి2గా ఐఎఎస్ (రిటైర్డ్) శక్తికాంత దాస్‌నియామకానికి మంత్రివర్గ నియామకాల కమిటీ ఆమోదించింది.

దాస్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పదవీ కాలం సాగుతుంది. ఆయన నియామకం ప్రధాని పదవీ కాలంతో లేదా తిరిగి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు, ఏది ముందైతే దానితో ముగుస్తుంది' అని ఆ ఉత్తర్వు తెలియజేసింది. దాస్ 42 ఏళ్లకుపైగా విశిష్ట సేవలు అందించారు. ఆయన ప్రధానంగా ఆర్థిక, పన్నులు,పెట్టుబడి, మౌలిక వసతుల కల్పన రంగాల్లో సేవలు అందించారు.

# పకడ్బందీగా సర్వే..



## ఫైనల్‌గా బీసీ జనాభా 56 శాతం..: భట్టి

**హైదరాబాద్,ఫిబ్రవరి,22,తెలంగాణ పత్రిక :** ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతంబీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చజరుగనుంది. అయితే..భట్టి మాట్లాడుతూ..సర్వే పకడ్బందీగా జరిగిందన్నారు. ఫైనల్ గా బీసీ జనాభా 56 శాతమని, కేటీఆర్ లాంటివాళ్ళు సర్వేలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు.

## రేవంత్ యాక్సిడెంటల్ సీఎం.. కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి,22,తెలంగాణ పత్రిక :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవా లన్నారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని..తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు.



## వేణుగోపాలునికి జలాభిషేకం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 22: మండలం లోని రాజుల కొత్తపల్లి శ్రీ వేణుగోపాలస్వామి చారిత్రక పురాతన ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్టాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి విగ్రహాలకు గ్రామస్తులు 1108 రాగి బిందెలతో జల,క్షీ రాభిషేకాలు ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ జలేంద్రాచార్యులు ఆధ్వర్యంలో రుత్వికుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. అనంతరం పలు విధాల పూజా కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో నిర్వాహకుల తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు బంధుమిత్రులు భక్తులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గస్థాయి ఎం జె ఎఫ్ సమావేశం

మఠంపల్లి, ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ స్థాయి మాదిగ జర్నలిస్టల ఫోరమ్ సమావేశం అధ్యక్షులు బయ్యారపు రవీందర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించనున్నట్లు మండల ఎం జె ఎఫ్ అధ్యక్షులు పల్లె సుధాకర్ తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, రాష్ట్ర భాద్యులు రఘు పడిశాల ముఖ్య అతిధులు గా హాజరుకానున్నారని కావున నియోజకవర్గానికి చెందిన జిల్లా భాద్యులు, నియోజకవర్గభాద్యులు, మండల స్థాయి మాదిగ జర్నలిస్టులు మధ్యాహ్నం వరకు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిది గృహానికి చేరుకోవాలని కోరారు.

## వివాహా ప్రతానం వేడుకల్లో పాల్గొన్న టీజీ ఎస్సీసీడీసీ మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 22)జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఈ రోజు జరిగిన జహీరాబాద్ మండలం ఖాసింపుర్ గ్రామం ఎన్ మల్లేశం కుమార్తె వివాహా ప్రతానం వేడుకల్లో టీజీఎస్సీ సిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం గారు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేసారు ఈ వేడుకల్లో యం జైపాల్ ఏ క్రిష్ణ చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ రిజిస్ట్రేషన్ల పై విచారణ జరిపించాలి



గుండాల, తెలంగాణ పత్రిక:మండల కేంద్రంలోని 177 సర్వే నెంబర్ 9.17 ఎకరాల భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వ్యాపారులను శిక్షించాలని అఖిలపక్ష నాయకులు తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నయబ్ తహశీల్దార్ ఎన్.నీలిమకు అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రా0 రెడ్డి మాట్లాడుతూ మండలంలో గత కొంతకాలం గా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమ బుద్ధికి పాల్పడుతూ అటు అధికారులను,ఇటు రైతులను మోసం చేస్తున్నారని వెంటనే ఈ అక్రమ రిజిస్ట్రేష న్ లో పాల్గొన్న వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు. దీంతోపాటు మండలంలో అనంతారం, వెల్మజాల, గంగా పురం మరిపడిగా గ్రామాల్లో ఉన్న వెంచర్లు కూడా విచారణ చేసి అవకత వకలకు పాల్పడిన వారిపైకేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు వెంకటేష్ ఏ సత్తయ్య పి నరేష్,జి.వెంకన్న వి రాజు,ఏ అంజయ్య పరుశురాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూరు, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన పిల్లి జనార్ధన్ (35) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లాడు వెంటనే స్పందించి 5000 రూపాయలు ఆ కుటుంబానికి తక్షణ సాయం కింద అందజేయాలని తెలపడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నరోత్తం రెడ్డి, మండలం మాజీ రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సత్యనారాయణ, నాయకులు వెంకట కృష్ణా రెడ్డి, జి వెంకటేష్, సిద్ది మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని సిద్ది హెూటల్ లో నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించడం జరిగింది పట్టభద్రుల ఎన్నికల ప్రచార సమావేశానికి ముఖ్య అతిథితులుగా పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి హాజరయ్యారు అలాగే మాజీమంత్రి వర్యులు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ సిడిసి చైర్మన్ ముబీన్ నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ శ్రీనివాస్ రెడ్డి పి నర్సింహారెడ్డి రాంలింగా రెడ్డి మక్సూద్ కండెం నర్సింహులు బ్లాక్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ గారు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రాడ్యుయేట్ ఓటర్లు మరియు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ – మెదక్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డా సిద్దం ఉజ్వల్ రెడ్డి పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు ఇతరులకు ఓటు



వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ రైతు భరోసా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని సిద్దం ఉజ్వల్ రెడ్డి తెలిపారు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు

## నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకే మళ్లీ పట్టం-కష్టానికి తగిన ఫలితం

### జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నుండి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా పొదిలి జ్యోతి నియామకం

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నిక్కర్ సేన కాంగ్రెస్ కార్యకర్తకే మళ్లీ పట్టం, కష్టానికి తగిన ఫలితం, కాంగ్రెస్ అధిష్టానం మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లుగా ఆ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు అలకలంబగారు ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు గారు ప్రకటించారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని గాంధీభవన్లో నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావుచేతుల మీదుగా అందుకున్నారు. కష్టానికి తగిన ఫలితం పొందడం పట్ల ఆమె అభిమానులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల విధేయతగా పనిచేశానని అధికారంలోకి వచ్చినప్పుడు అదే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తన కష్టానికి ప్రతిఫలంగా మరోసారి నాకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అల్క లంబ గారు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు గారికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ పట్ల



ఎప్పుడు విధేయతగా ఉంటానని అన్నారు . తన వెన్నంటే ఉంటూ కొత్తగూడెం జిల్లాలో మహిళా సభ్యత్వాలు అధికంగా చేసేందుకు తోడ్పాటు అందించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్లో ఆకట్టుకున్న అకాడమిక్ ఫెయిర్







జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 22): జహీరాబాద్ లో స్థానిక డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్లో అకాడమిక్ పేర్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లలు అనేక రకాల కార్యక్రమాలు చేపట్టారు ముఖ్యం గా భూమిలో నీరు ఎలా ఆవిరి అవుతుందని దానిపైన చాలా క్లుప్తంగా వివరించారు మరియు రోడ్డు భద్రత గురించి వివరించారు రోడ్డుపై ప్రయాణించే సమయంలో సూచికలను బట్టి ప్రయాణం కొనసాగించాలని చెప్పారు మరియు భారతమాత వేషధారణలో జాతీయ జెండా గురించి చాలా గొప్పగా చెప్పారుపిల్లలతో పాటు వారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు మరియు పాఠశాల సిబ్బంది పిల్లల యొక్క తల్లిదండ్రులకు కూడా ఆహ్వానించారు ఈ ఆహ్వానం మేరకు ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆపద మిత్ర'లకు ముగిసి శిక్షణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22 విపత్తుల సమయంలో సహాయక చర్యలు అందించడానికి వీలుగా ఆపద మిత్ర వలంటీర్లకు అందిస్తున్న మొదటి విడత శిక్షణ శనివారం ముగిసింది. 300 మంది వలంటీర్లను మూడు బ్యాచులుగా విభజించి 19 రోజుల పాటు శిక్షణ అందించారు. నగరంలోని న్యాక్ భవనంలో నిర్వహించిన ముగింపు సమావేశానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడారు. వీరికిమరో రెండు విడతలుశిక్షణఅందిం చిసుశిక్షితులైనసైనికుల్లాతర్ఫీదుఇస్తామన్నార శిక్షణ పూర్తి చేసుకున్నవారికి త్వరలోనేగుర్తింపుకార్డు, సర్టిఫికెట్లనుఅందజేస్తామని తెలిపారు. మిగతా రెండు దఫాల శిక్షణ కూడా పూర్తి చేసుకున్న తర్వాత రూ.ఐదు లక్షల ప్రమాదబీమా వర్తింపజేస్తామని, రూ. 10వేల విలువ చేసే విపత్తు నివారణ కిట్ అంది



స్తామని వెల్లడించారు. వలంటీర్లు విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపట్టాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివా(స్రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ లోని శివాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:22:( తెలంగాణ దినపత్రిక ) నర్సాపూర్ నియోజకవర్గ పట్టణంలోని శివాలయంలో ఘనంగా పూర్తి ఐన శివ పార్వతుల కళ్యాణం. ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి తో పాటు పెద్ద యెత్తున పాల్గొని విజయవంతం చేసుకున్న శివ మాల దారులు, భక్త జనం. రేపు ఎల్లుండి జరుగు పూజలు, కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై శివుడి ఆశీర్వాదం పొంది, తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని కోరిన ఆలయ అర్చకులు వీరప్ప గురూజీ. డంప్ యార్డు తరలించాలి అని కోరిన శివాలయ పూజారి వీరప్ప గురూజీ. డంప్ యార్డు తరలింపు ఉద్యమ దీక్ష శిబిరానికి సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు/సీనియర్ న్యాయవాది/సీనియర్ బీజేపీ రాష్ట్ర నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి హాజరై..దీక్షలకు సంఘీభావం ప్రకటించి, మార్గదర్శనం చేసారు.




## చికెన్ మేళాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలో శనివారం సాయంత్రం చికెన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ చికెన్ తినవచ్చని, చికెన్ తినవద్దు అనే ప్రచారాన్ని నమ్మరాదన్నారు. చికెన్ తినడంలో ఎలాంటి అపోహలు ఉన్న వైద్యుల సలహాలు తీసుకోవాలన్నారు. బర్డ్ ఫ్లూ ప్రచారంతో ఒక్కసారిగా పౌల్ట్రీ రంగం కుదేలైందన్నారు. పౌల్ట్రీ రైతులకు ఆత్మ స్థైర్యం కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. చికెన్ తో చేసిన వంటకాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు పినపాక నియోజకవర్గంలో పర్యటించనున్న మంత్రి సీతక్క



పినపాక,, పిబ్రవరి 23(తెలంగాణ పత్రిక)పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం శేషగిరి నగర్ లో ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు గంటలకు తెలంగాణ శిశు-సంక్షేమ- నీటిపారుదల -గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క పర్యటించనున్నారు. మంత్రి సీతక్క సహాయకులు సతీష్ తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి విచ్చేయనున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు,అభిమానులు సకాలంలో పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయవలసిందిగా మనని.

## రన్నర్ టీంకు పదివేల రూపాయల నగదు ను అందజేసిన మాజీ ఎంపిటిసి సాయిని భాగ్యలక్ష్మి సిద్ధి రాములు



తెలంగాణ పత్రిక/ కొల్చారం/వెంకటాపూర్ గ్రామంలో (వి ఐ పి ఎల్ ) సీజన్-01 టోర్నమెంట్ నిర్వహించారు ఫైనల్ మ్యాచ్లో రన్నర్ గా గెలుపొందిన విజేతలకు పొత్తంశెట్టిపల్లి మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు బీ.ఆర్.ఎస్ పార్టీ యూత్ ఐకాన్ యబన్నగారి రవితేజ రెడ్డి 10,000 రూపాయలు నగదు రన్నర్ టీం సభ్యులకు అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలోరన్నర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాజన్న సేవలో ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి



వేములవాడ, తెలంగాణ పత్రిక,ఫిబ్రవరి, 22వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేసారు. ఆయన వెంట బిజెపి జిల్లా అద్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, చంటి మహేష్, కోళ్ళ కృష్ణస్వామి, తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వివా వార్షికోత్సవాలలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే

నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:22( తెలంగాణ దినపత్రిక )కౌడిపల్లి మండలం ముట్రాజు పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వివా వార్షికోత్సవంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి జడ్పిటిసి కవిత అమర్ సింగ్ ఎంపీపీ రాజు నాయక్ ముట్రాజుపల్లి ఎంపీటీసీ గుంజేరి ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచులు ఎల్లమయ్య సంజీవ్ చంద్రశేఖర్ గుప్తా బండ సాయ గౌడ్ కొండల్ రెడ్డి రవి సాగర్ సార ప్రతాప్ గౌడ్ సాయి గౌడు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## లక్ష్యాలకు దూరంగా పర్యావరణ పరిరక్షణ సదస్సులు

ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ఐక్యరాజ్యసమితి గత సంవత్సర కాలంలో నాలుగు సదస్సులు జరిపింది. అందులో ముఖ్యమైనది, నవంబర్-డిసెంబర్ (2024)లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్-సి.ఒ.పి)-29. అది 'బాకు' నగరం (అజర్ బైజాన్) లో జరిగింది. ఈ నగరం వింతగా సముద్రమట్టం కంటే కిందనుండే ప్రదేశం. వాతావరణ తీవ్రతలకు వేగంగా గురయ్యే ప్రదేశాలలో ఇదొకటి. ఈ సమావేశాలు 2023లో జరిగిన దుబై నగర (అరబ్ ఎమిరేట్స్) కాప్-28కి కొనసాగింపుగా జరిగాయి. అదేవిధంగా 2024లో జీవ వైవిధ్యత సంరక్షణపై కొలంబియాలోనూ, భూముల ఎడారీకరణ, కరువుపై సౌదీ అరేబియాలోనూ, ప్లాస్టిక్ వాడకంపై దక్షిణ కొరియాలోను చర్చలు జరిగాయి. ఈ సదస్సులలో వివిధ దేశాల (193) ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణయ నిపుణులు, పరిశ్రమాధిపతులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాల ద్వారా అనుకొన్న లక్ష్యాలు సాధించే దిశగా అన్ని దేశాలు కృషి చెయ్యాలని, వాటికి తగిన సాంకేతికాలు, ఆర్థిక దన్ను సదరు దేశాల మధ్య విస్తరించబడాలని ఐక్యరాజసమితి ప్రణాళిక రూపొందించింది. ఈ నాలుగు సదస్సులు ఎప్పటిలాగే లక్ష్యాలకు దూరంగానే ముగిశాయి. ఈ నాలుగు అంశాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. జీవ వైవిధ్యతకు కలుగుతున్న సంక్షోభం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉంది. అలాగే పర్యావరణ పరిరక్షణలో కీలకమైన సాంకేతికాల వినియోగంతో ముడిపడి వుంది. ప్లాస్టిక్ వాడిక సామాజిక అంశాలు, భూ భాగాల క్షీణత కూడా పర్యావరణ పరిరక్షణతో ముడిపడి వున్నది. వీటివల్ల వలస వాదుల పీడనకు గురైన జాతులు, వర్ధమాన దేశాలు (బీద దేశాలు) అధికంగా నష్టపోతున్నాయని అర్థమౌతూనే వుంది. ఈ సంక్షోభాలు తీవ్రమౌతూనే ఉన్నాయి. ప్రపంచం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతున్నదని అనుభవాలు తెలుపుతూనే ఉన్నాయి. ఈ రకమైన చర్చలు గత 35 సంవత్సరాలుగా వివిధ దేశాల్లో జరపటం ఆనవాయితీగా మారింది. ఆచరణకు నోచుకోని తీర్మానాలను రూపొందించటమూ మానటం లేదు. గత సంవత్సరం జరిగిన ఈ నాలుగు సమావేశాల చర్చలు కూడా సమస్య పరిష్కార దిశలో లేవనే చెప్పాలి. ఒకవేళ పరిష్కారాలు సూచించినా, అవి ఆచరణకు అనుకూలమైనవని ఎక్కువ మంది భావించలేకపోతున్నారు. కారణమేంటి? ధనిక దేశాలకు, పేద దేశాలకు మధ్య ఉన్న అవసరాలు, అవకాశాలు భిన్నంగా ఉండటం ముఖ్య కారణమని తెలుస్తూనే ఉంది. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాలు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడంలేదు. దానికి ముఖ్య కారణం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉన్న 'పోటీ', రాజకీయ ఎత్తుగడలు, ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే హస్వ దృష్టి. అలాగే పూర్తిగా కార్పొరేట్ల పరిష్వంగంలో చిక్కుకున్న ప్రభుత్వాధినేతలు. కొలంబియాలో జరిగిన జీవ వైవిధ్యతను కాపాడుకొనే చర్చలు విఫలం కావటానికి మూలం, భూ వనరులను, సాంకేతికాలను వినియోగించే విధానాల పరమైన విభేదాలు. దక్షిణ కొరియాలో జరిగిన ప్లాస్టిక్ వినియోగం వల్ల వాటిల్లే ప్రమాదంపై చర్చల్లో వాణిజ్య కార్పొరేట్లకు పర్యావరణ ఉద్యమకారుల మధ్య అంతరం. అలాగే "బాకు" నగరంలో జరిగిన చర్చల్లో, పెట్రోలు ఉత్పత్తి దేశాల మధ్య, బొగ్గుపై ఆధారపడుతున్న దేశాల మధ్యనున్న విరుద్ధ అవగాహనలు, సాంకేతికాల విస్తరణకు సిద్ధపడని కార్పొరేట్ సంస్థల అభిప్రాయాలు%ఌ%వెరసి సరైన తీర్మానాలకు నోచుకోలేదు. ప్లాస్టిక్ ఎగుమతుల వల్ల ఆర్థిక లబ్ధి పొందుతున్న దేశాలు, తమకు అనుకూలమైన ప్రతిపాదలను చేశారు. అలానే శిలాజ ఇంధనాలు (పెట్రోలియం) ద్వారా ఆర్థిక వ్యవస్థను నడిపే దేశాలు వాటి నియంత్రణ విషయంలో సుముఖంగా లేవు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు కావాల్సిన ఆర్థిక సహకారమిచ్చేందుకు మిగతా దేశాలు సుముఖంగా లేవు. అనగా సాలీనా 700 బిలియన్ డాలర్ల ఖర్చుకు జీవ వైవిధ్యత వున్న బడుగు దేశాలు వెనకాడుతున్నాయి. వాతావరణ తీవ్రతల్ని అదుపులో ఉంచేందుకు కావాల్సిన 1.3 ట్రిలియన్ డాలర్ల సహాయాన్ని ధనిక దేశాలు ఇవ్వటానికి సిద్ధంగా లేవు. పైగా ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార వ్యవస్థలు (ధనిక దేశాల్లోవి) ఈ నిధిని సమకూర్చే విధంగా ప్రయత్నం చేయగలవని, అప్పటి వరకు కేవలం 300 బిలియన్ డాలర్లకు అందించగలమని ధనిక దేశాల ప్రతినిధులు చెప్పారు. ధనిక దేశాలకనుకూలంగానే తీర్మానాలు రూపొందాయి. అయినా ఆ నిర్ణయాలు ఆచరణలో అమలుకావడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. కోపెన్‌హెగెన్, డెన్మార్క్ (2009) సదస్సుల నిర్ణయం ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు, 2020 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు 100 బిలియన్ డాలర్ల నిధి సమకూర్చాలి. అయితే ఆ నిధి 2022 వరకు కూడా సమకూర్చబడలేదు. తరువాత అందించిన నిధితో అనుకున్న ప్రణాళికలను అమలు చెయ్యటంలో విఫలమైనాయి. కొనసాగింపుగా జరిగిన పారిస్ సదస్సు నిర్ణయాల అమలు అమెరికా వలన వెనకబడిపోయింది. కాప్ 28 (దుబై) ప్రకారం నిధి సమకూర్చటంలో అభివృద్ధి చెందిన దేశాల పాత్రను స్పష్టంగా తేల్చబడ్డది. ఆ సమావేశానికి అధ్యక్షుడైన సుల్తాన్ అహ్మద్ ఆల్బర్ (యు.ఎ.ఇ పారిశ్రామిక మంత్రి, అబుదాబి ఆయిల్ కంపెనీ యజమాని) తన వ్యక్తిగత పలుకుబడితో నిధికి తగిన వనరులను సమకూర్చటం మొదలెట్టాడు. ఈ నేపథ్యంలో కాప్ 29 సమావేశం 1.3 ట్రిలియన్ డాలర్ల నిధిని సమకూర్చాలని ఎక్కువ దేశాలు (భారత దేశంతో సహా) కోరాయి. ఆ నిధిని 2030 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు అందించాలని తీర్మానించాయి. కాని అభివృద్ధి చెందిన దేశాలు కేవలం 300 బిలియన్ డాలర్ల నిధినే 2035 నాటికి సమకూరుస్తామని తేల్చాయి. మరి వర్ధమాన దేశాల ఆచరణ ఎలా వుంది? దానికి ఉదాహరణగా భారతదేశ అనుభవాన్ని చూద్దాం. మాంట్రియల్ (కెనడా) సమావేశం (2009) నుండి ఈ చర్చల్లో భారతదేశం పాల్గొంటూనే ఉంది. ఆ తీర్మానంలో పేర్కొన్న "ఓజోన్ పొర రక్షణ" కార్యక్రమానికి తగిన ప్రణాళికల్ని అమలు జరుపుతామని నొక్కిచెప్పింది. అయితే అది అమలు చెయ్యటంలో చాలా దేశాల మాదిరి భారతదేశం వెనకబడ్డది. శిలాజ ఇంధనాల వాడకంలో, వ్యవసాయ రసాయనాల వినియోగంలో, క్లోరోఫ్యూరో కార్బన్లను నియంత్రించటంలో విఫలమైంది. అందుకే ఇప్పుడు 1.3 ట్రిలియన్ డాలర్ల నిధి కోసం, సంక్షోభపు అంచుల్లోకి నెట్టబడ్డ దేశాల మాదిరిగా ఎదురు చూస్తున్నది. అందులో 600 బిలియన్లు గ్రాంట్ రూపంలోనూ, టెక్నాలజీల పరంగానూ ఉండాలని కోరుతున్నది. పైగా 2026 నాటికి "భారత కార్బన్ బడ్జెట్" రూపొందుతుందని చెప్పుకొచ్చింది. అయినా మనం బొగ్గును వదల్లేం! పెట్రోలియం దిగుమతుల్ని తగ్గించలేం. ప్లాస్టిక్ వస్తువుల్ని అదుపు చెయ్యలేం. ఫ్లెక్సీలు లేకుండా బతకలేం. జీవ వైవిధ్యమున్న ప్రాంతాల్ని, ముంపు భూముల్ని రక్షించలేం. 2022-2024ల్లోసంభవించిన తుఫాన్లు,వేసవి తాపాలు మనల్ని హెచ్చరిస్తున్నా, మన లక్ష్యం వాణిజ్య కార్పొరేట్లకు రాయితీలు, ఓటర్లకు తాయిలాలు! అందుకే మనం "హిపోక్రసీ" ప్రహసనంలో ప్రముఖులం.

# పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా






### కూణంనేని సాంబశివరావు.

### కొత్తగూడెం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

పినపాక,, పిబ్రవరి 22(తెలంగాణ పత్రిక) మణుగూరు మండలం చిక్కుడు గుంట గ్రామంలో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు భాగంగా మైసా కొండయ్య భవనం నందు చిక్కుడు గుంట గ్రామంలో అమరవీరుల స్మారక సంస్మరణ పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం లోపాల్గొని ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఎఐటియుసి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సభలో మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించేది ఎర్రజెండా పార్టీ అని , ఆనాడు స్వాతంత్రం రాకముందు నుండే కమ్యూనిస్టు పార్టీ అంటరానితరం నిర్మూలించాలని సమానత్వం రావాలని భూసంస్కరణలు కొనసాగించాలని దున్నేవానికి భూమి కావాలనే నినాదంతో అనేక పోరాటాలు కొనసాగించిన పార్టీ సిపిఐ వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగించి తెలంగాణ ప్రజలకు విముక్తి కావించింది కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు. పేద ప్రజల సమస్యల పైన రైతాంగ సమస్యల పైన కార్మిక హక్కుల కోసం నిరంతరం పరితపించే పార్టీ ఎర్రజెండాఅని మిగిలిన ఏ పార్టీ వారి హక్కుల కోసం పోరాటం కొనసాగించినట్టు చరిత్రలో లేదన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం నిరంతరం పరితపించే పార్టీ ఎర్రజెండా అని దాని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని వారు పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష మాట్లాడుతూలి ఆనాడు ఈ ప్రాంతంలో పేద ప్రజల మీద భూస్వాముల పెత్తనం ఎక్కువగా ఉండేదని పేద ప్రజలను హింసించి ఇబ్బందుల గురి చేసే వారిని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వారిని ఎదిరించి అనేక పోరాటాలు కొనసాగించారని, మైస కొండయ్య లాంటివారు ఈ ప్రాంత ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారు గుర్తు చేశారు. ఈ దేశంలో 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన పార్టీ ఎర్రజెండా సిపిఐ అని వారన్నారు. నిరంతరం పేద ప్రజల్లో మమేకమై ఉంటూ వారి హక్కుల కోసం రైతాంగ పోరాటం కోసం ప్రాథమిక హక్కుల కోసం కర్షకుల కోసం విద్యార్థుల, కోసం యువకుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ నేడు నిరంతరం సిపిఐ పనిచేస్తుందని ఎందరో త్యాగమూర్తులు పార్టీలో అమరులయ్యారని వారికి గుర్తుగా ఈనాడు బి టి పి ఎస్ దగ్గర ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారక స్తూపం ఇక్కడ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా నిలుస్తుందని, వారు త్యాగాలు మరువలేనివి అని వారు అన్నారు. ఈ స్ఫూర్తితో పార్టీ నాయకులు ముందుకు పోవాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ బీటీపీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రావుల మురళీ,రాష్ట్ర కార్యదర్శి దుగ్గిరాల






సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి,పాల్వంచ పట్టణ కార్యదర్శి సాయిబాబా,మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, తలదాత ముక్కు నర్సారెడ్డి, జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు,ఎస్ కె సర్వర్, సొందే కుటుంబరావు,గడ్డం మనోహరచారి,పద్మనాభ రాజు, మేడ సత్యం,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు,కార్యదర్శి రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు సమ్మక్క, దుబ్బాక నిర్మల, సుజాత, తోట రమేష్, పులిగల రమేష్, చిక్కుడు గుంట శాఖ కార్యదర్శి బట్ట రామారావు మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు

## చిన్నతనంలోనే విద్యార్థులకు

# చట్టాలపై అవగాహనకల్పించాలి

### ప్రధాన ఉపాధ్యాయుడు పటోళ్ళ సురేష్




జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 22)జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిచ్చరాగడ్ నందు తేదీ 22 ఫిబ్రవరి 2025 నాడు ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ అధ్యక్షతన చట్టపరమైన అవగాహన సదస్సుకు జహీరాబాద్ తాలూకా సీనియర్ న్యాయవాది పాండురంగ రెడ్డి విచ్చేసినారు జహీరాబాద్ సీనియర్ న్యాయవాది పాండురంగారెడ్డి చట్టపరమైన అవగాహన సదస్సు గురించి మాట్లాడుతూ మహిళలకు విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు మరియు వికలాంగులకు చట్టం పట్ల అవగాహన లేకపోవడంతో ఎన్నో సివిల్ మరియు క్రిమినల్ తగాదాలలో చిక్కు కొనుచున్నారని అన్నారు. చట్టం పట్ల అవగాహన సదస్సులు నిర్వహించి వారికి అవగాహన కల్పిస్తే సివిల్ మరియు క్రిమినల్ తగాదాలకు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ మరియు బాల్య వివాహాల పట్ల ఎందరో యువకులు మరియు విద్యార్థులు బలైపోతున్నారు అని అన్నారు సైబర్ నేరగాల నుండి దూరంగా ఉండాలని వారికి హితవు పలికారు మరి ముఖ్యంగా బాలికలు చిన్నవయసులోనే ప్రేమకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకొని పోలీస్ స్టేషన్ల చుట్టూ తీరుగవద్దని అన్నారు. కొందరు బాలబాలికలు 18 సంవత్సరాలు వయసు నిండకుండానే వాహనాలు నడుపుతున్నారు అలా నడపడం చట్టరీత్యా నేరం అలా నడుపుతూ పోలీసులకు పట్టుబడితే చట్టరీత్య శిక్ష పడుతుందని అన్నారు తదుపరి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ మాట్లాడుతూ బాలబాలికలకు చట్టం మరియు నేరాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల అనేక నేరాలకు పాల్పడుతున్నారు చిన్న వయసులోని కొందరు విద్యార్థులు యువకులు గంజాయి మద్యపానాలకు బానిసలైపోతున్నారన్నారు బాల బాలికలకు యువకులకు చట్టం పట్ల సైబర్ నేరగాళ్ల పట్ల ఇలాంటి సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తే వారు వీటన్నిటికీ దూరంగా ఉండి తమ జీవితాలను కాపాడుకోవడానికి మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ పాటు సహా ఉపాధ్యాయులు ఎల్ సి మేడం స్వాతి శరణప్ప హెప్సిబా మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ జే రవి కిరణ్ గారు మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి గారు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హేమలత మరియు పాఠశాల పూర్వ విద్యా కమిటీ చైర్మన్ కే కృష్ణ గారు తో పాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి విద్యార్థులు.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి22(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం రామక్కపేటలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం వీజీ సెట్, పరీక్ష జరుగుతుందని శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ శారద ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పరీక్ష జరుగుతుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలన్నారు. 286 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు.విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్స్ , బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నులు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## ఆర్టిఐ సోషల్ మీడియా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జిగా భూపతి



నంగునూరు, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉమ్మడి మెదక్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందినదేవులపల్లి భూపతి నియమితులయ్యారు.సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ అధ్యక్షత జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం ఈ మేరకు తీర్మానం చేసింది. దీంతో రాష్ట్ర కార్యదర్శి జైన శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని భూపతికి అందజేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి భూపతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కోసం, ప్రజా ప్రయోజనాల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు. తనకు ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి జైన శ్రీనివాస్, కందికట్ల రాజు, లింగాల స్వామి, సిద్దిపేట మోడల్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బందోబస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేయండి

### - మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ - పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

వెల్దుర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక): త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఎన్నికల బందోబస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ప్రాణాలికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు బందోబస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్లో పోలింగ్ బూతుల వద్ద పరిస్థితుల వివరాలను సేకరించాలని సూచించారు. మెదక్ జిల్లా లో 21 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని వాటికీ ఆయుధాలు కలిగిన 8 రూట్ మొబైల్ పార్టీలు విధులు నిర్వహిస్తాయని అన్నారు.

అదే విధంగా డీఎస్పీ ఆధ్వర్యంలో క్యూఆర్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ లు , ఎల్లపుడు పోలింగ్ స్టేషన్స్ కు అందుబాటులో ఉంటాయని అన్నారు. అదేవిదంగా 26 తేదీన జరగబోయే ఏడుపాయల వనదుర్గామాత జాతర సందర్భంగా సూచనలు చేసారు. ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ డైవర్షన్ పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఏడుపాయల




ప్రాంగణంలోనే నిద్రిస్తారు కాబట్టి రాత్రి సమయంలో మఫ్టీ పార్టీలు, క్యూఆర్టీ పార్టీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండ చూడాలని అన్నారు. స్నానపు ఘాట్ల వద్ద అతి ఉత్సహంతో కొందరు లోతు ప్రదేశాలకు వెళ్లడానికి ప్రయత్నిస్తారని, వాళ్ళని హెచ్చరించి ప్రమాదాలను నివారించాలని పేర్కొన్నారు. ఆకతాయిల చర్యలను నివారించడానికి షీటీం బృందాలు, మఫ్టీ పార్టీలు ఎల్లప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థాయి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణం లో డిఎంఆర్ ఎంటర్ప్రైస్ గోడౌన్ లో 27లక్షల విలువైన సిగరెట్ల భారీ చోరీ

కొత్తగూడెం ఆర్సి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, జనవరి 3వ తారీఖున డిఎంఆర్ ఎంటర్ప్రైజెస్ గోడౌన్లో లో 27 లక్షల విలువైన సిగరెట్ల భారీ చోరీ కేసును పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ కేసును సేదించిన పట్టణ పోలీసులు. రాజస్థాన్ కి చెందిన ఇద్దరు దొంగలను,కొనుగోలు చేసిన మరో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు.. వారి వద్ద ఐదు లక్షల నగదు 3సెల్ ఫోన్లు స్వాధీనం. చేసుకున్నారు, పరారీలో మరో ఇద్దరు నిందితులు ఉన్నట్టు తెలిపిన డిఎస్పి సతీష్ కుమార్..



## ఆర్ బి ఎస్ కే లో భాగంగా ప్రభుత్వ

# స్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

కొడిమ్యాల ఫిబ్రవరి 22.తెలంగాణ పత్రిక. .జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ మరియు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు జగిత్యాల ప్రభుత్వ దవాఖానాలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కంటి పరీక్షలు చేస్తుందని.అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలు మందులు ఉచితంగా అందచేస్తుందని ప్రభుత్వం అందించే ఉచిత కంటి పరీక్షలు వైద్యాన్ని విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. 20 మంది విద్యార్థినీ ,విద్యార్థులను పాఠశాలనుండి జిల్లా ప్రధాన దవాఖానకు ఆర్ బి ఎస్ కే వాహనంలో తీసికెళ్ళి కంటి పరీక్షలు చేయించి తిరిగి తీసుకురావడం జరిగింది.కార్యక్రమంలో డాక్టర్ మహేష్, ఫార్మశిస్ట్ ప్రియ.ఏ ఎన్ ఎం సరిత, ఉపాద్యాయులు సత్యానంద్ విద్యార్థులు పాల్గొన్నారు.



### బీసీల పట్ల అనుచిత వ్యాఖ్యలకు

# బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):మందమర్రి పట్టణం ప్రెస్ క్లబ్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ శనివారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, మందమర్రి పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, పట్టణ గౌరవ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, మందమర్రి పట్టణ యువజన అధ్యక్షుడు ముడారపు శేఖర్ లు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ సూచన మేరకు, ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత్తు వారం రోజుల క్రితం మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ బీసీలను సోషల్ మీడియా వేదికగా బీసీలలో ఐక్యత లేదని, బీసీలకు రాజ్యాధికారం ఎప్పటికి రాదని, అవహేళనతో మాట్లాడడం బీసీల ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ బీసీలను అవమానించే విధంగా మాట్లాడిన మాటలను సరైంది కాదని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని బహుజన రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో, బహుజన ఐక్యతకు భంగం కలిగించే విధంగా ఇలాంటి అనుచితకు వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ గౌడ్ బీసీ బిడ్డ కొనసాగుతున్నాడని, బీసీ సమగ్ర కులగనల జరిగిందని, హితవు పలికారు. బీసీలపై మరోసారి ఇలాంటి అంచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, బీసీ సమాజానికి పత్రిక ముఖంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. లేనియెడల బీసీ సమాజం తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుందని అన్నారు. ఈ పత్రిక సమావేశంలో పట్టణ గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, బొలిశెట్టి రాజయ్య, పట్టణ ముఖ్య సలహాదారుడు రాంసాని శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, ఉపాధ్యక్షుడు దేవరపల్లి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోల్ సంపత్, మునిశెట్టి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మేడ గోని శంకర్ లు పాల్గొన్నారు.

# మంచికంటి నగర్‌లో దేవుడి స్థల వివాదం





పినపాక,, పిబ్రవరి 23(తెలంగాణ పత్రిక): భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని మంచికంటి నగర్లో దేవుడి కేటాయించిన స్థలంలో బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామి గుడికట్టుటకోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడంతో,వివాదం మొదలైందని వారు ఆరోపించారు. వివరాల్లోకి వెలితే మంచికంటి కంటినగర్ లో గత 20 సంవత్సరాల క్రితం ఎం ఆర్ ఓ మస్తాన్ రావు వున్న సమయంలో మంచికంటి నగర్లో కొంత స్థలాన్ని హిందువుల సౌకర్యార్థం దేవుడి గుడి కట్టుకొన కొంత స్థలాన్ని కేటాయించారు.ఆ స్థలంలోనే కొంత స్థలాన్ని మంచికంటి నగర్ ప్రజలకు మంచినీటి సాకర్యం కోసం నవబారత్ వారు ఒక షెడ్ నిర్మాణం చేశారు.మిగిలిన స్థలంలో ఇటీవలే కాలంలో ఆంజనేయ స్వామి దవాలయం నిర్మించుటకు భూమి పూజ కార్యక్రమం చేయడంతో సీపీఎం పార్టీ నాయకులు అడ్డుకొనడంతో వివాదం మొదలైందని అన్నారు.ఇట్టివిషయంలో గ్రామకమిటీ పెద్దలు స్థానిక పోలీస్ స్టేషన్ మరియు ఎమ్మార్వో, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఆలోచించారు. ఏ పార్టీలతో సంబంధం లేకుండా హిందువుల మనోభావాలకు బంగం కలిగిస్తున్న సిపిఎం పార్టీ నాయకులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్న విషయం ఏమిటంటే దేవుడికి కేటాయించిన స్థలంలో దేవుడి నిలుపుకోవటం విషయంలో సిపిఎం నాయకులు అడ్డుకోవడం హిందూ ధర్మాన్ని కించపరచడమేనని వారన్నారు. హిందువులు దేవుడికి కేటాయించిన స్థలంలో భూమి పూజ కార్యక్రమం చేసి ముహూర్తం వేసి జెండాలు పాతిన మరుసటి రోజే సిపిఎం పార్టీకి చెందిన కొందరు నాయకులు,మహిళా కార్యకర్తలు, జెండాలు. తొలగించి హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తించడం హిందూ ధర్మాన్ని అబాసు పాలు చేయడమేనని వారు ఆరోపించారు.మేము సిపిఎం పార్టీకి వ్యతిరేకులం కామని మంచి కంటనగర్ లో ఏ సమస్య ఉన్నప్పటికీ సామరస్యంగా పార్టీలతో సంబంధం లేకుండా సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు. అధికాతులు సత్వరమే పరిష్కరించి ఎలాంటి గొడవలు కొట్లాటలకు తావివ్వకుండా సామరస్యంగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొని హిందూ ధర్మాన్ని కాపాడి న్యాయం చేయాలని మీడియా ప్రముఖంగా కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి గ్రామ కమిటీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రాంరాజ్ కూతురి ఐదవ పుట్టినరోజు వేడుకలు

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని శంషాబాద్ లీమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ కూతురి ఐదు సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా స్వగృహంలో గణపతి హెూమం చేసి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,డాక్టర్లు, సన్నిహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ రాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పుట్టిన రోజు వేడుకలను ఆచరించారు. ఈ వేడుకలలో డాక్టర్ రాం రాజ్, డాక్టర్ స్మిత్ర, డాక్టర్ శ్యామ్ సుందర్, డాక్టర్ యశోద, డాక్టర్ శ్వేతా ఇతరులు పాల్గొన్నా రు. పిల్లల ఆరోగ్యం సుఖసంతోషాల కోసం ప్రార్ధనలు చేయడం ద్వారా వేడుకలు ప్రారంభించారు.హాస్పిటల్ సిబ్బంది డాక్టర్లు ఈ వేడుకలలో పాల్గొని డాక్టర్ రామ్ రాజ్ అతని కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ రాజ్ తన కుటుంబం, స్నేహితులకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ వేడుకలు సాంస్కృతిక మరియు కుటుంబ సంబంధాలను బలపరచడంతో పాటు, సమాజంలో స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఉత్తమమైన సందర్భంగా నిలిచాయి.

# ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం రంజాన్ మాసం ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక): రంజాన్ నెల ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు చెయ్యాల్సిన ముందస్తు ఏర్పాట్ల గూర్చి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ మార్చి మొదటి వారం రంజాన్ మాసం ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అన్ని శాఖల అధికారులకు తెలిపారు. మసీదు పరిసరాల్లో శానిటేషన్ పనులు చెయ్యాలని, సరిపడే విదంగ నీటిని సరఫరా చెయ్యాలని గ్రామాల్లో డిపిఓ, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్ లు చూసుకోవాలని సూచించారు. ఈ మాసం మొత్తం ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ప్రార్థన సమయాల్లో కోతలు లేని విద్యుత్ సరఫరా చెయ్యాలని విద్యుత్ శాఖ అధికారులకీ తెలిపారు. అందరికీ సదుపాయం కొరకు మున్సిపల్ పరిధిలో కిరాణా దుకాణాలు, క్లాత్ షోరూం రాత్రి వేళల్లో కొంత సమయాలలో తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకి తెలిపారు. రంజన్ మాసంలో ముఖ్య దినాలలో మసీదుల్లో జనాల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అందుకుగాను హెల్త్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని డిఎం అండ్ ఎచ్ఓ కి తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు శాంతి భద్రతలకి భంగం కలగకుండా ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని అలాగే గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకి తెలిపారు. ముస్లిం కమిటీ పెద్దలు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, ఏసిపి లు మదు, పురుషోత్తం, సతీష్, డిపీఓ దేవకీ దేవీ, డిఎం%డ%ఎచ్ఓ పల్వాన్ కుమార్, ఏఓ అబ్దుల్ రహమాన్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ముస్లిం కమిటీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



### యువ ఉత్సవ్ 2024-25

# విజయవంతంగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక): జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2024-25 విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగర్వాల్ అన్నారు. యువఉత్సవ్ కార్యక్రమాన్ని అమలు చేయుటకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన కలెక్టరేట్లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ ఉత్సవాల్లో ఆరు భాగాలపై దృష్టి సారించి, కార్యాచరణ అంశాల్లో భాగంగా జిల్లా విద్యా శాఖ అధికారి మరియు ఇతర అధికారుల సమన్వయంతో పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంబంధిత సంస్థలతో సమన్వయం చేస్తూ, సైన్స్ మేళా ప్రదర్శన (వ్యక్తిగత మరియు బృందాలు వారిగా) సహా ప్రతి కార్యక్రమాల పర్యవేక్షణ కొరకు కమిటీలు ఏర్పాటు చేయమని ఆదేశాలు జారి చేసినారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ డీగ్రీ కళశాలల్లోనీ ప్రిన్సిపాల్స్, ఎన్ఎస్ఎస్ పిఓలు ఎన్సీసీ ఎఎన్ఓలతో మరియు పాఠశాల లు, కళాశాలలు మరియు ఇతర సంస్థలతో సమన్వయం చేయడం ద్వారా యువ ఉత్సవ్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

సైన్స్ మేళా ప్రదర్శన:

(వ్యక్తిగత మరియు గ్రూప్) – వివిధ రంగాలలో వినూత్న ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి.యంగ్ రైటర్స్ కాంటెస్ట్ :ఇచ్చిన అంశంపై రచనల పోటీ. యంగ్ ఆర్టిస్ట్స్ కాంటెస్ట్: పెయింటింగ్ పోటీ (వివిధ శైలులు).ఫోటోగ్రఫీ పోటీ మరియు వర్క్‌షాప్: ఫోటోగ్రఫీ పద్ధతులపై వర్క్‌షాప్ తర్వాత నేపథ్య ఫోటో సమర్పణ, ఉపన్యాస పోటీ: సంబంధిత అంశాలపై ప్రసంగాలు. జిల్లా సాంస్కృతిక ఉత్సవం (గ్రూప్ ఈవెంట్‌లు): స్థానిక కళ మరియు సంస్కృతిని ప్రదర్శించడం జరుగును అని తెలిపారు.జిల్లా స్థాయి యువ ఉత్సవాల్లో ఆరు కార్యక్రమాలకు అర్హత 15-29 సంవత్సరాలు (30 సెప్టెంబర్ 2024 నాటికి) కల్గిన యువతి యువకులు వారి రిజిస్ట్రేశన్ చేసుకుని పాల్గొనవల్సిందిగా తెలిపారు. మరియు ఈ నెల 25 వ తేదీ న విపంచి కలానిలయంలో జరిగే యువ ఉత్సవ్ పోస్టర్ ని విడుదల చేసారు. ఈ సమావేశంలో యువజన ఉత్సవాల కమి టి సభ్యులు జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి అండ్ డీ.వై.ఎస్.ఓ శ్రీనివాస్ రెడ్డి, డీ.పి.ఆర్.ఓ రవికుమార్,ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, మహిళా ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్,డీఐఈ ఓసూపరింటెండెంట్ మూర్తి, ఎన్.వై.కే కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, ఎ.ఎమ్ ఓ అధికారి బేతి భాస్కర్, యెన్.ఎస్.ఎస్ అధికారులు డా.సువర్ణదేవి , డా.ఎమ్. శ్రద్ధనందం, డా.స్రవంతి, రాంచంద్రం తదితరులు ఉన్నారు

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను

# చేరుకోవాలి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, తెలంగాణ పత్రిక,ఫిబ్రవరి, 22: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలోని నిర్మలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై స్పోర్ట్స్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు.ఆనాడు చదువుకుందాం అంటే సౌకర్యాలు లేని సందర్భంలో ఇప్పుడు సకల సౌకర్యాలు ఉన్నాయని చక్కగా చదువు లో రాణించి తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు.విద్యావలన జీవితంలో మంచిని స్వీకరించి చెడును వదిలేయన్నారు..ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మను వెలికి తీసి వారిని ఆయా రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రాధన్యత ఇవ్వలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్యావ్యవస్థల పెను మార్పులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు... ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు రాణించాలని పిలుపునిచ్చారు.

### వసుదైక కుటుంబంతో

# మమతల దీపాలు వెలిగించిన పినాకిల్...

నేరేడుచర్ల (సూర్యాపేట) జిల్లాతెలంగాణ పత్రిక ప్రతినిధి : ఫిబ్రవరి:- 22సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో ని పినాకిల్ పాఠశాలలో వసుదైక కుటుంబం మాది, జగమంతా కుటుంబం మాది మరియు గ్రాండ్ పేరేంట్స్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నేటి బంధుత్వాలు నేడు తెగిన గాలిపటాలు భేషజాల సుడి గాలికి కొట్టుకు పోతున్న కాగితాలు ఆర్థిక సంబంధాల అడకత్తెరలో ముక్కలౌతున్న పోకచెక్కలుగా మారాయి. అందుకే హృదయం తో స్పందించి, మనసులో మదించి, ఆలోచనల అగ్ని కణం రగిలించి అక్షర లక్షలతో ముందుకు సాగుతున్నది పినాకిల్ పాఠశాల ఈ సందర్భంగా పినాకిల్ విద్యా సంస్థల అధినేత మదార్ సార్ మాట్లాడు తూ... అనుబంధాల లోగిలి, రక్త సంబంధాల వాకిలి, ప్రేమానురాగాల కౌగిలి మరియు మానవత్వానికి మనిషి జీవితానికి పేగుబంధానికి ప్రేమానురాగాలకి రక్తబంధానికి నిదర్శనం మన బంధుత్వాలు, కుటుంబ వ్యవస్థ రోజు రోజుకు నశించిపోతుందని అన్నారు. అందుకే రోజు రోజుకు ఓల్డ్ ఏజ్ హెూం ల సంఖ్యలు పెరుగుతూ పోతున్నాయని, బాల్యం నుండే మార్పు రావాలి,బందాలు పెరగాలి, అమ్మమ్మ, నానమ్మ ల కథలు వినాలి, తాతయ్య నేర్పే మర్యాదలు నేర్వాలి,కుటుంబం లో ఉండే ఆనందం తెలపాలి, అది మనింటినుండే ప్రారంభం కావాలి, కలసి బోజనం చేసి, కలసి



ముచ్చటించడం నేర్వాలి,ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కాపాడాలన్నారు.అలాగే విద్యార్థి,విద్యార్థులు తమ ప్రతిభ తో సాంస్కృతిక కార్యక్రమాలను అలరించారు. అనంతరం తమ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను తమ ఘనంగా సత్కరించారు. ఈ వసుదైక కుటుంబం కార్యక్రమంతో మళ్ళీ ప్రపంచానికి మన దేశం వసుదైక కుటుంబం అని చాటి చెబుదాం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, శ్రేయోభిలాషులు, పురప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికలు ప్రపంచం గర్వించేలా ఎదగాలి : డిప్యూటీ సెక్రటరీ వెంకన్న




పాలకుర్తి,ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాల గూడూరు నందు శనివారం రోజు కళాశాల ప్రిన్సిపల్ రేణుకా రాథోడ్ అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థులకు, ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థల డిప్యూటీ సెక్రటరీ డి.ఎస్ వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులలో విలువలను బయటకు తీయాలని ,ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని, ప్రపంచం మెచ్చుకునేలా భారతదేశం గర్వించేలా ఈ చిన్నారి విద్యార్థులు తయారు కావాలని, అన్ని ఉన్నత విద్యాసంస్థలలో అనగా ఐఐటి, సివిల్స్, మెడికల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ విద్యార్థులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంగీత సాగర్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంఈఓ పోతుగంటి నరసయ్య, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ గ్రామర్ స్కూల్లో విద్యార్థి ఆత్మహత్య,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక )బొడుప్పల్, ద్వారాకపురి కాలనీలో నివాసముండే ధర్మారెడ్డి సంగీత దంపతులకు ఇద్దరు కుమారులు . పెద్ద కుమారుడు బీటెక్ చదువుతున్నాడు. రెండో కుమారుడు సంగారెడ్డి న్యూ భరత్ నగర్ సాగర్ గ్రామర్ స్కూల్లో 8 వ తరగతి చదువుతున్నాడు, పిటి సార్ ఆంజనేయులు వేధింపుల కారణంగానే స్కూలు నాలుగు అంతస్తుల బిల్డింగ్ టెర్రస్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు, బిల్డింగ్ పై నుండి విద్యార్థి పడడంతో స్థానికంగా ఉండే ప్రైవేట్ హాస్పటల్ తరలించారు అప్పటికే విద్యార్థి మరణించినట్లుగా వైద్యులు తెలిపారు, స్కూల్ వద్దకు చేరుకున్న పోలీసులు బాడీని గాంధీ ఆసుపత్రికి తరలించారు, కేసు దర్యాప్తు చేస్తున్నారు, ఎంఈఓ మాట్లాడుతూ ఇట్టి సంఘటన చాలా బాధాకరము ఈ విషయంపై కేసు ఫైల్ చేయాలని పోలీసులకు పురమయిస్తానని అన్నారు అనంతరం స్కూల్ బిల్డింగ్ కి సీజ్ చేసి తగు చర్యలు తీసుకుంటాం అన్నారు అక్కడికి చేరుకున్న విద్యార్థి సంఘాలు, విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు ధర్నాలు చేసి న్యాయం చేయాలని కోరారు,

## వ్యవసాయదారులకు రాష్ట్ర ప్రభుత్వం

# ఎల్లప్పుడు అండగా నిలబడుతుంది

### - రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బీమా పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

### - నూనె గింజల ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుదాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పెబ్బేరు ఫిబ్రవరి22 ( తెలంగాణ పత్రిక)భారత దేశానికి నూనె గింజలు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అకాంక్షించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శనివారం వనపర్తి జిల్లాలో పర్యటించారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రం, పలు మండలాలలో, పెద్దమందడి ,వెల్టూరు,మోజెర్ల గ్రామాలలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి, రూ. 8.38 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల వ్యవసాయ గోదాముల నిర్మాణ పనులకు,కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి శివారులో రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో ఆయిల్ ఫామ్ ప్రాసెస్సింగ్ యూనిట్ నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి,స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంకిరెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లను వినియోగించుకొని ఆయిల్ ఫామ్ సాగులో వనపర్తి జిల్లా నెంబర్ వన్ గా నిలిచేలా రైతులు ఆయిల్ ఫామ్ తోటలను ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని సూచించారు. వ్యవసాయదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని భరోసా కల్పించారు. పాలమూరు నల్లమల బిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నారని చెప్పారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయం సాగునీటి రంగాలని బలోపేతం చేసేందుకు పేద బడుగు బలహీన కర్షక వర్గాల ప్రజలను అభ్యున్నతి చేసేందుకు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పరితపిస్తున్నారని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా మాట ఇచ్చి మొదటి సంవత్సరంలోనే 40,000 కోట్లతో రైతులకు రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా పథకాల ద్వారా రైతుల జేబుల్లో డబ్బులు జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పునరుద్ఘాటించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రక్షించుకొని సంరక్షించుకుంటూ అభివృద్ధిని కొనసాగించుకుని బాధ్యత ప్రతి కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధుల ప్రజలపై ఉందన్నారు. సంకిరెడ్డిపల్లి గ్రామ శివారులోని తండావాసులకు ఆయిల్ ఫామ్ లో అధిక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తండావాసులకు ఇబ్బంది కలిగేలా ప్రభుత్వం ప్రవర్తించదని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయిల్ ఫామ్ కంపెనీని నిర్మిస్తామని అన్నారు. పెబ్బేరు పట్టణంలో మార్కెట్ యార్డులో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గోపాల్ పేట మండలం బుద్ధారం గండి దగ్గర (పొల్కే పహాడ్ గ్రామ శివారు)లో నిర్మించనున్న గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించిన నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు



నిర్మాణాలకు,ఖిల్లా ఘనపురం మండలంలో నిర్మించనున్న పెద్దమందడి, ఖిల్లా ఘనపురం మండలాలకు సంబంధించి నూతన మార్కెట్ ఏర్పాటు నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో విత్తన అభివృద్ధి డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆయా మండలాల మార్కెట్ యార్డ్ చైర్మన్లు పల్లెపాగు ప్రశాంత్,ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,సీడీసీ చైర్మన్ గొల్ల బాబు,అమరేందర్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు బోయెజ్ కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగాపురం రాంచంద్రారెడ్డి, సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్,గంధం రంజిత్ కుమార్, వెంకటరమణ,కారుపాకుల వెంకట్రాములు,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు రామకోటి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామకం

### ఘనంగా సన్మానించిన బీసీ ఐక్యవేదిక చైర్మన్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి, ఫిబ్రవరి 22: బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చైర్మన్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భం పురస్కరించుకొని, తెలంగాణ బీసీ ఐక్యవేదిక చైర్మన్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ద్వారా ఘన సన్మానం జరిగింది. బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించడం సంతోషంగా ఉందని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ముదిరాజులు కూడా బీసీలే. బీసీల ఉద్యమంలో అన్ని విధాల నేను సహకరిస్తాను. న్యాయపోరాటంలో బీసీలకు సహాయం చేస్తాను" అని వాగ్దానం చేశారు. బేరి రామచంద్ర యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సేవలను గుర్తించుకొని, "భవిష్యత్తులో కూడా మీ సేవలు అవసరం. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి న్యాయపోరాటం చేయక తప్పదు" అని కోరారు. రాజకీయంగా, సామాజికంగా అన్యాయానికి గురి అయి అన్ని విధాల పేదరికంలో మగ్గుతున్న బీసీ కులాలకు రాజ్యాంగపరంగా



న్యాయం చేయాలని జ్ఞానేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రికి తెలియజేయాలని సందేశం పంపారు. ముదిరాజ్ సంఘాలకు మరియు బీసీలను కలుపుకొని అన్ని విధాల న్యాయం జరిగేటట్టు ముఖ్యమంత్రికి ఒప్పించి, ప్రభుత్వం ద్వారా బడ్జెట్లోనూ, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాల్లోనూ సహాయం చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. జ్ఞానేశ్వర్ కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చి, బీసీ కులాల అందరికీ ఏ విధంగా అన్యాయం జరుగుతుందో వివరిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ తో పాటు, జంగయ్య యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, రాఘవేందర్ గౌడ్, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం, పద్మశాలి సంఘం బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఈ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత కార్పొరేటర్ బన్నాల






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ తార్నాక క్యాంపస్ పిల్లలతో ప్రొఫెసర్ రాజు నాయక్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఆదర్శనగర్ లోని పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది క్యాంపస్ విద్యార్థుల తో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఏ ఎం హెచ్ ఓ రంజిత్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునే సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని ఇంటికి వచ్చే చెత్త సేకరణ రిక్షాకి ఇంటిలోని చెత్తని అందజేయాలని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్త వేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కొనియాడారు. అనంతరం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ హరిబండి లక్ష్మి ,ప్రొఫెసర్ రాజు నాయక్ రాజ్ కుమార్ ని వారి విద్యార్థులను వారు చేసే సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొని ఆడారు. అనంతరం ప్రొఫెసర్ రాజు నాయక్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి మా యూనివర్సిటీ విద్యార్థులు ఇటువంటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని చేసే అవకాశాన్ని కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ మరి చిల్కానగర్ డివిజన్ పేద ప్రజల నివసించే ప్రాంతమని కార్పొరేటర్ తెలిపిన వెంటనే మరి కచ్చితంగా మా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు మా వంతు సహకారం ఉంటాదని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, విబీ నరసింహ, బొల్లెమ్ లక్ష్మణ్, శ్యామ్, సంతోష్ ,శానిటేషన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు సిబ్బంది బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దర్జాగా ఇసుక అక్రమ రవాణా..

# కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారులు!



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22 బోధన్ మండలం ఇసుకఅక్రమార్కులకు బోధన్ ప్రాంతం కామధేనువుగా మారింది. వీరికి రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తుండటంతో అక్రమ దందా మూడు, పూలు ఆరు కాయలుగా సాగుతోంది. బోధన్ మండలం సిద్దాపూర్ లోని ఇసుక క్వారీ అక్రమాలకు నిలయంగా మారింది. ఎన్నెన్నో అక్రమాలు :- 12 టన్నులకు డి డి చెల్లించి, 10 టైర్ టిప్పర్ లో 25 టన్నుల వరకు లోడు చేసి తరలిస్తున్నారు. వేబిల్లులు లేకుండా రూ. 15,000 తీసుకొని, టిప్పర్లకు ఇసుకను ఓవర్ లోడ్ చేస్తున్నారు. దీనికి తోడు మరో కొత్త మోసానికి తెర లేపారు. టిప్పర్ యజమానులు ఇచ్చిన పాత డి డి లను ఎం.ఆర్.ఓ కార్యాలయం నుంచి తిరిగి టిప్పర్ యజమానులకే విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మల్కాపూర్ లో ఇసుక టిప్పర్ పట్టివేత :-నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ ను గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది. మల్కాపూర్ పరిసర ప్రాంతాల నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. -టి ఎస్ 16యు ఏ 2283 టిప్పర్ ను సీజ్ చేసి, డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. -:అధికారుల హస్తం! సిద్దాపూర్ పాయింట్ వద్ద ఆర్. ఐ. గంగాధర్ విధులు నిర్వహిస్తున్నారు. ఒక ప్రభుత్వ అధికారి విధుల్లో ఉన్నా కూడా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందంటే.. సదరు అధికారి ప్రమేయం ఉన్నట్లు స్పష్టం అవుతోంది. తహసీల్దారు కార్యాలయం నుంచి పాత డి డి బయటకు వస్తున్నాయంటే.. ఈ అక్రమ దందాలో సదరు తహసీల్దారు పాత్ర కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు లోతుగా విచారణ చేపడితే పూర్తి అక్రమాలు వెలుగులోకి రానున్నాయి.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 22( తెలంగాణ పత్రిక )ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## స్వపరిపాలన దినోత్సవానికి హాజరైన కమిషన్ చైర్మెన్



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి22(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులే, ఉపాధ్యాయులుగా, అధికారులుగా, వ్యవహరించడం హర్షించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు వసూచించారు. ప్రధానోపాధ్యాయులుగా సిరి వెన్నెల, డిఈఓ గవ్వల రూక్విథ్, ఎంఇఓ వెంకటేష్, పిటి త్రివేను, ఉపాధ్యాయులుగా నాగరాజు, చందన, వర్ష విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు జి. రాజేందర్, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజి రుణాలను సకాలములో అందించాలి

### - అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక): స్వయం సహాయక సంఘ సభ్యులందరికి నిర్దేశించిన బ్యాంకు లింకేజి రుణాలను సకాలములో అందించి ఉపాధులు పెంచాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శనివారం సిద్ధిపేట కల్లెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి సెర్ప్ మరియు మెప్మా ఉద్యోగుల సమీక్ష సమావేశానికి హాజరై యస్. హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను, ఇందిరా మహిళా శక్తి-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను, పాడి పశువుల కొనుగోలు యూనిట్స్ ను, యునిఫారం స్టిచింగ్ పై మండల స్థాయి ఎ.పి.యం, సి.సి లను రివ్యూ చేయడం జరిగింది. 2024-25 ఆర్థిక సంవతసరంలో రూ. 895.61 కోట్ల యస్. హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను అందించవలసి ఉండగా రూ. 831.98 కోట్ల రుణాలను అందించడం జరిగిందని... మిగిలిన రూ. 63.62 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలను మార్చ్ 7 లోపు అందించి అన్ని మండలాలు 100 శాతం టార్గెట్ పూర్తి చేయాలనీ ఆదేశిస్తూ, మెప్మా ఉద్యోగులు కూడా తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అలాగే యన్.పి.ఎ ఉన్న యస్. హెచ్.జి లకు యం.సి.పి లు చేయకూడదని తెలుపడం జరిగిందని మరియు టి.జి.బి బ్యాంకు పరిధిలో చాలా కాలంగా యం.సి.పి లు పెండింగ్ ఉన్నందున సత్వర చర్యలు తీసుకోవలసినదిగా యల్.డి.యం కి సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో ప్రత్యేక చొరవ చూపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గ్రౌన్డింగ్ జరిగేలా చూడాలని, పాడి పశువుల యూనిట్ ల గ్రౌన్డింగ్ ను వచ్చే సమీక్ష సమావేశము లోపు పూర్తి చేయాలని ఎ.పి.యం మరియు స్త్రీ నిధి స్టాఫ్ ను



ఆదేశించడం జరిగింది. డి.ఆర్.డి.ఓ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ బ్యాంకు లింకేజి ను జిల్లా లో మొదరి వరుస లో ఉంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బ్యాంకు లో సబ్మిట్ చేసిన ప్రతి యం.సి.పి సాంక్షన్ జరిగేల చూడాలని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థులకు యునిఫార్మ్ సకాలములో అందించి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి స్వయం సహాయక సంఘాలు మంచి పేరును పొందాయని, అదే స్పూర్తితో ఈ సంవత్సరం కూడా సకాలములో విద్యార్థులకు స్కూల్ యునిఫార్మ్ స్తిచింగ్ చేసిన అందించడానికి తరగతుల వారిగా కొలతలు తీసుకొని రిపోర్ట్ అందిచాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో యల్.డి.యం హరి బాబు, పి.డి-డి.యం.సి కె,హనుమంత రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ టి.మధుసూదన్, డి.పి.యమ్స్, ఎ.పి.యమ్స్, సి.సి లు, టి.యం.సి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక):ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక): ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సిబ్బందికి సూచించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఏపీఓలకు రెండో విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ముందు రోజే సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామాగ్రి అన్ని పరిశీలించుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 26వ తేదీన ఉదయం కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉంటుందని, ఆరోజు అందరూ విధిగా సమయపాలన పాటించి మీకు సంబంధించినటువంటి పోలింగ్ సామాగ్రిని తీసుకొని కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఫిబ్రవరి 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయడం, క్రాస్ చెక్ చేసుకోవటం, నాలుగు గంటలకు ఆఖరి ఓటర్ ఓటు వేసిన తర్వాత బాక్సులు అన్నీ సీల్ చేసి నేరుగా నల్గొండ కలెక్టరేట్ కు అందజేయాలని తెలిపారు. పోలింగ్ అధికారులు అందరూ బాధ్యతగా ఎన్నికల విధులను ప్రశాంతమైన వాతావరణంలో రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరెంట్ లు దార ప్రసాద్, రంగ ప్రసాద్, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనీ పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్, అశోక్ మరియు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర వసతులు సదుపాయాలు





లి వేములవాడ , ఫిబ్రవరి ,22(తెలంగాణ పత్రిక)లిదక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలోని శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో 25 నుంచి 27 వరకు అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల పనులన్నీ పూర్తి చేసుకున్నాం. జాతరకు దాదాపు 4 లక్షల వరకు మంది భక్తులు వస్తారనే అంచనాతో సుమారు రూ. 2.39 కోట్ల నిధులతో భారీ ఏర్పాట్లను చేశారు, లి ఆలయ ప్రధాన ద్వారం, ప్రాంగణంలో, పార్కింగ్ స్థలంలో భక్తులు సేద తీరేందుకు, జాగారాలు చేసేందుకు చలువ పందిళ్లు. పార్కింగ్ ప్రాంతాన్ని చదును చేసి శివార్చన వేదిక వద్ద, చుట్టు పక్కల బారికేడ్లు ఏర్పాట్లు,ప్రధానఆలయం ,గోపురాలు,ప్రాకారాలు, ధర్మగుండం తదితర వాటికి విద్యుత్తు దీపాల అలంకరణ,ఆలయ పార్కింగ్ ప్రాంతాల్లో భక్తులకు ఇప్పుడున్న మూత్రశాలలు, మరుగుదొడ్లకు తోడు అదనంగా మరుగుదొడ్ల క్యాబిన్లను భక్తులు వినియోగించుకునేలా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రాంతం, ఆలయ పరిసర ప్రాంతాల్లోని కూడళ్ల వద్ద సైన్ బోర్డులను ఏర్పాటు ల జాతర' వచ్చే భక్తుల వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ ఏర్పాట్లు, ఆలయ పరిసరాల్లో అదనంగా సీసీ కెమెరాలను ఏర్పాట్లు,భక్తులకు ఉచిత అల్పాహారం,భోజనాల కోసం ప్రత్యేక క్యాంటీన్లు ఏర్పాటు చేశారుమహాశివరాత్రి జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు,ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలి రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకొన్నాం.భక్తులకు సుమారు మూడు లక్షల లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేస్తున్నాం. అదనంగా అభిషేకము లడ్డూలు 5వేలు సిద్ధం చేస్తున్నాంలిసుమారు 50వేల పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాం భక్తుల కోసం అదనంగా లడ్డు ప్రసాదం కౌంటర్స్ ఏర్పాటు.. సామాన్య భక్తుల సౌకర్యార్థం3 కళ్యాణ కట్టల,ప్రత్యేక 300 రూపాయల దర్శనం వందరూపాయల శీఘ్రదర్శన ఉచిత దర్శనం,రూ. 200 కోడె టికెట్ కౌంటర్స్ ఏర్పాటులి

# మా సర్వే బలహీన వర్గాల భావోద్వేగం...

**- రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"లి**

**- కులగణన సర్వేపై బిజెపి, టిఆర్ఎస్ కుట్రలు**

**- ప్రతి నియోజకవర్గంలో కులగణన సర్వేకు మద్దతుగా సదస్సులు**









తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణలో సాహసోపేతమైన కుల గణన సర్వే బలహీన వర్గాల భావోద్వేగం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ నేతలకు సూచించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాకు తెలిపారు. శనివారం ప్రజాభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ సంఘాల నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే శంకర్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ లు తదితరులు కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశ అనంతరం ఎమ్మెల్యే శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడారు.బీసీ కులగణనను అన్ని వర్గాలు నియోజకవర్గ వ్యాప్తంగా బలపరచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి సూచించారని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే ఈ సమావేశాలకు అందరూ కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు, కానీ కుల గణన విషయంలో మాత్రం రాజకీయాలకు అతీతంగా సహకరించాలని తెలిపారు. సర్వేలో పాల్గొనని వారి ఇంటి ముందు డప్పు కొట్టండి, బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. బీసీల కోసం సర్వే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను కూడా ఒక సభ్యుడిగా ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం తల ఎత్తుకుని తిరిగే పని చేశారన్నారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి అందరికీ చెప్పాలని, ఈ లెక్కలు కాదు, కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి స్వయంగా తెలిపారన్నారు. ఈ నివేదికను బలపరిచితే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారని తెలిపారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం సమావేశంలో తనకు కూడా రజక సంఘం సమావేశం గురించి నేరుగా ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు, ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదని, బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయని అందుకే లెక్క సరిగ్గా, ఆధారాలతో సహా చేశాం అని తెలిపారు. కంప్యూటర్లోనే కాదు, సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ప్రభుత్వం ఉంచిందని చరిత్రలో కులగణన సర్వే నిలిచిపోతుందని అన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు విస్తృతస్థాయి సమావేశం

**కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి. శ్రీకాంత్. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎర్రమల్ల. రాములు**



కొత్తగూడెం ఆర్సి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడ నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ ఎస్టీ సింగరేణి హెడ్ ఆఫీసు నందు ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగును భద్రాద్రి జిల్లా మాలమాదు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్. సూచనల మేరకు అల్లాడి. పాల్ రాజు, నవతన్ నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి.శ్రీకాంత్ అధ్యక్షతన ది.23.02. 2025 ఆదివారం సాయంత్రం 4 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు విస్తృత స్థాయి సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా గల ఎస్సీ ఎస్టీ ఆఫీసు నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ హాజరవుతారు. సంఘ బలోపేతంమరియు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ దిశా నిర్దేశం చేసున్నారు. ఈ సమావేశానికి జిల్లాలో ఉన్నటువంటి ముఖ్య నాయకులందరూ హాజరవుతారు. కావున జిల్లాలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలు, మండల, గ్రామస్థాయి ముఖ్య నాయకులు, మహిళా సంఘం నాయకురాలు, యువజన సంఘం నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు ఈ యొక్క సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.

# కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీను, వెంటనే అమలు చేయాలి

**- తక్షణమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి,ఖు- మహిళలకు తక్షణమే 2500 రూపాయలు అకౌంట్ లో జమ చేయాలి.- టిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి డిమాండ్ చేశారు**



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, టిఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్స్ లో తాగు బుద్ధి చెబుతామని, ఇచ్చిన ఆరు హామీలల్లో, ఒక ఉచిత బస్సు తప్ప, మరి ఏ పథకం కూడా అమలు చేయలేదు, మహిళలకు 2500 రూపాయలు అకౌంట్ లో జమ చేస్తానని, మాయమాట చెప్పి అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి, వృద్ధులు వితంతువులకు 4000 పింఛన్ ఇస్తానని అబద్ధపు హామీలు తప్ప ఒక్క హామీ కూడా నెరవేర్చలేని, చేతగాని ప్రభుత్వం మాటలకే పరిమితమైన నీ మంత్రివర్గం, ఖబర్దార్ రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లో బి ఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని, మహిళా లోకమంతా, ఈ ప్రజా పాలన ప్రభుత్వంపై, విరక్తి చెందారని ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎలక్షన్లో, మహిళల సత్తా చూపెడతామని, ఆమె దుయ్యబట్టారు, ఇకనైనా ఈ ఆరు గ్యారెంటీలో అమల ఈ విధంగా చూడాలని, లేని పక్షంలో కేసీఆర్ నాయకత్వంలో, దశల వారి ఉద్యమాలకు స్వీకారం చుడతామని, ఆమె అన్నారు

# నగరంలో పోలీసుల కవాతు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:- 22ఎమ్మెల్సీఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ర్యాపిడ్ యాక్షన్ పోర్స్ కలిసి ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్రెడ్డి, సీఐ సురేష్, ఎస్సైలు గంగాధర్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టంతో కాదు ఇష్టంతో చదివితేనే ఫలితం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22 దండేపల్లి దండేపల్లి మండలంలోని ప్రాథమిక స్థాయి నుండి కష్టపడి చదివితే భవిష్యత్తులో తేలికగా ప్రతి విషయాన్ని అర్థం చేసుకోగలుగుతారని జిల్లా సెక్టోరియల్ అధికారులు చౌదరి సత్యనారాయణమూర్తి, మండల విద్యాధికారి చిన్నయ్య పేర్కొన్నారు. శనివారం, ద్వారక వెల్గనూర్ గ్రామంలో జరిగిన కాంప్లెక్స్ స్థాయి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మాట్లాడుతూ ఇప్పటినుంచే అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆ దిశగా విష్ చేయాలని అన్నారు కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, చిన్న నరసయ్య, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.,,

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రావద్దు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 22( తెలంగాణ పత్రిక): మార్చి రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసం కు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్లపై శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు మరియు ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మసీదుల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త ఎప్పటికప్పుడు పరిశుభ్రం చెయ్యాలని, మంచినీటి సరఫరా లో భాగంగా బావులు, ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించాలని పంచాయతీ అధికారులు ఆదేశించారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రార్థన సమయానికి అనుగుణంగా రెండు పూటలా త్రాగునీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని, మసీదు పెద్దలకు ఆ ప్రాంతం లైన్మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. వేసవిలో ఎండ భావం వల్ల ఇబ్బందులు కలక్కుండా ముందస్తు చర్యలు, పర్యవేక్షణ చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రార్థన మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినం రోజు సరిపడా పాలు అందుబాటులో ఉండే విధంగా విజయ డైరీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయవలసిందిగా సిపిఓ సంజీవరావు ఆదేశించారు. జిల్లాలోని ఉన్న మసీదులు మరియు వాటి మత పెద్దల వివరాలను అందజేయాల్సిందిగా కలెక్టర్ కోరారు. రంజాన్ మాసం ప్రజలకు వస్తువులు కొనుగోలు చేయటానికి ఇబ్బందులు కలగకుండా ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మికశాఖ అధికారిని ఆదేశించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పోలీస్ శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారి, ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు మరియు విద్యుత్ శాఖ అధికారులు, ముస్లిం మత పెద్దలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా బీజేపీతో నే సాధ్యం

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు ఆలోచించి ఓటెయ్యాలి.-కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22 రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండలిలో ప్రశ్నించే సత్తా కేవలం బీ జే పీ కి మాత్రమే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడారు.... గత ఎన్నికల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. శాసనమండలిలో ప్రతిపక్ష హోదా లేకుండా మండలి ప్రాధాన్యతను తగ్గిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను నొక్కేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.ప్రస్తుతం మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసి తెలంగాణ అభివృద్ధి దిశగా సాగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ జే పీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 400 రోజులైనా అమలు కావడం లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సబ్బండ వర్గాలు అసంతృప్తితో ఉన్నాయని ఆయన అన్నారు. బిజెపితోనే తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నారని ఎన్నికలలో ఇచ్చిన ఎన్ని హామీలు అమలు చేశారని మీతో ఎందుకు చర్చకు రావాలని అన్నారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పటినుండి నిజామాబాద్ జిల్లాకి పసుపు బోర్డు డిమాండ్ ఉందని ప్రస్తుతం నరేంద్ర మోదీ,ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితోనే, పసుపు రైతులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డు కల సాకారం అయ్యిందన్నారు. రానున్న రోజులలో పసుపు బోర్డు ద్వారా రైతులకు మేలు జరిగే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా కులగణనకు బిజెపి వ్యతిరేకం కాదని బీసీ సామాజిక వర్గాలను అన్యాయం చేసే విధంగా ముస్లిం లను బిసిలలో చేర్చడం వ్యతిరేకిస్తున్నామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి ముందడుగు వేస్తుందని అందుకోసమే రాష్ట్ర నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకు పరిమితమైందని ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రాలలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మేధావులు నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉద్యమకారులు, విద్యావంతులు ఏకమై బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్త, నిర్మల్ ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్

## -స్పెషల్ చీఫ్ గెస్ట్ ఎమ్మెల్యే మాలోత్



తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 22 :ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శపువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి తండాలో ఉన్నటువంటి బొడ్డురాయి. ఊరేగింపుగా వెళ్లి కొబ్బరికాయ కొట్టి ఆంజనేయస్వామి ఆలయం ప్రత్యేకపూజలు నిర్వహించి ఆశీసులు తీసుకొని భోగ్ బండార్ కార్యక్రమంలో నాయకులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి బంజారాలు సన్మార్గంలో నడుచుకోవాలని అనేక బోధనలు చేసి మనుగడ ఎలా సాగించాలో తెలియపరిచిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి పల్లెలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి చాలా సంతోషంగా ఉండాలని బంజారా ఐక్యలతో ఉండే సేవాలాల్ మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూతకాని జైపాల్,తేజవత్ నాగేశ్వరరావు, బాలమ్మ, గుగులోత్ లక్ష్మీ బాయి, సిపిఎం పార్టీ నాయకులు భూక్యా వీరభద్రం, పమ్మి అశోక్, బొళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, బీడికే రత్నం, పణితి శ్రీను, ధర్నా రాజశేఖర్, పల్లపు కొండలు, బత్తుల గీత, శ్రీను, ధీరావత్ వెంకటేశ్వర్లు, గుగులోత్ రాము, తదితరులు పాల్గొన్నారు....

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ నాయకులు అలుగునూరి ఈదయ్య



తెలంగాణ పత్రిక,మాద్గులపల్లి ఫిబ్రవరి 22::ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని పాములపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఈదయ్య అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు లక్షల రూపాయలు చేస్తామని చెప్పి 50,000 వరకు మాత్రమే రుణమాఫీ, రైతు భరోసా 30 శాతం మాత్రమే రైతులకు అందింది పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా....మంత్రులు ఎమ్మెల్యేలు వారి బంధువులు చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు మాత్రమే రైతుబంధు అందిస్తూ కాలక్షేపం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుల పట్ల వివక్షత చూపడం ప్రభుత్వానికి సరైనది కాదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు.బిఆర్ఎస్ హయంలో కేతేపల్లి మండల పరిధిలో మూసి ఆయకట్ట కింద ఉన్న భూములలో రైతులు 10 సంవత్సరాలు విస్తారమైన పంటలు పండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా వెంటనే వరి పంట పండించాల్సిన రైతులు శనగ పంట పండించాలని కూడా సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో నకిలీ విత్తనాలు రైతులు కొనుగోలు చేసి విత్తనాలు నాటి నెలలు గడుస్తున్నా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో వ్యవసాయ అధికారులను స్పందిస్తే చలి తీవ్రత వల్ల ఫలితం కనబడలేదని వివిధ రకాల కారణాలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న షాపులపై దాడులు చేసి, సకాలంలో పంటలకు సాగునీరు అందించి రైతులను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బ్లాక్ చైన్ టెక్నాలజీ పై వర్క్ షాప్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక ) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో కామర్స్ కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా " బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, వెబ్ 3.0" అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, కామర్స్ సహ ఆచార్యులు డా. సత్యనారాయణ కంప్యూటర్ సైన్స్ సహాయాచార్యులు డా.ఎస్ యమున కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంకి బ్లాక్ చెయిన్ కన్సల్టెంట్ మధుబాబు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మొదటి సెషన్ లో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ పనితీరుని వివరించి, లక్షణాలు, ప్రయోజనాలు, వివిధ రంగాలలో వాని అనువర్తనాలను వివరంగా తెలిపారు. బ్యాంకింగ్, ఆరోగ్య, సైబర్ సాంకేతిక భద్రత, రిజిస్ట్రేషన్లు, బీమా రంగాలలో విస్తృతమౌతున్న వీటి వినియోగాన్ని వివరించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్ లో వివిధ దశలుగా అభివృద్ధి చెందిన వెబ్ సాంకేతికతని (వెబ్ 3.0), వివిధ రకాల క్రిప్టోకరెన్సీ ల లక్షణాలు, ఉపయోగాలు, జాగ్రత్తలు వంటి అంశాలను కూలంకషంగా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, అధ్యాపకులు డా.వి.చంద్రకళ, డా.జి.తిరుపతయ్య, పాండురంగం, డా.ఎన్ రాజశ్రీ, జె.విశ్వనాథ్ కుమార్,పి.విజయ్ కుమార్, డా.ఆర్. చంద్రసాగర్, పి. వెంకటేశ్వర్లు, మమత తదితరులు హాజరయ్యారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో 15 కుటుంబాలు చేరిక

- గ్రామ ప్రజలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుంది.
- బహుజన రాజ్యస్థాపణకై ఎస్సీ. ఎస్ టి, బీసీలు, ఐక్యమవ్వాలి.
- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్..



(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22: భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలో నిచర్ల మండల పరిధిలోని నాయకుల కాలనీ గ్రామానికి చెందిన 15 కుటుంబాల ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో శనివారం( బిఎస్పి ) బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి,వారిని సగర్వంగా పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలోకి నాయకుల కాలనీ గ్రామస్తులు రావడం ఎంతో శుభ పరిణామం అని అంబేద్కర్ మిషనరీ లో భాగస్వామ్యం అవ్వడం అనేది ఈ గ్రామస్తుల చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. పార్టీ నిరంతరం ఈ కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. బహుజన రాజ్యాధికారానికి ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు ఐక్యమవ్వాలని బహుజన సమాజ్ పార్టీ చేసే ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి నక్క సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 20వేల వంట పత్రలు బహుకరణ..

## సామాజిక సేవ కార్యకర్త ఎంఏ హకీమ్.



నిజామాబాద్ జిల్లా కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22. పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామ హనుమాన్ దీక్ష స్వాములకు మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ సామాజిక సేవ కార్యకర్త ఎంఏ హకీమ్ 20 వేల రూపాయల వంటపాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సమాజంలో కుల మాతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు.గ్రామాలలో హిందూ దేవాలయాలలో గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు చేస్తూ ప్రతి శనివారం హనుమాన్ దేవుణ్ణి దర్శించుకుంటారని ఆయన గుర్తు చేశారు. కుటుంబంలోని పిల్లలకు దేవాలయాల దర్శనలకు వెళ్లేటట్టు అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో జల్లాపల్లి మాజీ ఎంపీటీసీ రాములు సేరు రాములు చిట్టెపు శంకర్ స్వాములు రాజు నర్సింలు అనిల్ స్వాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాల్లో వెంటనే తునికాకు మోడెం నరికించాలి

## పేదలకు ఉపాధి కల్పించాలి- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్




కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాద్రి ఏజెన్సీ, జిల్లాలో అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు మోడం విస్తృతంగా నరికించాలని 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని. గత బోనస్ బకాయిలు చెల్లించాలని. బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో శనివారం చర్ల రేంజర్ అధికారికి సిపిఐ ఎంఎల్.మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కె .రంగారెడ్డి, జిల్లా నాయకురాలు కె .కల్పన, దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్ సుజాత ,మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య ,సరళ ,లక్ష్మక్క, కృష్ణ,నాగరాజు, రాజశేఖర ,రామ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి మాట్లాడుతూ. తునికాకు సేకరణ ద్వారా సుమారు 13 లక్షల మంది కి ఉపాధి లభిస్తుందని ఇది ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత ఆదివాసులకు ఇతర పేదలకు రెండో ఆదాయంగా ఉంటుందని ఆయన అన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి తునికాకు సజావుగా నడిపించాలని మోడెం నరికించే పనులు చేపట్టాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కేటీఆర్, కవితను కలిసిన రవీందర్ యాదవ్. తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందజేత.

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక)భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. శనివారం తిరుమల శ్రీవారి ప్రసాదాలను కేటీఆర్, కవితకు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై రవీందర్ యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో రవీందర్ యాదవ్ కు సముచిత స్థానం దక్కుతుందన్న హామీని ఇచ్చారని ఆయన వెల్లడించారు. అలాగే తిరుమల శ్రీవారిని బీఆర్ఎస్ విజయం సాధించేలా, మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యేలా చూడాలని కోరుకున్నట్లుగా కేటీఆర్, కవితకు రవీందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కేటీఆర్ ఆయనకు సూచించారు. ఉద్యమకారులకు, యువతకు కేసీఆర్ ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లుగా గుర్తు చేసినట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లిలో భారాసను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నట్లుగా ఆయన చెప్పారు. త్వరలోనే నియోజవర్గంపై పూర్తి దృష్టి సారించనున్నట్లుగా తెలిపారు. దీనిపై గతంలోనూ కేటీఆర్ తో చర్చించిన రవీందర్ యాదవ్.. తాజాగా నియోజకవర్గ పరిస్థితులపై వివరించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో గులాబీ జెండా విజయకేతనం ఎగరేయబోతుందని వెల్లడించారు. ఎంత మంది నేతలు పార్టీలు మారినా ప్రజలు భారాస వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ పాలనపై ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని, కేటీఆర్, కవిత నాయకత్వంలో హైదరాబాద్ ను విశ్వనగరాల సరసన, తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతారని రవీందర్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు..



# సాయి ఎక్సెలెంట్ స్కూల్ గురుకులం 4 వ తరగతి చదువుతూ 5వ తరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేస్తూ పరీక్షా సామాగ్రినీ అందజేసిన మాజీ సర్పంచ్ కత్రా మోహన్ రావు

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని, పాపుకొల్లు రోడ్డు నందు సాయి ఎక్సెలెంట్ విద్యాలయంలో నాలుగవ తరగతి గురుకులం చదువుతున్న విద్యార్థులకు పడమటి నర్సాపురం సర్పంచ్ కత్రా మోహన్ రావు విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన కోచింగ్ ఇస్తూ గురుకుల, నవోదయ సీట్లు అత్యధికంగా సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ సాయి ఎక్సలెంట్ స్కూల్ ని అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఈ సమాజం అభివృద్ధి చెందాలంటే కేవలం విద్యతోనే జరుగునని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నవోదయ సైనిక మరియు ఏకవలవ్య మోడల్ స్కూల్ కు అదేవిధంగా గురుకులాలకు వందల సీట్లు సాధించడమే ధ్యేయంగా పిల్లలకు బంగారు భవిష్యత్తుని అందించడమే తన లక్ష్యంగా మార్చుకుంటూ వాళ్లకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అనుక్షణం ప్రయాసపడుతూ వాళ్లకు బంగారు భవిష్యత్తును అందించడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారావుపేట గ్రామ పెద్దలు వెంకటనారాయణ రావు గారు ఉపాధ్యాయులు భద్రం నబీనా, ప్రశాంతి, నవ్య మరియు గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉప్పల్ మినీ శిల్పారామం లో వీణ విభావరి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ వాగ్దేవి కళా సమితి వారు "వీణ విభావరి " ని అందించారు. సుబ్బలక్ష్మి , సత్యమని, నెల్లుట్ల ఆండాళ్ శ్రవణ్ కుమార్, వడ్లమాని సుధా, జ్యోతి తులసి, వంగిపురం విద్యారాణి,బొమ్మకంటి అశ్విన్ కుమార్ లు వీణ పై మాతేయ్ మలయధ్వజ,మహా గణపతిమ్, సరస్వతి నమోస్తుతే,ఉపచారము భైరవి రూపక తాళం, ఎందరో మహానుభావులు, నిధి చాల సుఖమా, నగుమోము, ధనశ్రీ తిల్లాన, అదిగో అల్లదిగో కీర్తనలను వీణ పై పలికించారు. వీరికి మృదంగం పై శ్రీ విద్యాసాగర్, గతం పై రవి కుమార్ సహకరించారు.

## ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం.



నిజామాబాద్ జిల్లా కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22 : కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు మండల కేంద్రంలోని పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మీ అమూల్యమైన ఓటు ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డికి వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల కోరారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వహీద్ మాజీ ఎంపీటీసీ ం సలీం యువ నాయకులు సోహెల్ షకీల్ అబ్దుల్లా అయుబ్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు అంతరాయం

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 22:వైరా సబ్ స్టేషన్ ఆసిస్టెంట్ ఇంజనీర్ పి. సుందర్ కుమార్ పత్రిక ప్రకటనలో వైరా టౌన్ -1, -2టౌన్ ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 9.00 నుండి 11.00 లీల సుందరయ నగర్, మధు కాన్వెంట్, కాలేజీ,బ్రాహ్మణ పల్లి, బోడేపూడి కాలనీ, మధిర రోడ్,వాసవి సినిమా హాల్ మరియు ఎంపీడీవో కార్యాలయం పరిసర ప్రాంతంలో మధ్యాహం 15.00నుండి 17.00ఫిషర్ కాలనీ, శాంతి నగర్, సంత బజార, కోటయ్య హాస్పిటల్ ఏరియా, యాదవ్ బజార, మహాలక్ష్మి టెంపుల్ ఏరియా, బీసీ కాలనీ పరిసర ప్రాంతంలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు.

## చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు, నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లోని శ్రీరామా పంక్షన్ హాలు నందు మిత్రులు హసన్ మనమరాలు (డాక్టర్ ఫయీమ్ కుమార్తె )అఖిఖా వేడుకలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు చిన్నారి మెహరీష్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ కమిటీ సభ్యులు బొబ్బాల వెంకట్ యాదవ్,వీరబాబు, సాయిచందు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం పిలుస్తుంది

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 22 ఖమ్మం జిల్లా వైరా మండలం కేంద్రంలో బాలికల గురుకుల విద్యాలయం మొదటి ప్రవేశ గురుకుల పాఠశాల, జరిగే 5వ తరగతి ప్రవేశ పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు చేసినట్లు సూపరింటెండెంట్ బి,రమ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాల నందు 192 మంది విద్యార్థినీలు పరీక్షా రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి 11 గంటలకు విద్యార్థినిలు చేరుకోవాలని, సూచించారు విద్యార్థులు వాడే బ్లూ, బ్లాక్ వెంట తీసుకుని రావాలని అలాగే హాల్ టికెట్స్, పరీక్షా పాడ్, వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయనికి కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్లలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి.

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 22నల్గొండ-వరంగల్-ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్త%శీ% రెడ్డి గెలుపును కాంక్షిస్తూ నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఉపాధ్యాయులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సర్వోత్త%శీ% రెడ్డి ని గెలిపించాలని ఓటు అభ్యర్ధించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఇట్టి కార్యక్రమంలో ఎం ఎల్ సి ఎన్నికల అసెంబ్లీ ప్రభారీ రుక్మారావు, అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్ బాల వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కోణతం నాగిరెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షులు నరి నాయక్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# పత్రికల్లో వెలువడి నా పట్టించుకోని అధికారులు

### - ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో అక్రమ నిర్మాణాలు ఆపేదెవరు
### - చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు.



తెలంగాణ పత్రిక
www.telanganapatrika.in
22 Feb 2025 - Page 2
ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో
ఎన్నో అక్రమ నిర్మాణాలు
- ముత్తు లింగం కాలనీలో అక్రమ నిర్మాణాలు, చోద్యం చూస్తున్న అధికారులు-చేతులు తడి పితే ఏ నిర్మాణమైన చేసుకోవచ్చు.
కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో, అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది, చోద్యం చూస్తున్న అధికారులు, గత మూడు రోజుల గా నుంచి తెలంగాణ పత్రికలో వార్తలు విలువలుతున్న నేపథ్యంలో, అధికారుల దృష్టికి తీసుకుపోయిన, పట్టించుకునే నాధుడే లేరని , ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకనన్నా గ్రామపంచాయతీ సిబ్బంది గానీ అధికారులు గానీ, తక్షణమే నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలని, ఆయా నిర్మాణదారులను పిలిపించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దళార్లపై చర్ల తీసుకోవాలని, వెంటనే పనులు ఆపాలని, ఆ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు, వెంటనే ఎండిఓ స్పందించి వారిపైన జరీ మన విధించాలని, ఇక నైనా ఇలాంటి నిర్మాణాలు ఆఫ్ చేయాలని, లేని పక్షంలో కలెక్టర్ కి నివేదిక అందిస్తామని, అన్నారు




## నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నంగునూరు, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక): ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని మండల ఇంఛార్జీలు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో జాబ్ క్యాలెండర్, గ్రంధాలయాల పునరుద్ధరణ విశ్వవిద్యాలయాల అభివృద్ధికోసం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నంగునూరు అధ్యక్షులు అనరాజు నాగరాజు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివ, గాండ్ల రమేష్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బాగు శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎనగందుల యాదగిరి, గౌరబోయిన సంపత్ కుమార్, ముస్త్యాల యాదగిరి, వెంకట్ రెడ్డి, ముత్యం రెడ్డి, రాజిరెడ్డిలతో అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శి లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల

# గెలుపు ఖాయం - అర్బన్ ఎమ్మెల్యే





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22 : ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల సందర్బంగా మిర్చీకాంపౌండ్ లోని అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్ల సమావేశానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి , అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , అసెంబ్లీ సభ పక్ష నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్బంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరువాతే ఓట్లు అడగాలని అన్నారు, నిరుద్యోగులను మరియు ఉపాధ్యాయులను మోసం చేసి ఏ మొఖం పెట్టుకొని ఈ రోజు ఓట్లు అడగటానికి వస్తున్నారో సమాధానంచెప్పాలన్నారు. గ్యారంటీలు, డిక్లరేషన్లు, హామీల పేరుతో తెలంగాణ సమాజాన్ని మోసం చేసి ఊసరవెల్లిల రంగులు మారుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికిగ్రాడ్యుయేటర్లు బుద్ది చెప్పడం ఖాయం అన్నారు. రేవంత్ బిజెపికి సవాల్ విసిరేటప్పుడుఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు, కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడిఉందని అన్నారు, కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్, రామగుండము ఎరువుల ఫ్యాక్టరీ, సమ్మక్క సారలమ్మ, యూనివర్సిటీ, నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డుతో పాటు మొన్న జరిగిన కేంద్ర బడ్జెట్ లో కూడా అన్ని రాష్ట్రాలతో సమానంగా కేంద్రం నిధులు కేటాయించడంజరిగిందన్నారు. రేవంత్ విసిరిన సవాల్ కి బిజెపి నాయకులం సిద్ధంగా ఉన్నాం అనితెలియజేసారు కేంద్రప్రభుత్వం చేసినఅభివృద్ధితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అవినీతి చిట్టా కూడా విప్పడానికి సిద్దంగా ఉన్నాం అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన, టీచర్ల పక్షాన గోంతేత్తే సత్తా బిజెపికెఉందని,మేధావులు, విద్యావంతులు, డిగ్రీ పూర్తి చేసిన యువత ఆలోచన చేసి ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కకొమురయ్య కి మొదటిప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తిచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు

# తీసుకోవాలి:సిపిఐ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 22వేసవిలో తాగునీటికి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు శనివారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... గ్రామాలలో వేసవిలో నీటీ సమస్యలు ఎదురైతే గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని బోర్ వెల్స్,చేతి పంపులు, మోటార్స్, సింగిల్ ఫేస్ మోటార్స్ లలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేర్ చేసి అందుబాటులో తీసుకురావాలని, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, గత వేసవిలో జరిగిన ఇబ్బందులను ఒకసారి సమీక్ష చేసుకోవాలని అనేక గిరిజనతండాల్లో పశువులకు తాగేందుకు నీళ్ళు లేక గత వేసవిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇసుక అక్రమ రవాణాలను అరికట్టే విషయంలో తాసిల్దారులు,



ఎంపీడీవోలు, మైనింగ్ ఆఫీసర్లు పోలీసు అధికారులు తనిఖీలను ముమ్మరం చేయాలని ఇసుక రీచ్ ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు హైరెజల్యూషన్ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ ఉన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వం విప్



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు కేంద్రంలో గిరిజనులతో కలిసి ర్యాలీ నిర్వహించారు అనంతరం సేవలల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి నాయక్ ప్రకాష్ నాయక్ రవి నాయక్ శ్రీనివాస్ నాయక్ విటల్ నాయక్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నర్సాపూర్ లో రెండవ రోజు కొనసాగిన ఈ బాహా సే ఇండియా

నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:22( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా నర్సాపూర్ కేంద్రంలో 19 రాష్ట్రాల నుండి 77 టీమ్స్ తో ఈ బాహా బగ్గీల పోటీలు బి వి రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (బివిఆర్ఎటి) నర్సాపూర్ నందు ఈ బాహా కేటగిరీ కోసం ఎస్ఏఈ బాహా సే ఇండియా 2025, పోటీలలో రెండొవ రోజు శుక్రవారం టెక్నికల్ విషయాల పైన పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలలో 85 టీమ్స్ దరఖాస్తు చేసున్నారు. అందులో 77 విద్యార్థిని విద్యార్థుల టీమ్స్ పాల్గొంటున్నాయి.

## ప్రయాగ్ రాజ్ టూర్ లో భాగంగా వంట చేస్తున్న అందే బాబయ్య

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : ప్రయాగ్ రాజ్ యాత్రలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య పాల్గొనడం జరిగింది. ఈ పర్యటన సందర్భంగా ఆయన స్వయంగా వంట కార్యక్రమాన్ని నిర్వహించారు. తన పర్యటన సమయంలో మిత్రులందరితో కలిసి వంట చేసుకొని, పరస్పరం పంచుకొని తీసుకోవడం ద్వారా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సామూహిక భావోద్వేగాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మరియు వారి కుటుంబాలు వంటకు కావలసిన సరఫరా సామాగ్రిని ముందస్తుగా ఏర్పాటు చేసుకొని, ప్రత్యేక వంటకాలతో భోజనాన్ని సిద్ధం చేశారు. ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ, "అన్నదాత సుఖీభవ" అనే సందేశంతో తృప్తిగా భోజనం చేశారు. పవిత్ర ప్రయాగ్ రాజ్‌లోని పవిత్ర ప్రాంతాల్లో తిరుగుతూ, తీర్థస్నానాలు చేయడంతో పాటు భక్తిపారవశ్యాన్ని పెంపొందించుకున్నారు. ఈ వంట కార్యక్రమం ద్వారా భక్తి, సంఘబలం మరియు సంప్రదాయ విలువలు ఒకే వేదికపై వ్యక్తమయ్యాయని అందే బాబయ్య తెలిపారు. భవిష్యత్తులో మరింత మిత్రులతో ఇలాంటి అనుభూతులను పంచుకోవాలని ఆయన ఆశ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సామరస్యం మరియు ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రాధాన్యతనిచ్చిన అందే బాబయ్య, ప్రయాగ్ రాజ్ యాత్రను మరింత అర్థవంతంగా మరియు స్మరణీయంగా మార్చారు.

## మోత్కులగూడెం లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



హుజురాబాద్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా, గ్రాజువేటెడ్ ఓటు కై మోత్కులగూడెం 9,11 వార్డుల ఓటరు మహాశయుల ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించడం జరిగింది. నేరుగా ఓటర్లను మరియు వారి కుటుంబ సభ్యులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా, పోలింగ్ కేంద్రంలోని బ్యాలెట్ నమూనాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్న క్రమ సంఖ్య. 2 వద్ద 1 వేసి, మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పట్టభద్రుల సంక్షేమానికి పాటుపడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురి సదయ్య, సీనియర్ నాయకులు నరిగే సుమన్, పొనగంటి రవి, రాజ కొమురయ్య, పొనగంటి కుమార్,, దేవేంద్ర చారి, యువజన నాయకులు అజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్సీ వైద్య సిబ్బందికి మెమోలు..

(తెలంగాణపత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 22: స్థానిక పిహెచ్సి కి చెందిన వైద్యాధికారి డా. సురేష్ తో పాటు హెచ్ ఇఒ బిక్షపతి, సీనియర్ అసిస్టెంట్ రమాదేవి,హెచ్ వి కృష్ణకుమారి,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ శ్రీదేవి లకు డిఎం అండ్ హెచ్ ఓ గుండాల మురళీధర్ శనివారం మెమోలు జారీ చేశారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేయడంతో వీరు హాస్పిటల్లో లేనందున సంబంధిత శ్రీముఖాలు అందజేశారు. కారణాలు రెండు రోజుల్లో తెలపాలని లేనిపక్షంలో క్రమశిక్షణ ఆచార్యులు తీసుకోవలసి ఉంటుందని తెలిపారు.



## మంగోలు లో వాలిబాల్ టోర్నమెంట్



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం మంగోలు గ్రామంలో శనివారం తాజా మాజీ సర్పంచ్ కిరణ్ చారి ఆధ్వర్యంలో వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ చారి మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా క్రీడల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో టోర్నమెంట్ నిర్వహించామన్నారు. టోర్నమెంట్ లో గెలిచిన వారికి ప్రథమ బహుమతి 2000 రూపాయలు, ద్వితీయ బహుమతి 1000రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని జయప్రదం చేయండి

గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక):సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మార్చి 27న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యాక్రమంలో యుఎస్ఎఫ్అధ్యక్షు,కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి, రాజేష్, గణేష్, శేఖర్, జగన్, రాకేష్, ప్రశాంత్, శ్రీనివాస్, నరేష్, అభి తదితరులు పాల్గొన్నారు.



### ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ

# మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు...

-భక్తులకు అందుబాటులో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు.-పాలకుర్తి నలువైపులా వాహనాల పార్కింగ్ ప్రదేశాలు.-వేసవిని దృష్టిలో ఉంచుకొని శివ పార్వతుల కళ్యాణం తిలకించే భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాట్లు...-భక్తుల రాకపోకలకు ఆర్టీసీ విస్తృత సేవలు...-స్వామివారి ప్రసాదం అందించేందుకు కౌంటర్లు ఏర్పాటు-భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు







పాలకుర్తి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక): మహాశివరాత్రి పురస్కరించుకొని పాలకుర్తిలో నిర్వహించే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న మహా జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి నరసయ్య ఆర్డీవో వెంకన్న లతో కలిసి శనివారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ.... శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుద్దీకరణ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించాలన్నారు. అంగరంగ వైభవపేతంగా జరగనున్నందున కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులకు చేపట్టే ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల వారీగా అధికారులకు ఆదేశాలిచ్చారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా జరగాలని, వేసవి ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మహా జాతరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అభిషేకం, పూజా సామాగ్రి వివరాలు ఫ్లెక్సీ ల పై ముద్రించి ప్రదర్శింప చేయాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ ను ఆదేశించారు. భక్తులకు ఎక్కడా నీటి కొరత రాకుండా మిషన్ భగీరథ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో మరుగుదొడ్లు త్రాగునీటి సౌకర్యాలు వైద్య శిబిరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా పట్టణ రద్దీ పురస్కరించుకొని వాహనాలను కట్టడి చేయాలని గుట్ట పైకి అనుమతి లేదన్నారు. కళ్యాణమండపంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తులు తిలకించేలా ఘనంగా ఏర్పాట్లు చేపడతా మన్నారు. ఆరు ఎల్ఇడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. సిబ్బందికి గుర్తింపు కార్డులు అందించి విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షిస్తామన్నారు. జాతరకు వచ్చిన భక్తులు జాగరణ చేయనున్నందున దోమలను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపడతామన్నారు. ఎడ్లబండ్లపై భక్తులు తరలి రానున్నందున పశువులకు వైద్యం మందులు అందుబాటులో ఉండాలని సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రచారాల ఫ్లెక్సీలను అనుమతించబోమన్నారు. అనంతరం అధికారులు జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. తదనంతరం వేద పండితులు ఆలయ అతిథి మర్యాదలతో స్వాగతం పలికారు. అధికారులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణతో ఆశీర్వచనం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాములు, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి మోహన్ బాబు, రోడ్లు భవనాలు డివిజనల్ అధికారి అశోక్, విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాస్, మిషన్ భగీరథ డిఈ సంధ్య, ఏఈ ప్రశాంతి, సీఐ మహేందర్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి:జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి22 తెలంగాణ పత్రిక: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా 300కు పైగా గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని వారి ఇంటి వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి కృష్ణ గౌడ్ వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు హౌస్ లో మల్లేష్ చారి సీనియర్ నాయకులు జగ్గశంకర్ గౌడ్ సీతయ్య గారి కృష్ణ కుస్తీ శేఖర్ ముదిరాజ్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి

### సతీష్ జక్కుల,టాటా ఏ ఐ ఏ బ్రాంచ్ మేనేజర్.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని, మొర్రేడు బ్రిడ్జి దగ్గర, టాటా ఏఎంసి లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో ఎండాకాలం దృష్ట్యా రోడ్డు మీద పోయే ప్రయాణికులకు, మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన, ముఖ్య అతిథి, జక్కుల సతీష్ పాల్గొని మాట్లాడుతూ, భారతదేశంలో 2047 సంవత్సరం వరకు ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్న ఐ ఆర్ డి ఏ (సెంట్రల్ గవర్నమెంట్ సంస్థ) కి సపోర్ట్ గా టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ మేము సైతం అన్నట్టు సంకల్ప యాత్రను శనివారం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెడ్ క్వార్టర్లో వంద మందితో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకతను స్లొగన్స్ ఇస్తూ బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. 154 సంవత్సరాల అపార అనుభవం కలిగిన 150 రకాల వ్యాపారాలను నిర్వహిస్తున్న టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ నమ్మకమైన బ్రాండ్ అని అన్నారు. ప్రతి వ్యక్తి తాను సంపాదించిన సొమ్ములో లైఫ్ ఇన్సూరెన్స్ లో కొంత దాచుకోవాలని దాని ద్వారా కుటుంబానికి భద్రతతో పాటు భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. జీవిత బీమా ఉన్నవారు ధీమాతో ఉండవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగరేణి రిటైర్డ్ జి ఎంలు అందెల ఆనందరావు, శనగ వెంకటేశ్వర్లు,లీడర్లు డి.శివ ప్రసాద్,కనకదుర్గ, బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా ఇంచార్జ్ సంజీవన్, తుంపూరు శివ, దేవరాజు, లక్ష్మణ్, గాయత్రి, కమలరాణి, హరీష్, మనోహర్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రచారం

వేములవాడ , ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక): వేములవాడలోని వైష్ణవి, ధార్మిక మరియు వివేకానంద జూనియర్ కళాశాల పట్టభద్రులు మరియు అధ్యాపకుల తో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై మెదక్–అదిలాబాద్– కరీంనగర్–నిజామాబాద్ పట్టబద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా అభివృద్ధి పనులు జరిగాయని పట్టభద్రుల కొరకై కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన నరేందర్ రెడ్డిని ఫిబ్రవరి 27వ తేదీన జరిగే ఎలక్షన్లలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ధార్మిక డిగ్రీ కళాశాల చైర్మన్ గుండా శ్రీకాంత్, వైష్ణవి డిగ్రీ కళాశాలల డైరెక్టర్స్ ఓరగంటి విష్ణు ఆరేపల్లి శ్రీనివాస్ మరియు వివేకానంద జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని అండ్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రని మర్యాద పూర్వకంగా కలిసిన. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్లు, వనమా రాఘవ, వనమా రామకృష్ణ.



కొత్తగూడెం ఆర్ సి (తెలంగాణ పత్రిక )ఫిబ్రవరి 22. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు. వనమా వెంకటేశ్వరరావు. మరియు వారి ఇరువురు కుమారులు ఈరోజు హైదరాబాదులోని, తెలంగాణ భవన్ లో, మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు మరియు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ని మర్యాదపూర్వక కలిసి కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయాలపై చర్చించిన మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు, మరియు వారి కుమారులు శ్రీ వనమా రాఘవేందర్ , శ్రీ వనమా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో వనమా వెంట బిఆర్ఎస్వి కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు శ్రీ బత్తుల మధు చంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,22)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈరోజు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,ఆదేశాల మేరకు బోయినిపల్లి మండలంలోని కోరేం, దుంద్రపెల్లి, అనంతపల్లె, బూరుగుపల్లి,గ్రామాలలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ

కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,కి మద్దతుగా బోయినిపల్లి మండల కాంగ్రెస్ నాయకుల అందరం కలిసి పట్టభద్రుల దగ్గరికి వెళ్లి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశాంఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి. ఎక్స్ డి సి ఎం ఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్. జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుశ.రవీందర్. సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి.సుధాకర్. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు. ఏనుగుల కనకయ్య. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు రోమాల అజయ్ ఎక్స్ ఎంపీటీసీలు సంభా లక్ష్మీరాజ్యం ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల వంశీ. జాగిరి. శోభన్ జంగ సత్యం పురుషోత్తం రెడ్డి సత్యనారాయణ రెడ్డి. రాజిరెడ్డి. లక్ష్మారెడ్డి. తిరుపతి రెడ్డి. రోమాల.అజయ్. రవీందర్ రెడ్డి. పెంచాల సత్తయ్య. నారాయణ. పోలే కొమురయ్య. అనంతరెడ్డి. మునీందర్. పరిసరాం తదితరులు పాల్గొన్నారు



## విద్య నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించే నరేందర్ రెడ్డికే మా మద్దతు

### - దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేది బిజెపి పార్టీ ...- భూ కబ్జాలు చేసేది బిఆర్ఎస్ పార్టీ ....- అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించేది కాంగ్రెస్ పార్టీ .....

హుజురాబాద్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)దేశాన్ని అదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి చోద్యం చూస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని ,తెలంగాణ రాష్ట్రంలో భూకబ్జాలకు పాల్పడుతూ కోట్లాది విలువైన భూములను కబ్జా పెట్టేది బిఆర్ఎస్ పార్టీ అని ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ జన సమితి నాయకులు పట్టభద్రులకు పిలుపునిచ్చారు.శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల స్రవంతి తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జమ్మికుంట తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యతో తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలనే దృఢ సంకల్పంతో సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన నరేందర్ రెడ్డి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థిని,విద్యార్థులకు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోనే ముఖ్యమైన వైద్య విద్యలో ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణిలో నిలబెట్టడానికి



తన వంతు కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగా భావించి శ్రమించిన నరేందర్ ని ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులను సాధిస్తారని గణేష్ సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నరేందర్ రెడ్డిని శాసనమండలికి పంపించినట్లయితే పట్టభద్రుల హక్కుల పట్టభద్రులకు హామీ ఇచ్చారు.నరేందర్ రెడ్డి గెలుపు ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన మొదలైన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ ని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనను మరింత ముందుకు తీసుకుపోవాలని ఆయన పట్టపద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,యువజన సమితి జిల్లా అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్,యువజన సమితి నాయకులు పల్లెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

### భార్య కాపురానికి రావడం లేదని

# మనస్తాపంతో భర్త ఆత్మహత్య...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక): భార్య కాపురానికి రావడం లేదనే మనస్థాపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం లోకేష్వరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై జి అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లా పిప్పలగావ్ గ్రామానికి చెందిన డబ్బేకర్ బీరప్ప(42)కు నిజామాబాద్ జిల్లా భోధన్ మండలం కందూర్ (కే) గ్రామానికి చెందిన లక్ష్మి తో గత 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే గత నాలుగు నెలల క్రితం భార్య భర్తల మధ్య గొడవ జరిగటంతో కలత చెందిన భార్య లక్ష్మి తన పుట్టింటికి వెళ్ళిపోయింది. ఈ క్రమంలో శుక్రవారం బీరప్ప లోకేశ్వరం మండలం మన్మద్ గ్రామంలో ఉంటున్న తన అక్క, బావ వద్దకు వచ్చి తన భార్యను కాపురానికి తీసుకురావటం కోసం అక్క, బావతో పాటు తన స్నేహితుడు సాయినాథ్ తో కలిసి నిజామాబాద్ వెళ్లారు. అక్కడ పంచాయతీ నిర్వహించగా భార్య కాపురానికి రాను అని చెప్పటంతో తిరిగి మన్మద్ వచ్చారు. ఈ పరిణామంతో మనస్థాపం చెందిన బీరప్ప శుక్రవారం రాత్రి మన్మద్ ఎక్స్ రోడ్డు వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి సోదరి నగరిబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ తెలిపారు.

### 50 ఆకుల తునికాకు కట్టకు 6/

# సాధనకై పోరాడుదాం....

### యూనిట్ల టెండర్లు వెంటనే వేయించాలి...లిసకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి




భద్రాద్రి 22 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక ) కొత్తగూడ పార్టీ ఆఫీసులో రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను ఫిబ్రవరి 22న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సిద్దబోయిన జీవన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025. సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తుంది. 50 ఆకులతో కూడిన కట్టకు రూ. 6/ ప్రభుత్వ ధారగా నిర్వహించాలన్నారు. కొన్నిండ్లుగా పెండింగ్ లో ఉన్న బోనస్ ను ఆకు సేకరణకు ముందే ఆదివాసి పేద ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావలసిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు అవినీతి అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెటును పూర్తి చేయడంతో పాటు కూలీలకు ప్రభుత్వాన్ని కాంట్రాక్టర్లకు ఆదాయం అందుతుందన్నారు. బహుళ ఆదాయాలకు అవకాశం ఉన్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ కోరుతుంది. తెలంగాణ రాష్ట్రంలో 6 లక్షల మంది ఆదివాసులు గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణ పై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు ఉన్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితులలో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలి రేట్లు ఉల్టా, పల్టా రేట్లు కల్లేదారుల జీతాలు, లోడింగ్, అన్ లోడింగ్, వంటి అన్ని రకాల పనులకు , స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని శ్రమకు తగ్గట్టుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో....సిపిఐ(యంయల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు, కార్యకర్తలు కామ్రేడ్స్ ,దొంతోజు ఉపేందర్, జిట్టబోయిన రామచంద్రు గోగల రాంబాబు. గుండె శ్రీను. భూక్య శంకర్ వల్లభ సాంబరాజు మధ్యల రమేష్ లెంకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా నాయకుడు ఆజ్ఞాపిస్తే సీతక్క ఎక్కడ పోటీ చేస్తే నేను అక్కడ పోటీ చేస్తా - మాజీ ఎమ్మెల్యే రేగా




పినపాక,, పిబ్రవరి 23(తెలంగాణ పత్రిక)మా నాయకుడు కేసీఆర్ ఆజ్ఞాపిస్తే సీతక్క ఎక్కడ పోటీ చేస్తే నేను అక్కడ పోటీ చేస్తాను అని సంచల వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు, శనివారం ఆయన మణుగూరు తెలంగాణ భవన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామెంట్స్ చేశారు . స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇంటిముందు సెంట్రింగ్ లైటింగ్ 11 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయిన అమలు చేయలేని అసమర్ధుడు. మొద్దు నిద్రలో ఉ న్నాడు అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన పథకాలలో ఏది సరిగా అమలు కాలేదని మహిళల ఓటు బ్యాంకు కోసం పెట్టిన ఫ్రీ బస్సు, 200 యూనిట్ కరెంటుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు, కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారంతో చెప్పిన మాటలు అబద్ధమని నేటికీ అందించలేదని ఆయన ఆరోపించారు, పథకాలను అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఆందోళన చేపడతావని అన్నారు, ఇప్పటికైనా నా నాయకుడు ఆజ్ఞాపిస్తే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిలబడిన స్థానంలో పోటీ చేస్తాను నేను సిద్ధమైన రేగా కాంతారావు అన్నారు ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పోషం నరసింహారావు, కుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సకాలంలో రైతులకు నీటిని అందియ్యిచాలని చరవాణిలో ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని.....!



పాలకుర్తి,ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):జనగామ జిల్లాఇరిగేషన్ శాఖ ఉన్నాతధికారు లతో చరవాణిలో మాట్లాడి సాగు నీరు సరఫరా చేసే విధానాలను అడిగి తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి.నీటి కొరత కారణంగా పంటల పరిస్థితి దృష్ట్యా,నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని,రైతులకు సాగునీరు అందించడం ముఖ్యమైన పని అని,ఇది వారి జీవనోపాధి కోసం అవసరమని,వారి మాటల్లో ఇది ఒక విస్తృత సమస్య కావడంతో అధికారులు ప్రతిభతో,చిత్తశుద్ధితో వ్యవహరించాలని,రైతుల కోసం మనం అండగా నిలవాలని,నీరు అందరికీ సమానంగా,క్రమంగా సమయానుకూలంగా చేరవలసిన అవసరం బాధ్యతని,రైతులకు ఎదురయ్యే అనేక కష్టాలను తగ్గించడానికి,వారి పంటలను సంరక్షించడానికి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదం చేయగలవని వారు ఆశించారు.

# మాదిగ హక్కుల దండోరా పోస్టర్ ఆవిష్కరణ.



హుజురాబాద్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)ఈనెల 27, 28న నాగార్జునసాగర్ లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్ హెచ్ డి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ మాదిగ, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పాత మార్కెట్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య అయినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటాలు చేయడమే సరైన మార్గమని భావించి 30 ఏళ్ల క్రితమే మాదిగ జాతి అస్తిత్వం హక్కుల కోసం దండోరా ఉద్యమాలు చురకైన నాయకత్వం పోషించడం జరిగింది. తద అనంతరం అంశాలపరమైన భేదాభిప్రాయాల కారణంగా నూతన జెండా అజెండాలతో నిర్మాణాత్మక లక్ష్యాలతో 2021 సంవత్సరంలో ఫిబ్రవరి 27న మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని స్థాపించుకున్నాం. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తూ ఉన్నాం అని అన్నారు. వెనుకబాటుతనం జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 11% రిజర్వేషన్ కల్పించాలి, హైదరాబాదులో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్ మరియు భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితుల్లో ఎక్కువ శాతం జనాభా ఉ న్న మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి అని పలు డిమాండ్లు లేవనెత్తారు. వీరికి జమ్మికుంట మినీ లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తి కారుల సంక్షేమ సంఘం వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, అంజి స్వామి దాసు, మోతే స్వామి, ఇమ్మడి రాజు, కొమురయ్య, శ్రీనివాస్, లింగయ్య, పి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుక. పుస్తే మెట్టెలు అందజేసిన తోకల మురళీకృష్ణ



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో నివసిస్తున్న ఆలేటి జంగయ్య, యాదమ్మ దంపతుల కుమార్తె లలిత వివాహం సందర్భంగా, ఆమెకు పుస్తె మెట్టెలను అందించి మానవత్వాన్ని చాటుకున్న వార్డు మాజీ కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, ఆమె కుమారుడు తోకల మురళీకృష్ణకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి అండగా నిలిచి, తమ కూతురు పెళ్లికి సహాయంగా ముందుకు వచ్చిన మురళీకృష్ణపై ఆలేటి జంగయ్య, యాదమ్మ దంపతులు ప్రశంసల వర్షం కురిపించారు. "మా కూతురి వివాహానికి అవసరమైన పుస్తె మెట్టెలను అందించి, మురళీకృష్ణ అండగా నిలిచారు. ఈ సహాయం మా కుటుంబానికి మరువలేని ఋణంగా మిగిలిపోతుంది" అని వారు ఉద్వేగంతో తెలిపారు. ఈ సందర్భంగా తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ, "పేద కుటుంబాలకు సహాయం చేయడం నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను. లలిత వివాహానికి మేము చేసిన చిన్న సహాయం, వారి జీవితంలో చిరస్మరణీయ క్షణంగా మారిందని తెలుసుకోవడం నాకు ఎంతో సంతృప్తిని కలిగించింది" అన్నారు. మురళీకృష్ణ కుటుంబం చేపడుతున్న సామాజిక సేవలను ప్రశంసిస్తూ స్థానికులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదం చేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ సహాయంతో మురళీకృష్ణ తన సేవా హృదయాన్ని చాటుకున్నారని, యువత ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు.

# మైనారిటీ గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం



తుంగతుర్తి నియోజక వర్గ : ప్రతినిధి : షేక్ జానీ తెలంగాణ పత్రిక : ఫ్రిబ్రవరి 22.తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల నందు శనివారం రోజున 2024-25 పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం శ్రమించి మంచి ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని తల్లిదండ్రుల కోరికలను ఆశయాలను నెరవేర్చాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. వీడ్కోలు పార్టీ సందర్భంగా ముఖ్య అతిథులుగా పూర్వ ఉపాధ్యాయులు షేక్ జానీ మరియు భూక్యా రమేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు. అనంతరం విద్యార్థులు డాన్సు మరియు పాటలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ హబీబు, కాలేజ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్కూల్ స్టాఫ్ భాస్కర్, ఉమేష్, జనార్ధన్, లక్ష్మణ్, వీరభద్ర, భాస్కర్, వెంకన్న, సిరాజున్నిసా, జబీన్ సుల్తానా , అశ్రత్ భాను,పి ఈ టీ మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య.. కొడుకు చనిపోయిన 3 రోజులకే తండ్రి ఆత్మహత్య.

నర్సంపేట ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక) :కొడుకు చనిపోయిన మనస్థాపనతో తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు ఈ సంఘటన దుగ్గొండి మండలంలోని స్వామిరావుపల్లె గ్రామంలో చోటు చేసుకున్నది. దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం స్వామిరావుపల్లె గ్రామానికి చెందిన కూచన రవి (40) గత ఆరు సంవత్సరాల క్రితం తన కూతురు శిరీష విద్యుత్ షాక్ తో మృత్యువాత పడింది. అలాగే తన భార్య రాజ్యలక్ష్మి గత కొన్ని సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చి మనసానికే పరిమితమైంది. తన కుమారుడు సాయికుమార్ ఈనెల 16న ములుగు జిల్లాలో ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ ఈనెల 19న ఎంజీఎం లో మృతి చెందాడు. మృతునికి ఎవరు లేరని మనస్థాపానికి గురై తన కుమారుడు చనిపోయిన మూడో రోజు ఈనెల 21న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మరణించాడు. మృతుని సోదరుడు కుమారస్వామి ఫిర్యాదు మేరకు పంచనామా చేసి పోస్టుమార్టం అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# బీ ఎస్ పీ పార్టీలో 15 కుటుంబాలు చేరిక

## బహుజన రాజ్యస్థాపణకై ఎస్ సీ ఎస్ టీ బీసీలు ఐక్యమవ్వాలి



చర్ల ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)చర్ల మండల పరిధిలో గల నాయకుల కాలనీ గ్రామానికి చెందిన 15 కుటుంబాలు బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో శనివారం పార్టీలోకి చేరారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఇంఛార్జి తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి వారిని సగర్వంగా పార్టీలోకి ఆహ్వానించారు. శివకుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలోకి నాయకుల కాలనీ గ్రామస్తులు రావడం ఎంతో శుభ పరిణామమని, అంబేద్కర్ మిషన రీలో ఈ గ్రామస్తుల చైతన్యానికి నిదర్శనమని, నిరంతరం ఈ కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. బహుజన రాజ్యాధికారానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు ఐక్యమవ్వాలని బహుజన సమాజ్ పార్టీ చేసే ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి నక్క సాంబయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా తమ విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 22:- శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించబోవు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫారములతో నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 46 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, వీల్ చైర్లు, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల రోజు ముందు, ఉదయమే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని తీసుకొని, తమకు ఇచ్చిన సామాగ్రిని ఒకటికి రెండుసార్లు సరి చేసుకోవాలి అన్నారు. తమకు అందజేసిన ఎన్నికల పేపర్ సామాగ్రిలో ముద్రణ లోపం ఉన్నా, చిరిగిపోయిట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.

ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫారాలలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ సమావేశంలో మాస్టర్ ట్రెయినర్లు రవి, లింబాద్రి లు, ఎన్నికల విధుల్లో పాల్గొనబోవు అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను లక్ష్యాలను పూర్తి చేయా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22నగరవ్యాప్తంగా పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిల లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా బృందాలకు ఇచ్చిన టార్గెట్లను త్వరగా పూర్తి చేయాలని, సకాలంలో విధులకు హాజరుకావాలని సూచించారు.

## పోగొట్టుకున్న సెల్ఫోన్ల అప్పగింత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్లు పోగొట్టుకున్న పలువురికి తిరిగి అప్పగించినట్లు ఎహెచ్వో రఘుపతి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 18 ఫోన్లు రికవరీ చేశామని, శనివారం వాటిని బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో రాయితీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22హైదరాబాద్ నుంచి విజయవాడ మార్గంలో నడిచే ఆర్టీసీ రాజధాని బస్సుల్లో రాయితీ కల్పిస్తున్నట్లు నిజామాబాద్ 2వ డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. బేసిక్ ఛార్జీపై 8 శాతం, లహరి నాన్ ఏసీ స్లీపర్ కం సీట్ బస్సులో బెర్త్ కోసం బేసిక్ ఛార్జీపై 4 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. లహరి నాన్ఏసీ సూపర్ లగ్జరీ బస్సుల్లో 10 శాతం రాయితీ ఉంటుందని పేర్కొన్నారు. కావున ప్రయాణికులు సద్వినియోగం చేసుకావాలని సూచించారు.

## గుడి ప్రారంభోత్సవానికి ఎంపీ కి ఆహ్వానం



గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మునిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ పోచమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవానికి రావలసిందిగా శనివారం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుని ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తలారి రాజు, రొట్టెల శ్రీను, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తొండ సహకార సంఘంలో అవినీతి జరగలేదు. మాజీ చైర్మన్ అశోక్ పటేల్ వెల్లడి.

నిజామాబాద్ జిల్లా కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22. కోటగిరి మండలంలోని ఎత్తొండ సహకార సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని మాజీ చైర్మన్ అశోక్ పటేల్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. మాజీ చైర్మన్ సోమశేఖర రావు కాలంలో అవినీతి జరిగిందని అగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తప్పులు కప్పిపుచ్చుకోవటానికి కావాలని సంఘ సభ్యులకు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని నంబర్ వన్ గా నిలిచిన ప్రాథమిక సహకార సంఘం నేడు అవినీతిలో కూరుకు పోవటానికి కారణం మాజీ చైర్మనే అన్నారు. 2012 నుండి 2018 వరకు సంఘంలో 1,16, 53,250 కోట్ల నష్టం లో ఉండగా 2018 ఆడిట్ రిపోర్ట్ ప్రకారం సంఘంలోని బ్యాంకులకు కంపెనీలకు 7,31,91,0 3 8 కోట్ల బాకీ పడినట్టు ఆయన పాత్రికేయులకు తెలిపారు. అప్పటికే 8 కోట్ల రూపాయలు నష్టం లోనే ఉందని అన్నారు. సోమశేఖర రావు పిరియడ్లో అవినీతి జరగకుంటే 51 స్టే ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు ఆయన ఆయాంలో తప్పులు కప్పించుకోవటానికి మా సంఘ సభ్యులకు బురద చల్లుతున్నారని మండి పడ్డారు. ఈ పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నవారు డైరెక్టర్లు గంగాధర్ లింగయ్య పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# మందమర్రిలో కరాటే పోటీలు

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణంలోని సిఐఎస్ఎఫ్ బ్యారెక్స్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు శనివారం రోజు ప్రారంభం కావడం జరిగింది. ఈ మొదటి రోజు పోటీలకు ధారా రవి సాగర్ దంపతులు మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అసోసియేషన్ కోశాధికారి కనపర్తి రమేష్ గార్లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. మొదటిరోజు పోటీలకు వివిధ జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలను ఉద్దేశిస్తూ రవి సాగర్మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఎదుగుదలకు క్రీడలు ముఖ్యమని ప్రతి ఒక తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహించాలని అది వాళ్లకు శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని ఇస్తుందని చేయడం జరిగింది.పోటీల నిర్వాహకులు రంగు శ్రీనివాస్ మరియు మరియు భారతీయ మజూర్ సంఘం ఏరియా ఉపాధ్యక్షులు దొనిగిన రమేష్ గౌడ్ అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్



అసోసియేషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి. ఇతర మాస్టర్లు హరికృష్ణ కాత్రేవుల శ్రీనివాస్. భూమయ్య. జితేందర్. కొండల సదానందం. కర్ర వెంకటేష్ . జితేందర్. ప్రసాద్. శేఖర్. రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీతో బిఆర్ఎస్ చీకటి ఒప్పందం

### - పట్టభద్రులందరి చూపు కాంగ్రెస్ వైపే- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భారీ మెజార్టీ తో గెలుపు కాయం- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా సిద్దిపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్నటువంటి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి చిన్నకోడూరు మండల నుండి కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్నకోడూరు పట్టభద్రుల కోర్డినేటర్లుగా నియమించినటువంటి కౌన్సిలర్ సాకి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబోద్దీన్ తో కలిసి పెద్దఎత్తున మండలం నుండి పట్టభద్రులు తరలివెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉద్యమాల గడ్డ ఉద్యమాల నుండి వచ్చిన పార్టీ అని గొప్పలు చెప్పుకునే ఈ బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి దొరకని పరిస్థితి ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించరు గత 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబం దోచుకొని దాచుకున్నదానిని ఇప్పుడు అధికారంలో వున్నా కాంగ్రెస్ ప్రభుత్వంఎక్కడ కక్కించి ఊసలు లెక్కపెట్టింస్తుందో అని కేంద్రం లో వున్నా బీజేపీ పార్టీ తో కేసుల మాపి కోసం చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని అందుకే అభ్యర్థిని పెట్టకుండా... బీజేపీ పార్టీ కి సపోర్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీతోనే యువతకు ఉద్యోగఅవకాశలు లభిస్తాయి అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరీ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో



గెలిపించాలని అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్దులై పనిచేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుతా ప్రశాంత్, యూత్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్,నాయకులు పుచ్చకాయల వెంకట్ రెడ్డి, నక్క రాజు, బర్ల స్వామి, నముండ్ల వినోద్,సిద్ధుల కుమార్ స్వామి,మాసం శేషు,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పై సిబ్బందికి అవగాహన

### - పని ప్రదేశంలో మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలి- ఇతరుల పట్ల గౌరవం అనేది మొదటగా మన నుండి ప్రారంభంకావాలి- 3-నెలల వృత్తి నైపుణ్యత శిక్షణను పూర్తి చేసుకున్న కొత్త కానిస్టేబుల్స్ కు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సదాశివపేట, ఫిబ్రవరి 22, తెలంగాణ పత్రిక:గీతం ఇంజినీరింగ్ కాళాశాల, రుద్రారం నందు ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, వర్క్ ప్లేస్ నందు మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపుల గురించి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం సిబ్బందికి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వర్క్ ప్లేస్ నందు మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అన్నారు. నూతన చట్టాల ప్రకారం మహిళల పై జరుగుతున్న నేరాలకు కఠిన శిక్షలు ఉన్నాయని గుర్తుచేశారు. అదే విధంగా పోలీసు స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరితోనూ మర్యాదగా మాట్లాడాలని పోలీసు శాఖకు మంచి పేరు రావాలంటే గ్రౌండ్ లెవెల్ లో ప్రజలకు దగ్గరగా ఉండే సిబ్బంది ప్రవర్తన మీదనే ఆదారపడి ఉంటుందని ఎస్పీ అన్నారు. ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ గురించి మాట్లాడుతూ మొదటి నుండే ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ నందు ఒక సిస్టమేటిక్ గా, క్రమ బద్ధమైన ప్లాన్ ను కలిగి ఉండాలని, ఏది అవసరం, ఏది అత్యవసరం అనేది గుర్తెరిగి డబ్బులు ఖర్చు చేయాలని అన్నారు. అనవసరంగా అత్యాశకు పోయి డబ్బులు రెట్టింపు అవుతాయని, ఇతర సామాజిక మాద్యామలలో వచ్చే అసత్యపు మాటలను నమ్మి మోసపోరాదని అన్నారు. అనవసర లోన్ యాప్ ల జోలికి వెళ్లరాదని, మన అవసారాన్ని బట్టి ముందుకు వెళ్లాలని అన్నారు అనంతరం ఫైనాన్షియల్ మేనేజ్మెంట్




సలహాదారు రూప్ కుమార్ (సిఏ) మాట్లాడుతూ ఎలాంటి ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ చేయడం వలన లాభాలు పొందవచ్చని, ఇన్ కం టాక్స్ రిటర్న్ ఏవిధంగా ఫైల్ చేయాలి, అనే మెలకువలతోపాటు సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, డియస్పిలు రవీందర్ రెడ్డి, సత్యయ్యగౌడ్, రామ్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు, ఎస్బీ ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీర్బి ఇన్స్పెక్టర్స్ రమేశ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



బోయినపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,22) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామం ఫిబ్రవరి 9వ తేది నాడు కొండగట్టు సమీపంలో గల వ్యవసాయ బావిలో పడి వెంగల సంపత్ (45) వికలాంగుడు గొర్లను మెపుతూ ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించాడు, మృతునికి భార్య ముగ్గురు పిల్లలు అనాథలైనారు, కావున బోయినిపల్లి మండలంలోని కొందరు దాతలు స్పందించి విరాళాలు సేకరించి ఈరోజు వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజర్ల కిరణ్ గౌడ్, పులి హన్మండ్లు గౌడ్, డబ్బు వెంకట్ రెడ్డి, సంబు మహేష్, బుర్ర ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 22:- ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పాత్రికేయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. రేపటి నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఓటరు ఓటు వినియోగం పై అవగాహన పెంపొందించడానికి ఆర్డిఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పౌరసరఫరాల శాఖ పై కలెక్టర్ మట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై యాప్ ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు.

# ఆదరణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ తిరిగి కోలుకునే అవకాశం ఉందా?

### కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ ఉండడం వల్లనే ఇలా జరుగుతుందా! ఓటర్ల విశ్వాసం - కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ తిరిగి నిలదొక్కుకోగలదా? పునరుద్ధరణ లేకుంటే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమిటి?

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో దేశవ్యాప్తంగా ప్రజాదరణ కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ కేవలం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదరణతో అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆదరణ కోల్పోవడం, హామీలను నెరవేర్చడంలో విఫలమవడం వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పలు హామీలను ప్రకటించింది. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనవి: - లిరైతు రుణమాఫీలి: రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీని పూర్తిగా అమలు చేయడంలో విఫలమైంది.

- లినిరుద్యోగ భృతిలి: నెలకు 3,500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఈ హామీని కూడా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది.
- లిప్రతి మహిళకు నెలకు 2,500 రూపాయల ఆర్థిక సహాయంలి
- లిగ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకు అందించడంలి
- లిఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంలి
- లిరైతు భరోసాలి: రైతులకు ఎకరాకు 15,000, రైతు కూలీలకు 12,000 ఆర్థిక సహాయం
- లిధాన్యం క్వింటాలుకు 500 రూపాయల బోనస్లి
- లిగృహ జ్యోతిలి: 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- లిఇందిరమ్మ ఇండ్లులి: ఇంటి నిర్మాణానికి 5 లక్షల సాయం
- లివృద్ధులకు పెన్షన్లి: నెలకు 4,000 రూపాయల పెన్షన్

అయితే, ఈ హామీలను డిసెంబర్ 9, 2023 నాటికి నెరవేర్చుతామని ప్రకటించినప్పటికీ, కొన్ని మాత్రమే అమలుకు వచ్చాయి. మిగిలిన హామీల అమలులో జాప్యం జరుగుతోంది. దీంతో, బీఆర్ఎస్ పార్టీ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, వాటి అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక, కాంగ్రెస్ పార్టీ నేతలు తమ హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. అయితే, హామీల అమలులో జాప్యం కారణంగా, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం తగ్గుతోంది. ప్రజలు, ముఖ్యంగా రైతులు, మహిళలు, వృద్ధులు తమకు వాగ్దానం చేసిన ప్రయోజనాలు అందకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆదరణ కోల్పోవడానికి ప్రధాన కారణాలుగా అనిపిస్తున్నాయి. మరోవైపు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనను రాష్ట్రానికి శాపంగా అభివర్ణిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉ ందని ప్రకటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమవడం, ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోంది. ఈ పరిస్థితులు, రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఈ కారణం చేతనే ప్రజలు కాంగ్రెస్






పార్టీపై విశ్వాసం కోల్పోయారు. ప్రజల ఆదరణ కాంగ్రెస్ పార్టీకి తగ్గడానికి ప్రధాన కారణం. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని గమనించి వెంటనే ఇచ్చిన హామీలను అమలుపరిచి మాట నిలబెట్టుకుంటే మాత్రమే ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే అవకాశం ఉంది. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ముందుగా ఈ పథకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి. లేనిచో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రావు. ఇకనైనా పార్టీ పున్న సమీక్ష చేసుకొని ప్రజా అవసరాల దృష్ట్యా పనిచేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**వ్యాసకర్త**
**వి.జానకి రాములు గౌడ్**

# పల్లె దవాఖానాల్లో వైద్య సేవలు కరువు..?






- నాడు దుగ్గొండి ఆరోగ్య కేంద్రంలో
- నేడు బాంజీపేట లిలక్నపల్లి ఆరోగ్య కేంద్రంలో..!
- రేపు ఇంకా ఏఏ ఆరోగ్య కేంద్రాలలో బట్టబయలు అవుతాయో - ప్రజలు-రోగులు ఆరోపణ...
- ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసిన పట్టింపే కరువు..?
- వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్న జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ మాటలను బేఖాతర్ చేస్తున్న పల్లె వైద్యాధికారులు,సిబ్బంది..?
- పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యమా..? లేక లోపాయి కారి ఒప్పందమా..?
- పలుమార్లు చరవాని ద్వారా సంప్రదించిన స్పందన లేని డిప్యూటీ డిఎం&హెచ్ఓ,జిల్లా వైద్యాధికారి..!
- అసలు ఎంజరుగుతుంది..? దీని వెనుకున్న మతలాబ్ ఏంటి..?

## సమయపాలన పాటించని వైద్యులు..? అదే దారిలో వైద్య సిబ్బంది..?




ఆరోగ్య కేంద్రాలలో బట్టబయలు అవుతాయో అని ప్రజలు,రోగులు ఆరోపిస్తున్నారు.

**వరంగల్ జిల్లా ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పల్లె దవాఖానాల్లో వైద్య సేవలు కరువవుతున్నాయి.నాడు దుగ్గొండి ఆరోగ్య కేంద్రంలో నేడు బాంజీపేట లక్నెపల్లి ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవల పట్ల వైద్యాధికారులు ఉండకపోవడం అలాగే రేపు ఇంకా ఏ ఏ ఏ నర్సంపేట,దుగ్గొండి మండలాలల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ పల్లె దవఖానల తీరు చూస్తే దయనీయంగా మారిన పరిస్థితులు నెలకొన్నాయి.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ పల్లె దవాఖానలు వైద్య సిబ్బంది పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యం వల్ల సమయపాలన పాటించకుండా తమకు ఇష్టం వచ్చిన రీతిలో సమయానికి హాజరవ్వకుండ సేవలందించడంలో విఫలమవుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు మండల పరిధిలోని నాడు దుగ్గొండి మండల కేంద్రంలో నేడు నర్సంపేట మండలం బాంజీపేట లక్నపల్లి రేపు ఇంకెదో అన్న సందంగా మారిన పల్లె దావఖానాల తీరు ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్యూటీ కి దుమ్మా హాజరు పట్టికలో సంతకాలు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసిన పట్టింపే కరువైంది. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్న జిల్లా కలెక్టర్ వారి మాటలను బేకతర్ చేస్తున్న పల్లె వైద్యాధికారులు అదే దారిలో వైద్య సిబ్బంది . పలుమార్లు చరవాణి ద్వారా సంప్రదించిన స్పందన లేని డిప్యూటీ డిఎంహెచ్వో జిల్లా వైద్యాధికారి. అసలు ఏం జరుగుతుంది దీని వెనుకున్న మత లాభ్ ఏంటి.పల్లె దవఖానలో వైద్యాధికారుల తో పాటు సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వర్తించాలి కానీ నేడు ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కుతూ నియమా వాళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని అధికారులపై రోగులు ప్రజలు వారి భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు ఎప్పుడు చూసినా తలుపులకు తాళాలు వేసి ఉంటాయని ఒకవేళ తలుపులు తీసి ఉన్న డాక్టర్ కానరాడని ప్రజలు ఆరోపిస్తున్నారు దుగ్గొండి మండల కేంద్రంలో అలాగే నర్సంపేట మండలం బాంజిపేట లక్నపల్లి లో ఉన్న అన్ని గ్రామాలు వ్యవసాయ ఆధారిత కుటుంబాలు రోజువారి కూలీలు వీరు అనారోగ్యం పాలైతే ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పరిస్థితి వైద్య సిబ్బంది సమయం పాటించకపోవడం రోగులు ఆసుపత్రికి వెళ్లిన సందర్భాలలో వైద్యుడు కానరాకపోవడం వైద్యుడు లేని విషయంపై సిబ్బందిని వివరణ కోరగా సిబ్బంది ఇచ్చే వివరణలో డాక్టర్ ఇచ్చే వివరణ వ్యత్యాసం పలు విధాలుగా ఉంటుంది ఇదే విషయంపై నర్సంపేట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓను చరవాణి ద్వారా సంప్రదించగా స్వీకరించకపోవడం అసలు పల్లె దవఖానలో పనిచేసే డాక్టర్లకి సదరు డిప్యూటీ డిఎం ఎండిచో ఓకి మధ్యలో ఏమైనా రహస్య ఒప్పందాలు ఉన్నాయని అనుమానాలకు తావు లేకుండా పోలేదు దీనిపై సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి ప్రైవేట్ దవాఖానాలకు దీటుగా ప్రభుత్వం వైద్యరంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చి ప్రజలకు ప్రభుత్వం తరఫున వైద్య సేవలను చేరువ చేసేందుకు నానాతంటాలు పడుతూ ఉంటే ఇప్పటికి ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో విశ్వాసం లేకుండా పోగా ఆ ఆలోచనలు తొలగించే దిశగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల సేవలు అందించి ప్రజల ఆధార అభిమానాలు చురగొనాలని ప్రత్యేక శ్రద్ధ వహించి నాడు ప్రజల కొరకు కొన్ని లక్షలలో నేడు కొన్ని వేల కోట్లల్లో ఖర్చు చేసి ప్రభుత్వ దవాఖానలో ప్రజలకు మంచి వైద్యం అందించాలని సదుద్దేశంతో చేస్తున్న ప్రయత్నాలకు కొందరు ప్రభుత్వ వైద్యులు అడంకిగా మారారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు పొంతనలేని సమాధానాలు చెబుతూ పల్లె దవాఖానాలను వదిలేసి వారి విధి నిర్వహణ సమయాన్ని సొంత పనులకి వాడుకోవడం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

# మట్టి పూలును మోసం చేస్తున్న ట్రేడర్స్..?




- ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులను దోసుకుంటున్న బడాబాబులు ! - ప్రభుత్వ నిషేధించిన ఎరువులు సైతం విక్రయాలు
- ఎన్ని ఎరువులు అయినా నో బిల్లు అంటూ దీమా వ్యక్తం ! - ఆఫీసులకే పరిమితమైన అగ్రికల్చర్ అధికారులు
- మీడియా మిత్రులు సమాచారం ఇచ్చిన ఫలితం శూన్యమే ! - ముందుగా సమాచారం తరువాత తూతు మంత్రంగా తనిఖీ
- ఎరువుల దుకాణాలపై తనిఖీలు నిల్ ? - ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం లో అధికారుల వింతపోకడి..?



**అశ్వరావుపేట ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి మండల పరిధిలోని కొందరు బడా బాబులు అమాయక గిరిజనుల మాటున అక్రమంగా ఫెస్టిసైడ్స్ (ట్రెండర్స్) ఎరువుల దుకాణాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇటువంటి దుకాణాలను తనిఖీలు చేయవలసిన అధికార యంత్రాంగం కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితం కావడంతో కొందరు బడా బాబులు మాత్రం రైతులకు ఎరువులకు సంబంధించిన సమాచార బోర్డు సైతం ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చే పరిస్థితి లేకుండా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇటువంటి దానికి ప్రభుత్వ అధికారులు పూర్తి అండదండలో ఉన్నాయని ఆయా మండలంలోని భారీ స్థాయిలో విమర్శలను కొనసాగుతున్నాయి. ఎరువుల కావలసిన గిరిజన రైతులు తమ దుకాణాకు చేరుకోవటంతో నోటి మాటతోనే వాటి ధరలను చెప్పటంతో చేసేదేమీ లేక చెప్పిన ధరకే విక్రాయాలను చేసుకోవడం దినచర్యగా మారింది. ఇటువంటి సందర్భంలో విక్రయదారుడు కి బిల్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది.

**ఏజెన్సీల్లో వ్యాపారమంతా నోటు మాటతోనే !**

ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం లో చేస్తున్న ఎరువుల దుకాణ యాజమాన్యం వింత అంతా కాదు ! ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వినియోగదారులకు బిల్లు ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఉన్నప్పటికీ ఎరువుల దుకాణదారులు మాత్రం ఏజెన్సీ గ్రామాలలో బిల్లు పుస్తకాలను అనుసరించే పద్ధతిని పట్టించుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే ఎరువుల ప్యాకింగ్ పై ఎమ్మార్పీ రేట్లు నిర్ణయించి కంపెనీ ముందుగానే ఏజెన్సీల ద్వారా షాపులకు విక్రయాలు జరిపిస్తుంటారు. ఇటువంటి సందర్భంలో అనేక రకాల మందులను తక్కువ ధరలకే షాపుల యాజమాన్యానికి అందిస్తుంటారు ఇదంతా ఒక లెక్క అయితే మరో కోణంలో ప్రభుత్వం జీఎస్టీ, రవాణాచార్జి ,హమాలి ఖర్చులు, ఇతర ఇతర పన్నులు వేసి అధిక మొత్తంలో ఏజెన్సీ ప్రాంతాలలో అమాయక గిరిజనులకు అంటగట్టి జలగల్లా పీడిస్తూ దళారు వ్యవస్థ గిరిజనులను పీకు తింటున్నారు.

**నిద్ర వ్యవస్థలో అధికార యంత్రాంగం**

ఏజెన్సీ ప్రాంతాల్లో వ్యాపారాలు కొనసాగించాలంటే ప్రభుత్వం నిబంధనలకు విరోధంగా సాగిస్తుంటారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 యాక్ట్ ప్రకారం గిరిజనులు మాత్రమే వ్యాపారాల అభివృద్ధి దిశగా అడుగు లు వేయాలి.! కానీ కొందరు బడా బాబులు మాత్రం ఏజెన్సీ గ్రామాలలో డిగ్రీ వరకు చదువుకున్న అమాయక గిరిజనలు యువకులను ధనం ఆశ కల్పించి వారి పేరు నా షాపులకు సంబంధించిన లైసెన్సులను పెట్టించి వాటి మాటున వ్యాపారాలు వీరు కొనసాగిస్తుంటారు.

ఇటువంటి వాటిపై ప్రభుత్వ అధికారులు అయినా (అగ్రికల్చర్) వ్యవసాయ శాఖ స్పందించాల్సి ఉంటుంది. కానీ బడా బాబులు ఇస్తున్న మామూళ్లకు బానిసై షాపులపై తనిఖీలు గాని, దాడులు గాని నిర్వహించే పరిస్థితులు మచ్చుకైనా కనపడే పరిస్థితి ఉండదు. నిజానికి ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్న వ్యాపారస్తులు వద్ద నుండి ప్రతి నెల నెల కానుకలు తీసుకోవటమే ప్రధానం. నిజానికి ఫెర్టిలైజర్స్ షాపులను నడిపే సందర్భంలో ప్రతి నెలలో షాపు యాజమా న్యం ఉంచవలసిన నిబంధనలను గాని జాగ్రత్తలు మరియు క్రైమ్ విక్రయాలు వంటి వాటిపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సిందే.! అంతే కాకుండా షాపుల్లో నిల్వలు సైతం నోటీస్ బోర్డు లో పొందుపరిచి ప్రజలకు కనిపించే విధంగా బహిర్గమైన ప్రదేశంలో అందుబాటులోబోర్డులను ఏర్పాట్లు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలి ! అంతే కాకుండా కాలం చెల్లిన మందులను వినియోగించడం చట్టపరమైన నేరం వీటిని నిర్వీర్యం చేస్తే సందర్భంలో తగు జాగ్రత్తలను పాటించే విధంగా షాపుల యాజమాన్యానికి సూచనలు సలహాలు సైతం ఇచ్చే బాధ్యత ప్రభుత్వ వ్యవసాయ అధికారులతో అంతేకాకుండా అన్ని సక్రమంగా ఉన్నాయా ! రికార్డులను పై స్థాయి అధికారులకు చేరవేసే విధంగా అధికారులు విధులు నిర్వహించాలి !

కానీ ఏజెన్సీ ప్రాంతాల ఉన్నషాపుల వైపు ఏ ఒక్క అధికారి సైతం తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించని అధికారులు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమై ఇటువంటి వాటిపై చర్యలు సైతం పట్టించుకునే పరిస్థితి లేదంటూ యావత్తు ప్రజానీకం కోడైకొస్తున్నారు.

**ఎరువుల మాటున వ్యవసాయ మార్కెటింగ్ కొనుగోలు**

ఏజెన్సీ గ్రామాలలో బడాబాబులు చేస్తున్న వ్యాపారం మాటున వ్యవసాయానికి సంబంధించిన దాన్యం, పత్తి, వేరుశనగ, జీడి మామిడి. వంటి ఇతర ఇతర వస్తువులను అక్రమంగా విక్రయాలు జరిపిస్తుంటారు. ఇటువంటి వాటికి ఎటువంటి లైసెన్సులు లేకుండానే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అమాయక గిరిజనుల వద్ద తక్కువ ధరలకు విక్రయాలు జరిపి అధిక రేట్లలో అమ్మి సొమ్ము చేసుకుంటారు. ఇటువంటి సందర్భంలో వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు సైతం అందిస్తామని నమ్మపలికి నాసిరకం కలిగిన ఎరువులు అంటగట్టి వారు వద్ద నుండి అధిక మొత్తంలో వడ్డీలు రూపంలో కొల్లగొడుతుంటారు. ఇటువంటి వాటిపై ఏ ప్రభుత్వ అధికారులుసైతం పట్టించుకునే పరిస్థితి కనిపించవు. తనిఖీలు చేయవలసిన యంత్రాంగం వారు ఇచ్చే ముడుపులకు దాసోహమై షాపుల వైపు గాని లైసెన్సులు వైపు తొంగి చూసే పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఇటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలంటూ ఆదివాసుల హక్కుల పోరాట సమితి నాయకులు సైతం ప్రభుత్వం ని డిమాండ్ చేస్తున్నారు.

# తాగుబోతు భర్తలతో పడలేక..

## ఒకరినొకరు పెళ్లి చేసుకున్న మహిళలు..

### ఇన్ స్టాలో పరిచయం.. ఇద్దరిదీ ఒకే సమస్య కావడంతో దగ్గరయ్యామని వెల్లడి



గోరఖ్‌పూర్ భర్త నిత్యం తాగి వచ్చి తిడుతూ కొడుతుండడంతో విసిగిపోయిందో మహిళ.. తనలాంటి బాధితురాలు ఇన్ స్టాగ్రామ్ లో పరిచయం కావడంతో స్నేహం పెంచుకుంది. భర్తల ఆగడాలను ఇక భరించలేక ఇద్దరూ ఇంట్లోంచి వెళ్లిపోయి ఒకరినొకరు పెళ్లి చేసుకున్నారు.

ఉత్తరప్రదేశ్ లో జరిగిన ఈ వింత పెళ్లి గురించిన వివరాలు.. యూపీకి చెందిన మహిళలు కవిత, గుంజ అలియాస్ బబ్లూలకు సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఇన్ స్టాగ్రామ్ లో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ ఒకేరకమైన సమస్యతో బాధపడుతున్నారు. వారి వారి భర్తలకు మద్యపానం అలవాటు, తాగి వచ్చి రోజూ ఇంట్లో చేసే రచ్చ చెప్పుకుంటూ బాధపడుతుండేవారు. మద్యం మత్తులో తమ భర్తలు తిట్టే తిట్లను, పెట్టే హింసను ఇక భరించలేమని ఇద్దరూ ఓ నిర్ణయానికి వచ్చారు. భర్తలతో సంబంధం లేకుండా తామిద్దరం పెళ్లి చేసుకుని వేరే ఊరిలో కలిసి ఉండాలని కవిత,బబ్లూ డిసైడ్ అయ్యారు. ఆపై ఇద్దరూ ఇల్లు వదిలి గోరఖ్ పూర్చేరుకున్నారు. మహిళలు ఇద్దరూఓ శివాలయంలో సంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకున్నారు. ఇందులో బబ్లూ పెళ్లికొడుకులా కవిత నుదుట తిలకందిద్దింది. ఆపై ఇద్దరూ దండలు మార్చుకుని ఏడడుగులు నడిచారు. దంపతులుగా మారిన కవిత, బబ్లూ ఇకపై గోరఖ్ పూర్ లోనే ఉంటామని, ఏదైనా పనిచేసుకుంటూ జీవిస్తామని చెప్పారు.

# అర్మూర్ పసుపుకు జీఐ ట్యాగ్...!



నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా.. పసుపు పంటకు మారు పేరు. ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంతంలో పసుపు పంట చాలా ఫేమస్. ఇక్కడే సాగుచేసే పసుపునకు భౌగోళిక గుర్తింపు సాధించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. తాజాగా శాస్త్రవేత్తల బృందం క్షేత్ర స్థాయిలోఅధ్యయనం చేసింది.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఏరియా లో పండే పసుపునకు భౌగోళిక గుర్తింపు సాధించే దిశగా ప్రయత్నా లు జరుగుతున్నాయి. ఆర్మూర్ పసుపునకు భౌగోళిక గుర్తింపు కోసం శాస్త్రవేత్తల బృందం క్షేత్ర స్థాయిలో అధ్యయనం నిర్వహించి ంది. ఆర్మూరు ప్రాంతంలో చాలా ఏళ్లుగా రైతులు పసుపు సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పసుపు ప్రధాన పంటగా ఉంది. ఎంతో విశిష్టత కలిగిన ఆర్మూరు పసుపు రకానికి జీఐ ట్యాగ్ కోసం..నాబార్డు సహకారంతో శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. సైంటిస్టుల బృందానికి కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం నుంచి.. ఆర్మూర్ పసుపు ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకులుగా ఉన్న సైదయ్య నేతృత్వం వహించారు.

# వరిలో నల్గొండ టాప్...



నల్గొండ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):

ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాసంగి సాగు జోరందుకున్నది. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి సాగు జిల్లాలోనే చేస్తున్నారు. ఆరు తడి పంటల వైపు రైతులు ఆసక్తి చూపించడం లేదు. ప్రస్తుతం నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో వరి నారు దశలో ఉండగా మరో వారం రోజుల్లో నాట్లు పూర్తి కానున్నాయి. యాసంగిలో గతంలో అన్ని రకాలు పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు వరి పంటనే ఎక్కువగా సాగు చేస్తున్నారు. కొనుగోలు సమయాల్లో కొంత ఇబ్బందులు ఎదురైనా వరి సాగువైపే మొగ్గు చూపుతున్నారు. గడిచిన సీజన్ల మాదిరిగా ఈసారి కూడా వరి వైపే రైతులు మొగ్గు చూపుతారని అగ్రికల్చర్ ఆఫీసర్లు అంచనా వేశారు. సూర్యాపేట జిల్లాలో 4,15,759 ఎకరాల్లో పంట లు వేయగా.. వీటిలో 4.15లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుంది. మరో 759 ఎకరాల్లో ఆరు తడి పంటలను సాగు చేస్తున్నారు. ఆరు తడి పంటల్లో అత్యధికంగా పల్లి 350ఎకరాలలో సాగవుతోంది. మొక్కజొన్న 260ఎకరాలు, జొన్నలు 65ఎకరాలు పెసర కేవలం 25ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు..నల్గొండ జిల్లాలో 5.83, 620 ఎకరాల్లో పంట సాగు చేయగా వీటిలో 5,56,920 ఎకరాల్లో వరి ఉంది. మరో 26,700 ఎకరాల్లో ఆరు తడి పంటలను సాగు చేస్తున్నారు. ఆరు తడి పంటలలో అత్యధికంగా వేరు శనగ 21 వేల ఎకరాలలో సాగు చేయగా పెసర్లు 2 వేల ఎకరాలలో,2,200 ఎకరాలలో జొన్నలు సాగు చేశారు..యాదా ద్రి జిల్లాలో సాగు చేయడానికి 6 లక్షలు ఎకరాల అనువైన భూమి ఉంది. అన్ని పంటలు, తోటలు కలుపుకొని 4.50 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు.ఈ సీజన్లో అన్ని పంటలు కలిపి 3.29 లక్షల ఎకరాలను సాగు చేస్తారని, ఇందులో 2.98 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేస్తారని ఆఫీసర్లు అంచనా వేశారు. ఇప్పటివరకూ జిల్లాలో 2.88 లక్షల ఎకరాల్లో నాట్లు వేయగా, మరో వెయ్యికి పైగా ఎకరాల్లో వెదజల్లుడు పద్ధతిలో విత్తనాలు వేశారు. మిగిలిన ఎకరాల్లో నాట్లు వేయడానికి అవసరమైన నారు రెడీగా ఉంది.ఈ సీజన్లో అన్ని పంటలు కలిపి 21,150 ఎకరాలో సాగు చేస్తారని, ఆఫీసర్లు అంచనా వేసినా ఇప్పటివరకూ కేవలం 551 ఎకరాల్లో సాగు చేశారు. ఈ సీజన్లో మొక్కజొన్న, జొన్న, సెసర్లు, ఉలవలు సాగు చేసుకునే అవకాశముంది. అయితే యాదాద్రి జిల్లాలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. అటవీ ప్రాంతం తక్కువగా ఉండడం వల్ల ఇవి పంట పొలాలపై పడుతున్నాయి. పప్పు దినుసులు పండిస్తే చాలు వాటి పంట పండినట్టే. పల్లి సహా పప్పుల పంటలను పీకి పారేస్తున్నాయి. దీంతో ఆ పంటల జోలికి వెళ్లడాన్ని రైతులు తగ్గించారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో రికార్డ్ స్థాయిలో వరి సాగవు తుంది. వానాకాలం కొంత ఆలస్యం అయిన చెరువులు, కుంటలు నిండుగా ఉండడంతో పాటు జిల్లా రైతాంగానికి సాగు నీరందించే నాగార్జున సాగర్, మూసీ, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు సైతం నిండుగా ఉండడంతో గత సీజన్ కంటే ఈ సీజన్ లో 95,458 ఎకరాల్లో పెరిగింది. ఇప్పటికే వరిసాగు చివరి దశకు చేరుకోగా మరో వారం రోజుల పాటు నాట్లు కొనసాగే అవకాశం ఉండగా మరో 80 వేల ఎకరాలలో వరి సాగు పెరిగే అవకాశాలు ఉన్నాయి.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# 2025 బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు అందుకున్న సైనిక గ్రూప్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22సైనిక గ్రూప్ రెండు తెలుగు రాష్ట్రాలలో త్రివిధ దళాల్లో చేరడానికి ఆసక్తి ఉన్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన స్టడీ మెటీరియల్ అందజేస్తూ ప్రతిరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో సైనిక వాట్సాప్ గ్రూప్ ద్వారా 8000 మందికి ఉచితంగా ఆన్లైన్లో కోచింగ్,ప్రీవియస్ పేపర్లు,జూమ్ మీటింగ్ ద్వారా త్రివిధ దళాలలో ఉద్యోగం చేస్తున్న వారితో మోటివేషన్ క్లాసెస్ నిర్వహిస్తూ ఇప్పటిదాకా వందమందికి పైగా భారత సైన్యంలో చేరడానికి కారణం అయ్యారు.అలాగే సైనిక గ్రూప్ తెలుగు రాష్ట్రాలలో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నప్రసాదాలు,ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం,ఆపదలో ఉన్న నిరుపేదలకు తమ వంతు సహాయం చేస్తున్న సైనిక గ్రూప్ సేవలను గుర్తించి ఈరోజు హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన నేషనల్ అవార్డు ఫంక్షన్ లో సైనిక గ్రూప్ సభ్యులను గజమాలతో ఘనంగా సత్కరించి 2025 బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డ్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి,బీసీ కార్పొరేషన్ చైర్మన్




ఒక్కలభరణం.కృష్ణమోహన్,సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల మలాద్రి ,సింగర్ అర్జున్,సినీ యాక్టర్, హీరో నరేష్ పాల్గొన్నారు.సైనిక గ్రూప్ వ్యవస్థాపకులు లోకేష్ ముదిరాజ్,ప్రసాద్ ముదిరాజ్,శివ కుమార్ యాదవ్,లాటి సాయికుమార్ లు ఒకవైపు ఉద్యోగం చేస్తూనే ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వ్యవస్థాపకులను పలువురు సామాజిక వేత్తలు,ప్రముఖులు అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ఇంకెన్నో నిర్వహించాలి అని సూచిస్తూ ఘనంగా సత్కరించారు.

# తాగునీటి సమస్య తేలేత్తకుండ చెరువులు కుంటలు నింపాలని ఎమ్మెల్యేను కలిసిన రైతులు.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 22)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామ చెరువులో రానున్న ఎండాకాలం దృష్టిలో వుంచుకొని నీటి ఎద్దడి సమస్యలతో ఇబ్బంది పడకుండా లిఫ్ట్ ద్వారా కాలువ నుండి చెరువులోకి నీరు నింపాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ని రైతుల ఆధ్వర్యంలో కోరడం జరిగింది,చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం, సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది మరియు గ్రామంలో తేదీ 25 ఫిబ్రవరి నుండి జరగనున్న శ్రీశ్రీశ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి, మహాశివరాత్రి జాతరకు కూడా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,జూలపల్లి సంపత్ రావ్,రాష్ట్ర కురుమ సంఘం నాయకులు



దయ్యాల కొమురయ్య, రైతులు ద్యావ కనకయ్య,దుమాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# సవాల్ కు సై అంటూ బహిరంగ చర్చకు

**-సవాల్ చేసిన వారు రాకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**

**-మళ్లీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించనని బి.ఆర్.ఎస్ సిరిసిల్ల అధ్యక్షులు జిందం హెచ్చరిక**

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక కన్వీనర్ చేసిన సవాల్ ను స్వీకరించిన సిరిసిల్ల టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి శనివారం అంబేద్కర్ చౌక్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమై వచ్చారు. బతుకమ్మ బకాయిలపై అసలు వాస్తవాలను బహిరంగ చర్చలో చర్చిద్దామని జిందం చక్రపాణి నిన్నటి రోజు వెల్లడించి, శనివారం ఉదయం 10:30 గంటలకు వచ్చి కూర్చున్నారు. ఐక్యవేదిక కన్వీనర్ దామోదర్ తనపై వ్యక్తిగతంగా చేసిన ఆరోపణలు, బతుకమ్మ బకాయిలపై చర్చకు సిద్ధమంటూ ఒక గంట పాటు కూర్చున్నారు. అయితే ఐక్యవేదిక సంబంధించిన వారు ఎవరూ రాకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి విలేకరులతో మాట్లాడారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ లో అన్ని రంగాల కు సంబంధించి కన్వీనర్ గా ఉండాల్సిన వ్యక్తి ఒక పార్టీకి వత్తాసు పలుకుతూ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేశారని అలాగే బహిరంగ చర్చకు సిద్ధమా అని ఇచ్చిన సవాల్ ను స్వీకరించి తాను వచ్చానని పేర్కొన్నారు. ఏడాదికాలంగా వస్త్రోత్పత్తి ఆర్డర్లు రాకపోవడంతో పాత బకాయలు పరిశ్రమ గాడిన పడుతుంది అన్న ఉద్దేశంతో మాట్లాడితే తన వ్యక్తిగత ఖాతాను బయటపెట్టి తనను డ్యామేజ్ చేశారని పేర్కొన్నారు అయినా తాము వ్యక్తిగతంగా



పోవడం లేదని అన్నారు. వ్యక్తిగతా లకు పోతే పరిశ్రమకు నష్టం జరుగుతుందన్నారు. ఇకముందు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, వస్త్ర పరిశ్రమను వస్త్ర పరిశ్రమ లాగానే ఉంచాలని దామోదర్ కు సూచించారు. అధికారం ఉంది కదా అని వత్తాసు పలికితే సిరిసిల్ల ప్రజలు సహించరన్నారు. గత చరిత్ర గుర్తు చేసుకోవాలన్నారు. వాస్తవానికి మొత్తం 270 కోట్లు మాత్రమే బకాయిలు పెండింగ్ లో ఉండగా, అనేక మార్లు అడగగా ఇప్పటివరకు సగం మాత్రమే చెల్లించారని వివరించారు. ఇందులో అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ. అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగడ్ల మురళి. వెంగళ శ్రీనివాస్ గడ్డం భాస్కర్ అన్నరపు శ్రీనివాస్ దార్ల సందీప్ సబ్బని హరీష్ కొండ శంకర్ డాక్టర్ గాజుల బాలయ్య తాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళ కు ఆర్థిక సహాయం

**-రాణి కి అండగా ఉంటాము వీరంశెట్టి సీతారాములు**

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 22 వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె రాణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందించారు. అదేవిధంగా రాణి తో పాటు చదువుకున్న తన స్నేహితులు కూడా ఆర్థికంగా రాణికి అండగా నిలిచారు. వీరం శెట్టి సీతారాములు ఆధ్వర్యంలో రాణిని కలిసి ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థికంగా చేయుతను అందించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో రాణీ బాధపడుతున్న విషయాన్ని తెలిసిన వెంటనే ఎంతో బాధ అనిపించిందని ఆమెకు ఆర్థికంగా చేయూతను అందించాలని ఉద్దేశంతో వారి ఇంటికి వచ్చి వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా చేయూతను అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా




ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీతారాములు తెలిపారు ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఎలీషా ,దుగ్గిరాల జాకోబ్, గుడి వెంకన్న ,కుడిసేటి వెంకటేశ్వర్లు ,బత్తుల శ్రీనివాసరావు, వినయ్ ,మోర్ సతీష్ శ్రీకాంత్ ,నవీన్ , గాజులు మహేష్, నాగరాజు ,చింతపల్లి బుజ్జి ,దుగ్గిరాల మహేష్,అర్జున్, హరిస్ తదితరులు పాల్గొన్నారు

# హఫీజ్ పేట్ మామిడి బావి తిరిగి 30 సంవత్సరాల తర్వాత ప్రజల దాహార్తిని తీర్చడానికి పునరుద్ధీకరించుకుంది..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక)ప్రస్తుత హఫీజ్ పేట్ డివిజన్ లోని జనప్రియ నగర్ లో ఉన్నగతంలో మామిడిబావిగా చాలా ప్రసిద్ధి గాంచినది, ఈ బావిని పూర్వ హఫీజ్ పేట్ గ్రామస్తులు మంచినీటి అవసరాల కోసం నిర్మించడం జరిగింది,కేవలం హఫీజ్ పేట్ కే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న గ్రామ ప్రజల త్రాగునీరు మరియు ఇతర గృహ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది,అయితే కాలక్రమేణా ప్రతి ఒక్క ఇంటికి బోర్ వేయించుకోవడం చుట్టుపక్కల అపార్ట్మెంట్లు నివాస గృహాలు జనాభా పెరిగిపోవడం,తో మామిడి బావి దాదాపు 30 సంవత్సరాలనుండి వినియోగంలో లేకపోవడంతో చెత్త చెదారం తో నీరంతా మురుగు నీరుగా మారి,పిచ్చిమొక్కలుపెరిగిచాలాదయహీనంగాతయారయ్యింది,అయితే, కొంతమంది స్థానికులు దీనిని శుద్ధి చేస్తే మన అవసరాలకు పనికివస్తుందని గుర్తించి స్థానిక హఫీజ్ పేట్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్,ని కలిసి ఈ బావి గురించి తెలియజేశారు, వీలైనంత త్వరగా ఈ బావిలోని చెత్తను తొలగించి, నీటిని శుభ్రం చేపించే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు, దానికి దాత్రీనాథ్,



వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదిన తన స్వంత నిధులు వెచ్చించి మామిడి బావిని పునరుర్తికరించి పనులను పూర్తి చేయించారు, మామిడి బావి 30 సంవత్సరాల తర్వాత ప్రజల దాహార్తిని తీర్చేందుకు తిరిగి పునరుద్ధీకరించుకోవటం తో స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దాత్రినాథ్ గౌడ్, నీ అభినందించారు..

# చెత్త కుప్పలో మంటలు. అప్రమత్తంతో తప్పిన ప్రమాదం



సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక ) నివాస గృహాల మధ్య ఖాళీ స్థలంలో ఒక్కసారిగా లేచిన మంటలతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. అగ్నిమాపక అధికారులు వచ్చి మంటలు ఆర్పేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం సిరిసిల్ల పట్టణం అంబికా నగర్ లో జరిగింది. అంబిక నగర్ లో నివాస గృహాల మధ్య ఖాళీ స్థలం ఉండగా, అందులో వేసిన చెత్త చెదారం లో ఒక్కసారిగా ఈ మధ్యాహ్నం మంటలు



లేచాయి. చుట్టుపక్కల గృహాల వారు, వెంటనే అప్రమత్తమై నీళ్లు పోసి నా అదుపులోకి రాక పోవడంతో స్థానిక టిఆర్ఎస్ నేత దిడ్డి రాజుకు సమాచారం ఇచ్చారు. రాజు అగ్నిమాపక అధికారులకు కాల్ చేయడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. దీనితో ప్రమాదం తప్పినట్టు అయింది.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**-గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు**

**- గౌరారం ఎస్సై కర్ణాకర్ రెడ్డి**

వర్గల్, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక): శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని,సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గౌరారం ఎస్సై కర్ణాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఎస్సై వర్గల్ మండలంలోని మీనాజీపేటను సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాల జోలికివెళ్ళవద్దని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరు కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దన్నారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల



బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

# సిరిసిల్ల "సుస్వరం" సలీం కు " డాక్టరేట్"

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)మానేరు తీరపు సిరిసిల్ల సు స్వరం సలీం కు డాక్టరేట్ గౌరవం దక్కింది. వ్యాఖ్యానరంగంలో 50 వసంతాల ప్రస్థానంలో కర్ణాటక రాష్ట్రంలోని హొసూర్ వేదికగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును శనివారం సిరిసిల్లకు చెందిన ఎండి సలీం కు అందజేసింది. ప్రసిద్ధి చెందిన ఈ సంస్థ కల్చరల్ సామాజిక సేవా కార్యక్రమాలకు గాను గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందజేస్తుండగా, సలీం ఈ గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు. గత 5 ఏళ్లుగా వ్యాఖ్యాన రంగంలో రాష్ట్రాల ఎల్లలు దాటి తన గొంతు ద్వారా అందరినీ ఆకట్టుకుంటూ సాహితీ సామాజిక సేవ రంగాలలో తన దైన రీతిలో పయనిస్తున్న సలీం డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేట్ తన సిరిసిల్ల ప్రజలకు ఇచ్చిన పురస్కారంగా భావిస్తున్నట్లు వెల్లడించారు ఈ డాక్టరేట్ గౌరవంతో తన బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. పురస్కారం రావడానికి



సహకరించిన లంబోదర కల్చరల్ అకాడమీ నక్క అశోక్, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా, మిత్రులు శ్రేయోభిలాషులు సలీం కు తమ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# అనంతపల్లి లో ఎమ్మెల్సీ ప్రచారం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 22)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కార్యదర్శి అల్వాల ధర్మయ్య, గ్రాడ్యుయేషన్ చదువుకున్నటువంటి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ఊట్కూర్ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యతగా ఒకటో నెంబర్ ఓటు వేయవలసిందిగా విద్యార్థులను అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల అర్హతను పరిశీలించి ఓటు వేయాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత బలహీన వర్గాల కోసం పనిచేస్తుందని బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రతిని కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయాలని విద్యావంతులకు



# నేడు కామన్ ఎంట్రెన్స్..గురుకులం సిద్ధం.



**-గంట ముందే విద్యార్థులు సెంటర్ కు హాజరవ్వా లి.**
**- ప్రిన్సిపాల్ జయశ్రీ**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 22: గురుకుల విద్యాలయాలలో 2025-26 సం.5,6,7,8,9 తరగతుల ప్రవేశాల కోసం విద్యార్థులకు నేడు(ఆదివారం) జరగనున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు మండల కేంద్రం ఇనుగుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం ఏర్పాట్లు పూర్తి చేసుకుని రెడీగా ఉంది. పరీక్షకు హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయ శ్రీ మాట్లాడుతూ..పరీక్షకు హాజరయ్యే స్టూడెంట్స్ ఉదయం 10 గం.వరకే సెంటర్ కు రావాలన్నారు. అభ్యర్థులు ఇన్విజిలేటర్ల సహకారంతో ఓఎంఆర్ సమాధాన పత్రానికి చెందిన షీట్స్ తమ వివరాలు నింపడం కోసం ముందస్తుగా హాజరు కావాలన్నారు.11 గం.దాటిన అనంతరం అనుమతించేది లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్స్,బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్స్, ప్యాడ్స్ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

# చందానగర్ సర్కిల్ -21 జిహెచ్ఎంసి లో ఆస్తి పన్ను సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యక్రమం.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక)ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని 22 ఫిబ్రవరి నుండి 29 మార్చ్ 2025 వరకు ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి. మోహన్ రెడ్డి, తెలిపారు. డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి, మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో ఆస్తి పన్ను సమస్యలు, పునఃసమీక్షా అభ్యర్థనలు, ఆస్తిపన్ను అంచనాల్లో సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా చెల్లింపుల నమోదు, ఆన్లైన్ బకాయిలు సరి చేయడం, కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సమస్యలు స్వయం మూల్యాంకనం (సెల్ఫ్ అసెస్మెంట్) సంబంధిత విషయాలు, ఇతర పన్ను సంబంధిత సమస్యలు తదితర అంశాలను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమం ఫిబ్రవరి 22న, మార్చి 01, 8, 15, 22, 29 తేదీలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లొ నిర్వహిస్తున్నామని, ఆస్తిపన్నుకు సంబంధించిన ఏవైనా సమస్యలున్న వారు చందానగర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో పైన పేర్కొన్న తేదీలలో నిర్వహించు ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలు తమకు సంభందించిన ఆస్తి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ల బకాయిలు చెల్లించి హైదరాబాద్ నగర్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు..

# ఉచిత కంటి వైద్య శిబిరం...






గుండాల, తెలంగాణ పత్రిక:మండల పరిధిలోని గంగాపురం గ్రామంలో శంకర నేత్రాలయ మేసు, మాదాడి కుటుంబ సభ్యుల సంయుక్తఆధ్వర్యంలో గత వారం రోజులుగా కంటి చికిత్సకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహిస్తూ కంటి ఆపరేషన్, అద్దాలు చుక్కల మందు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో సుమారు50,000/- వ్యయంతో కూడుకున్న శిబిరాన్ని ఏర్పాటు చేసి గంగాపురం గ్రామం తో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు ఈ సదవకాశాన్ని కల్పిస్తూ 3000 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 1000 మందికి కంటి అద్దాల పంపిణీ, 40 మంది కి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం లోనే ఎక్కడ నిర్వహించనటువంటి మెగా శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ ప్రజలు, మండల ప్రజలు మాదాడి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త, మాజీ సర్పంచ్ దార సైదులు, దూది గాని నాగరాజు, శంకర నేత్రాలయ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ విజేత క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేసిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



ఏటూరునాగారం ఫిబ్రవరి22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ విజేత క్రీడాకారులకు పది వేల రూపాయల మొదటి ప్రైజ్ మనిమరియుబహుమతులను క్రీడాకారులకు పంపిణీ చేసిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,కందుకూరి రతన్, పాగ నాగరాజు, ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట మండలానికి అక్కరకు రాకుండా వృధాగా పోతున్న నీరు



**- పొట్టిమర్రి వాగు ప్రవాహంలో అర్ధనగ్న ప్రదర్శనతో జె.ఎ.సి నిరసన**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22 ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీని నెరవేర్చకుండా రాజపేట మండలానికి మొండి చేయి చూపుతూ రైతుల, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్ అన్నారు.15వ,ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులు నింపుతానని కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పి వృధాగా నీటిని కిందికి వదులుతున్నారని జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లతో కలిసి జస్వంత్ విమర్శించారు. శనివారం రాజపేట మండలం పొట్టిమర్రి వాగు నీటి ప్రవాహంలో అర్ధం నగ్న ప్రదర్శన చేస్తూ రైతులతో కలిసి ప్రభుత్వానికి బీర్ల ఐలయ్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పార్టీలకతీతంగా నమ్మి ఓట్లు వేసిన రైతులకు ప్రజలను మోసం చేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, బిజెపి, జలసాధన సమితి రైతులు, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్,గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, కోయ మధు,కుమ్మరి లక్ష్మణ్, పాండవుల బిక్షపతి,బీరయ్య,మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్,దిడ్డి నర్సింలు,పాముకుంట మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి, రాజపేట మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు పల్లె సంతోష్,ఆత్మ చైర్మన్ మేక వెంకటేశ్వర్ రెడ్డి,బిళ్ళకుదురు రాజు,మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ,మాజీ సర్పంచి ఇంజ నరసయ్య, ఉల్లి రమేష్, అంకతి సుదర్శన్, గొల్లెన కిష్టయ్య,కాకల సిద్ధులు, సిరిపంగ మహేష్,కుమ్మరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





**-విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి::జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయులకు ఆదేశించారు.శనివారం బీబీనగర్ మండలము పడమటి సోమారం ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఉపాధ్యాయుల యొక్క హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి ఎంతమంది స్టాఫ్ ఉన్నారు,ఎంతమంది సెలవులో వెళ్ళారని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఈరోజు విద్యార్థుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏం వండుతున్నారని అడిగి తెలుసుకోని వారికి మంచి భోజనం అందించాలని,మంచి న్యూట్రిషన్ భోజనం పెడితేనే విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరిగి మంచిగా చదువుతారని తెలిపారు.విద్యార్థులకు గణితం లో టేబుల్స్ బాగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా పెంచే విధంగా చూడాలని,విద్యార్థులకు డిజిటల్ క్లాసులో మరియు ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని హెడ్మాస్టర్ కు సూచనలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి ,చదివించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శతగాత్రుడికి 47,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్.



ఏటూరునాగారం ఫిబ్రవరి22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఏటూరునాగారం గ్రామం కు చెందిన పండగ సునీల్ అనే యువకుడు తాడ్వాయి సమీపలో బైక్ పైన వస్తుండగా లారీ డికొట్టగా తలకు తీవ్రగాయం అవటం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించినరు. సునీల్ ఆర్థిక స్థోమత తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ దాతల ద్వారా 47,000 రూపాయలు సేకరించిన్నారు. అట్టి రూపాయలు బ్లడ్ డోనర్స్ గౌరవసభ్యులు ఆనంద్ రావ్ గ వారి కుటుంబ సభ్యులకు అందించినారు. ఈ సందర్భంగా ఆనంద రావ్ మాట్లాడుతూ సునీల్ ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నారు. అలాగే సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మహమ్మద్ మున్నా, ఎండీ సులేమాన్, సర్వ సాయి, ఎండీ రియాజ్, ప్రశాంత్, చాంద్, లకావత్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో డ్రం సీడ్, వెదజల్లు పద్ధతులు పై శిక్షణ కార్యక్రమం




మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక)వరిలో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతులతో (నేరుగా విత్తే వరి సాగు) అధిక దిగబడులు పొందవచ్చని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్తడి నరేష్ తెలిపారు. శనివారం మునగాల మండలంలోని మాధవరం గ్రామంలో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు పై చేసే రైతులకు వరిలో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతులు వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై శిక్షణ కల్పించారు. చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు. నేరుగా వరి విత్తనం ద్వారా కూలీల సమస్యను అధికమించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, యంగ్ ప్రోఫెషనల్ జి.సంతోష్, వ్యవసాయ విద్యార్థినిలు రైతులు అరవింద్, సురేందర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి , సత్యనారాయణ, దిలీప్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి బ్రిడ్జి త్వరగా నిర్మించాలి

**-వి.హెచ్.పి.జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22పొట్టిమర్రి బ్రిడ్జి తొందరగా పూర్తి చెయ్యాలని యాదగిరిగుట్ట నుంచి రాజాపేట వచ్చే ప్రజలకు,ప్రయాణికులకు చాలా ఇబ్బంది పడుతూ వెళ్లాల్సి వస్తుందని వి.హెచ్.పి జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్ తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రాత్రి సమయంలో వాగుని చూసి,గుంతలు తేలిన ఇనుప చూవ్వల పరిస్థితితో స్థానికులు భయాందోళనకు గుర్కై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాజాపేటకు వెళ్లే ప్రజలు వాగును చూసి బయపడుతూ ప్రాణాలు అరితేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఈ విషయంపై స్పందించి ఆలేరు ఎమ్మెల్యే విప్ బిర్ల అయిలయ్య పొట్టి మర్రి రాజాపేటకు వెళ్లే బిడ్జ్ పూర్తి చెయ్యాలని కోరారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక)ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని శనివారం కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, మునగాల తహసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి తగుసూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బంది జరగకుండా, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# 24న నిజామాబాద్ కు సీఎం రేవంత్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-22 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగాఈనెల 24న సీఎం రేవంత్ రెడ్డి నిజామాబాద్ కు వస్తున్నట్లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్లో ఉదయం 11 గంటలకు భూమి రెడ్డి ఫంక్షన్ హాల్లో సమావేశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చినా నిరుద్యోగులను విస్మరించిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తాను రూ.30 కోట్లు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి ఇచ్చానని కీలక వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ వ్యాఖ్యలు నిజమో.. కాదో వారు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ బాణాల మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే గురుకుల పరీక్ష



### -విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రంలోకి రావాలి
### -ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు

హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)నేడే గురుకుల పాఠశాల పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 23న స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల హుజూర్నగర్,మఠంపల్లి లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ దున్న వెంకటేశ్వర్లు, చింతా విజయ్ లక్ష్మి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. 2 పాఠశాలలకు దాదాపు 1019 మంది విద్యార్థులను పరీక్షా కేంద్రానికి కేటాయించారని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులను గంట ముందుగా పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని తెలియజేశారు. పరీక్ష రాసే విద్యార్థులు ప్యాడ్, బాల్ పాయింట్ పెన్, హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష ఉంటుందని, పరీక్ష కేంద్రంలో అన్ని సంసిద్ధం చేశామని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు



### -మండల అధ్యక్షుడు ల్యాబ్ వెంకన్న
### -చంద్రబాబును విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు

పాలకుర్తి,ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక):తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటేతెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు ఎందుకంత భయమని, తెలుగుదేశం పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు గజ్వేల్లి (ల్యాబ్) వెంకన్న,పార్టీ మండల ఉపాధ్యక్షులు గుగులోతు రమేప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు తెలంగాణలో ఎన్.డి.ఏ కూటమి రూపంలో అడుగు పెట్టాలని, చూస్తున్నాడంటూ మాట్లాడడం. కెసిఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని, తన స్వప్రయోజనాల కోసం కుటుంబానికి దోచిపెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ లో 2020విజన్, అదే విదంగా 2047 విజన్, కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని, వారిని విమర్శించే, స్థాయి కేసీఆర్ కు, బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గణపురం యల్లయ్య, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, ఉపేందర్ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర కు ముస్తాబవుతున్న

### -మన భారతదేశంలో అనేక హిందూ దేవాలయాలు ఉన్నాయి. ఒక్కో ఆలయాలనికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది
### -కేతకి సంగమేశ్వర ఆలయం





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22)దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతర జాతర ఉత్సవాలకు ముస్తాబవుతున్న కేతకి ఆలయం

తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం గ్రామంలో వెలసిన శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి వారి చరిత్ర స్కంద పురాణంలో చెప్పబడియున్నది. బ్రహ్మసృష్టికార్యము పూర్తి చేసిన పిదప కేతకి వన (మొగిలి) ప్రాంతమున పరమేశ్వరునిక్కె ద్యానింపగా బాణాలింగా కారుడ్కెన శివుడు ప్రత్యక్షమ్కై బ్రహ్మచే స్థాపించి కమండలము లోని జలముచే అభిషేకింపబడిన బ్రహ్మదేవుని కోరికచే ఈ కేతకి (మొగలి) వన ప్రదేశంలో శాశ్వతంగా భక్తుల పూజలందుకొనుచు ఉండగలనని వరమును గ్రహించెను. కేతకి అను అప్సర శాప వియోచనముచే కేతకి వనం (మొగలివనం) గా వెలసి బాణా లింగాకారుడగు పరమశివుడు కేతకి పుష్పములచే నర్చించబడుచుండెను. కేతకి పుష్పములచే అర్చించుటచే కేతకి సంగమేశ్వరుడుగా స్థిరనామము ఏర్పడినది.అమృత గుండము - అష్టతీర్థములుపూర్వము ఈ స్థలమున మహాపురుషులు యజ్ఞం చేసినట్లుగా ఆర్యోక్తి, కృతయుగమున సూర్యవంశపు రాజు శ్రీ కుపేంధ్ర ఇపుడు కుప్పా నగర్ భూపాలుడు భయంకరమ్కెన చర్మవ్యాది రోగ పీడితుడ్కె దేశమందలి అన్ని పవిత్ర పుణ్యక్షేత్రములు దర్శించినప్పటికి ఏమాత్రము లాభంలేకపోయింది. చివరికి ఒకనాడు కేతకి వనమునకు వేట మార్గమున వచ్చి ఒక లేడిని చూసి తరుముతూ ఈ ప్రేదేశమునకు వచ్చినాడు. ఇంతలో రాజుగారికి దాహం వేసి నీటిక్కె వెదుకుతుండగా ఝరాగుండము కనబడినది. రాజుగారు అందులోని నీరు త్రాగి కొంతసేపు సేదదీరి తిరిగి ఇంటి ముఖం పట్టినాడు. ఇంటికెళ్ళగానే భార్య చంద్రకళ ఏమి మీ చర్మరోగం ఎలా పోయిందని ప్రశ్నించింది. రాజుగారు తన వేట వృత్తాంతమును చెప్పినాడు, అటుపిమ్మట రాజు అచట బాణలింగ రూపుడగు శివునర్పించి ఆలయము వద్ద గుండము నిర్మాణము గావించెను. ఈ గుండమునకు అమృతగుండమనే పేరు. ఇందు నారాయణ, ధర్మ, ఋషి, వరుణ, సోమ, చంద్ర, దత్త, యమజలాలు అష్టతీర్థములుగా ప్రసిద్ధినొంది భక్తులను పునీతులుగా చేయుచున్నవి. కాశీ నుండి ఒక దార ఇందు కలిగియున్నదని పూర్వికుల కథనం. దేశమున ఎచ్చటలేని ప్రత్యేకత ఈ అమృతగండము కలిగియున్నదని స్కంద పుణాణములో చెప్పబడినది. ఇచ్చట భక్తులు స్నానము చేయుటయే గాక గుండము ఖాళీ చేయించి అందలి ఋషి తీర్థము నందు పంచభక్ష పరమాన్నములతో న్కెవేద్యమిడిన అట్టి న్కెవేద్యము తిరిగి వెనక్కి రాకుండా దిరిలోకి వెళ్ళిపోయి కొన్ని గంటలకే మళ్ళీ గుండము పూర్తిగా నిండిపోవును.నిత్యపూజా కార్యక్రమములు23.2.2025 ఆదివారం అంకురార్ల ఇము24-2-2025 సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం. అమ్మవారికి కుంకుమార్చన, రాత్రి పల్లకి సేవ, భజనలు.25-2-2025 మంగళవారం స్వామి వారికి రుద్రాభిషేకము,అమ్మవారికి కుంకుమార్చన, సా?5-00గం?కు శేషవాహన సేవ, గ్రామ ఊరేగింపు, రాత్రి పల్లకీసేవ, భజనలు.,26-2-202 బుధవారం మహాశివరాత్రి, అగ్నిప్రతిష్ట, గణపతిహెూమము, స్వామివారికి అభిషేకము, రాత్రి లింగోద్భవ సమయమున మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, ఋత్విక్కరణ, పల్లకీసేవ, భజనలు.27-2-2025 గురువారం స్వామి వారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాహకార హెూమము, నవగ్రహ శాంతి హెూమము, సా? 5-00గం.ఎ నుండి నందివాహన సేవ, రాత్రి 12-00 గం?కు అగ్నిగుండము పూజ అగ్నిప్రతిష్ఠ.28-2-2025 శుక్రవారం ఉ? 4-30 ని?కు అగ్నిగుండం, స్వామి,వారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాహకార హెూమము, పూర్ణాహుతి, సా.ఎ 5-30 ని?కు శ్రీ పార్వతీ సంగమేశ్వర స్వామి కళ్యాణోత్సవము, రాత్రి 10-30 గం?కు స్వామి వారి విమాన రథోత్సవము, పల్లకి సేవ. భక్తులకు మనవి, స్వామివారి కళ్యాణోత్సవములో పాల్గొనగోరు భక్తులు (దంపతులు) రూ? 2,100/- చెల్లించి స్వామి సేవలో తరించి, తీర్థప్రసాదములు శేషవస్త్రములు గ్కెకొనగలరు.01-3-2025 శనివారం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, పల్లకీసేవ, భజనలు.02-3-2025 ఆదివారం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రాత్రి పల్లకీసేవ, భజనలు.3-3-2025 సోమవారం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, మరియు లక్షబిల్వార్చన, అన్నదానం, పల్లకీసేవ.గమనిక : 1. జాతర సందర్భమున సమాచార పౌర సంబంధాల శాఖ, సంగారెడ్డి వారిచే పాటలు, డ్రామా, చలనచిత్రప్రదర్శన కార్యక్రమములు జరుగగలవు. 2. సమయానుకూలముగా సంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయబడును. 3. జహీరాబాద్ నుండి ఆర్టీసీ వారిచే ప్రత్యేక బస్సులు నడుపబడును.శ్రీ సంగమేశ్వర నిత్యాన్నదాన పథకము, సభ్యత్వ రుసుముఅన్నం పరబ్రహ్మేత్ వ్యజారత్" అన్నమే పరబ్రహ్మమని తెలుసుకొనుము. "అన్నదాన సమం నాస్తి" దానములో అన్నదానము కంటే గొప్పదానము లేదని వేదములో చెప్పబడినది.1 మహాపోషకలరూ.1,00,000/-2. రాజపోషకలు3. ప్రత్యేక పోషకులు . 51,000/- 25,000/- 4. సాధారణ పోషకలు : రూ.11,000/-భక్తులు చెల్లించే సభ్యత్వ రుసుము శాశ్వత ప్రాతిపదికన శాశ్వత నిధిగా బ్యాంకులో జమకట్టి దానిప్కె వడ్డీతో భక్తులు కోరిన రోజున స్వామి వారికి నివేదన జరిపించి, భక్తులకు వినియోగింపబడును. భక్తులు పేర గోత్రనామములతో ఉదయం వేళ యందు అభిషేకము జరిపంచబడును. దేవస్థానమునందు గదుల సత్ర నిర్మాణము చేయదలచినాము ..( చరిత్ర ).. కేతకి అనే అప్సరస కొన్ని కారణాల వల్ల ఒక ముని శాపంతో కేతకీ వనం (మొగలి వనం)గా మారింది. ఆ కేతకీ వనంలో బ్రహ్మ కూర్చొని శివుని గూర్చి తపస్సు చేయగా శివుడు లింగ రూపంలో ప్రత్యక్షమ్కె బ్రహ్మ కోరిక మేరకు బాణలింగ రూపంలో అక్కడే వెలిశాడు. అలా ఈ క్షేత్రానికి కేతకీ సంగమేశ్వర క్షేత్రమని పేరు వచ్చిందని స్కంద పురాణంలో చెప్పబడింది. కృతయుగంఈ ప్రాంతానికి కుపేంద్ర రాజు చర్మవ్యాధితో బాధపడుతున్న సమయంలో ఈ ప్రాంతానికి వచ్చి కేతకీ వనంలోని నీటి గుండంలో స్నానం చేయగా రాజుకు పూర్తిగా స్వస్థత చేకూరింది. అదేరోజు రాత్రి సంగమేశ్వరస్వామి రాజు కలలో కనిపించి తానక్కడ ఉన్నానని, దానిని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించమని ఆదేశించాడు. పరమేశ్వరుని ఆదేశం మేరకు రాజు స్వామికి ఆలయాన్ని కట్టించాడు ఈ కార్యక్రమములో సహకరించదలచిన దాతలు తమ పేరు నమోదు చేసుకోగలరు.అర్చకబృందం,ఆలయసిబ్బందివి.శివరుద్రప్పతెలిపారు అమ్మవారికి కుంకుమార్చన, సా?5-00గం?కు శేషవాహన సేవ, గ్రామ ఊరేగింపు, రాత్రి పల్లకీసేవ, భజనలు.,26-2-202 బుధవారం మహాశివరాత్రి, అగ్నిప్రతిష్ట, గణపతిహెూమము, స్వామివారికి అభిషేకము, రాత్రి లింగోద్భవ సమయమున మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, ఋత్విక్కరణ, పల్లకీసేవ, భజనలు.27-2-2025 గురువారం స్వామి వారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాహకార హెూమము, నవగ్రహ శాంతి హెూమము, సా? 5-00గం.ఎ నుండి నందివాహన సేవ, రాత్రి 12-00 గం?కు అగ్నిగుండము పూజ అగ్నిప్రతిష్ఠ.28-2-2025 శుక్రవారం ఉ? 4-30 ని?కు అగ్నిగుండం, స్వామి,వారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాహకార హెూమము, పూర్ణాహుతి, సా.ఎ 5-30 ని?కు శ్రీ పార్వతీ సంగమేశ్వర స్వామి కళ్యాణోత్సవము, రాత్రి 10-30 గం?కు స్వామి వారి విమాన రథోత్సవము, పల్లకి సేవ. భక్తులకు మనవి, స్వామివారి కళ్యాణోత్సవములో పాల్గొనగోరు భక్తులు (దంపతులు) రూ? 2,100/- చెల్లించి స్వామి సేవలో తరించి, తీర్థప్రసాదములు శేషవస్త్రములు గ్కెకొనగలరు.01-3-2025 శనివారం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, పల్లకీసేవ, భజనలు.02-3-2025 ఆదివారం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రాత్రి పల్లకీసేవ, భజనలు.3-3-2025 సోమవారం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, మరియు లక్షబిల్వార్చన, అన్నదానం, పల్లకీసేవ.గమనిక : 1. జాతర సందర్భమున సమాచార పౌర సంబంధాల శాఖ, సంగారెడ్డి వారిచే పాటలు, డ్రామా, చలనచిత్రప్రదర్శన కార్యక్రమములు జరుగగలవు. 2. సమయానుకూలముగా సంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయబడును. 3. జహీరాబాద్ నుండి ఆర్టీసీ వారిచే ప్రత్యేక బస్సులు నడుపబడును.శ్రీ సంగమేశ్వర నిత్యాన్నదాన పథకము, సభ్యత్వ రుసుము

# ప్రజాక్షేత్రంలో పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించండి

### -ప్రజా సంఘాలు

పాలకుర్తి ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక):ప్రజాక్షేత్రంలో నిత్యం పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థి అలిగిబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దండిగా సందీప్ లు అన్నారులి.శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల మద్దతుతొ ఎమ్మెల్సీగా ఎన్నిక్కెన నర్సిరెడ్డి ఆనాటి నుండి ఉపాధ్యాయ అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తనకు గల అన్ని అవకాశాలను సమర్ధవంతంగా వినియోగించారని కేజీబీవీ. యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు వేసవి సెలవులతో సహా 12 నెలల జీతం వచ్చేలా చేయడంలో. తెలంగాణ మొదటి పి ఆర్ సిని. కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింప చేయడంలో 120 రోజుల ప్రసూతి సెలవులను సాధించడంలో ఆయన అద్వితీయమ్కెన కృషి చేశారని అన్నారు. మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలకు ఏర్పడిన న్యాయమ్కెన ఆటంకాలను అధిగమించి బదిలీలు జరిగే విధంగా తన కృషి ద్వారా ఉత్తర్వులు సాధించారని. పదోన్నతనులు. జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాల చెల్లింపు కోసం కృషి కొనసాగుతుందని. ఉపాధ్యాయుల శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని. కేర్ టేకర్లను నియమించి ఉపాధ్యాయులప్కె పని భారం తగ్గించాలని ఇటీవల జారీ చేసిన అసంబద్ధమ్కెన ట్కెం టేబుల్ సవరించాలని. అనేక పర్యాయాలు ప్రాతినిధ్యం చేయడంతో పాటు వారి పోరాటానికి అండగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచినప్పటి నుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి వారి గొంతుకగా ప్రాతినిధ్యం వహిస్తున్న తీరును మనం గమనిస్తూ చూస్తున్నామని. శాస్త్రీయ దృక్పథం నిజాయితీ నిబద్ధత అవగాహన కలిగిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరగకుండా




శ్రమిస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఒకటి ఓటుతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్, సిఐటియు నాయకులు మాసంపల్లి నాగయ్య తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డి తెలంగాణ మీ సొంత జాగీరా..?

### -చంద్రబాబును అడ్డుకునే హక్కు మీకు ఎక్కడిది
### -తెలుగుదేశం నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్

హుజూర్ నగర్, నియోజక ఇన్చార్జి, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబును తెలంగాణ నుంచి తన్ని తరిమేసామని చంద్రబాబు తెలంగాణ ద్రోహి అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ప్కె హుజూర్ నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి తెలంగాణ నీ అయ్య జాగీరా అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలోని పుట్టిందని , ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. హ్కెదరాబాద్ మహా నగరాన్ని అభివృద్ధి తెలంగాణ తలసరి ఆదాయం పెరగటానికి మిగులు బడ్జెట్ ఉండటానికి చంద్రబాబు నాయుడు కారణమనే విషయాన్ని మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ లేఖ ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని అన్నారు. గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర ఓటమి చూసిన తర్వాత మీ నాయకుడు కెసిఆర్ తెలంగాణ ప్రజలకు మొహం చూపించలేక ఫామ్ హౌస్ కే పరిమితమయ్యాడని విమర్శించారు. ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ మెప్పుకోసం జగదీశ్వర్ రెడ్డి చంద్రబాబుప్కె నోరు పారేసుకుంటున్నారని విమర్శించారు. ఎల్లాకాలం సెంటిమెంట్ పనిచేయదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడుతున్న విషయాన్ని గ్రహించి, తెలుగుదేశం బలపడితే బిఆర్ఎస్ ఉనికి కోల్పోతుందనే అసహనంతో చంద్రబాబు నాయుడును విమర్శిస్తున్నారన్నారు. తెలంగాణలో పాలక పక్షమ్కెన కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించకుండా తెలుగుదేశం అధినేత అయిన చంద్రబాబు నాయుడు ప్కె విమర్శలు చేయటం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ప్కె మరోసారి తీవ్రమ్కెన వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి , టౌన్ పార్టీ నాయకులు తమ్మిశెట్టి రాములు , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వంశీ, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్ , మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు నాగేశ్వరావు నాయక్ , మేళ్లచెరువు మండల పార్టీ నాయకులు బుక్య బాలాజీ నాయక్ , రౌతు కొండలు , నల్లగొండ పార్లమెంటు నాయకులు పోలాగాని సురేష్ గౌడ్, గరిడేపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గౌడ్ , టిఎన్టియుసి పట్టణ నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్ , యల్లవుల వెంకన్న యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి:-22 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం తనిఖీ చేశారు. జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆర్మూర్ మండలం మునిపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వవిద్యాలయాలన్నింటికీ సన్నబియ్యం సరఫరా చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# మండలానికి 2360యూరియా బస్తాలు దిగుమతి

## -సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి..



చిగురుమామిడి,ఫిబ్రవరి22 (తెలంగాణ పత్రిక):మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుండగా సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు.మండలంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను దిగుమతి చేయాలని మంత్రిని కోరినట్లు చెప్పారు.చిగురుమామిడి గ్రామానికి 9వందల బస్తాలు,రేకొండ గ్రామానికి 560 బస్తాలు,ఇందుర్తి గ్రామానికి 9వందల బస్తాలు దిగుమతి చేసినట్లు రమణారెడ్డి పేర్కొన్నారు. రైతులకు సరిపడా యూరియాను దిగుమతి చేస్తామని రైతులు ఆధర్యపడవద్దని రమణారెడ్డి రైతులను కోరారు.

# కల్పవృక్ష వాహనంపై శ్రీవారి ఊరేగింపు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22యదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.మూడో రోజైన శనివారం ఉదయం వెంకటేశ్వర స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి నిత్యారాధనలు చేశారు.అనంతరం యాగశాలలో చతుస్థానార్చన మూర్తి కుంభ హెూమాములు నిర్వహించారు. ఇష్టి యాగశాలలో సకల శత్రు బాధలు,రోగ నివారణకు నరసింహ ఇష్టి పవనము చేపట్టారు. పూజల అనంతరము కల్పవృక్ష వాహనం మీద శ్రీవారు కొలువుదీరి ఆలయ తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ప్రధాన పూజారి శ్రవణాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులు పాల్గొన్నారు. స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు.. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి హాజరు స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలలో మూడవ రోజైన నేడు భీమవరం గోవింద పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు విచ్చేసి స్వామివారిని దర్శించి తమ దివ్య మంగళశాసనములను అనుగ్రహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సింహాచలం శ్రీ వరాహ నరసింహ స్వామి వారి పట్టు వస్త్రాలను శేష మాల చందనమును సమర్పించారు.. పై కార్యక్రమాలలో స్వర్ణగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు దంపతులు పాల్గొన్నారు.

# రాయికోడ్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు సమావేశం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22 రాయికోడ్ మండల కేంద్రం లో నరేందర్ రెడ్డి, అందోల్ నియోజక వర్గం లోని రాయికోడ్ మండల నుండి మెజారిటీ ఇవ్వాలని అన్నారు రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు"కార్యకర్తలు శనివారం రోజు మధ్యాహ్నం రాయికోడ్ మండల కేంద్రంలో ఉమ్మడి నిజామాబాద్ -మెదక్ - ఆదిలాబాద్ - కరీంనగర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి, గెలుపు కొరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశ - నిర్దేశం చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు మండల యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పటేల్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బసరాజ్ పటేల్ మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ కేదార్నాథ్ పటేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ సొసైటీ డైరెక్టర్ శీను . నాయకులు ఎండి సుల్తాన్ మక్బుత్ సామిదాస్ రఫీక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యూత్ సభ్యుని కుటుంబానికి ఆర్థిక భరోసా

## -మన కుటుబాలకు మన ఆర్థిక భరోసా లో భాగంగా
## -లక్ష్మీ నారాయణ పురం గ్రామంలో ఆపదలో మేమున్నామనే మనోధైర్యం



పాలకుర్తి ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యుడు తూడి నాగన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మన కుటుంబాలకు మన ఆర్థిక భరోసా కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులకు రూ. 7 వేల 600 వందలను అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు బండిపెల్లి యాదగిరి మాట్లాడుతూ ఆపదలో ఉన్న యూత్ సభ్యుల కుటుంబాలకు మేమున్నామనే మనో ధైర్యాన్ని కల్పిస్తూ ఆదుకోవాలనే సంకల్పంతో సంఘం తరపున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్టు బండిపెల్లి మధు, బండిపెల్లి మనోహర్, తూటి భాస్కర్, చీటూరి ప్రభాకర్, బండిపెల్లి రమేష్, బండిపెల్లి ఉపేందర్ (పెద్ద) మాధారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



పాలకుర్తి,ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఏసి రెడ్డి కాలనీకి చెందిన కర్నెకంటి రాజేష్ (మెకానిక్)వారం అనారోగ్యంతో ఈ నెల 15న మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య, పరామర్శించి 50కిలోల బియ్యం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య లక్ష్మీ, కూతుళ్ళు, కుటుంబ సభ్యులు, వెంకటాచారి, భైరు భార్గవ్, బొబ్బల శ్రీనివాస్, ఎడవెల్లి సునీల్ మహాజన్, కత్తుల నరేష్ యాదవ్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, మామిండ్ల యాకయ్య, సలేంద్ర సంపత్ యాదవ్, గాదేపాక రాములు, అవిరినేని సోమేశ్వర రావు, కమ్మగాని పరమేశ్వర్, ఎండీ సలీం, వీరమనేని నర్సింహారావు, మామిండ్ల సోమయ్య, గాదెపాక రాంచంద్రం, కామారపు సునీల్, వంగ అశోక్, గడపురం భాస్కర్, పసులాది ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..

# హైదరాబాద్‌లో నడిరోడ్డుపై తండ్రిని హత్య చేసిన కొడుకు

మేడ్చల్ జిల్లాలో కన్న కొడుకే తండ్రిని నడిరోడ్డుపై హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ దారుణ ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్‌లోని లాలాపేటకు చెందిన 45 ఏళ్ల మొగిలిని అతని తనయుడు సాయికుమార్ హత్య చేశాడు. తండ్రీకొడుకులు ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తున్నారు. మొగిలి నిత్యం మద్యం తాగి ఇంట్లో గొడవ చేస్తుండటంతో కొడుకు హత్య చేసినట్లు చెప్పారు.శనివారం మధ్యాహ్నం లాలాపేట నుండి మొగిలి బస్సులో బయలుదేరగా, కొడుకు ద్విచక్ర వాహనంపై అనుసరించాడు. ఈసీఐఎల్ బస్ స్టాండ్ వద్దకు రాగానే తండ్రి మొగిలి బస్సు దిగాడు.

# రెంటాల సోమయ్య మృతి బాధాకరం

## -మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య



హుజూర్ నగర్, నియోజక ఇన్చార్జి, ఫిబ్రవరి 22 , (తెలంగాణ పత్రిక)హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని గోవిందాపురంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన రెంటాల సోమయ్య కుటుంబాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంటాల సోమయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన ఆశయాలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు పి.పి పల్లె నాగేశ్వరరావు, సూర్యాపేట డిప్యూటీ డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ ,డాక్టర్ కందుల గోవింద్, మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు,ఇట్టిమల్ల బెంజిమెన్ ఇట్టిమల్ల శ్రీను రాంబాబు, వినోద్, విమన్ పాల్గొన్నారు.

# రైతులపై రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపుతుంది

## -యూరియా కొరత లేకుండా చూడాలి
## -యూరియా బ్లాక్ దందాను నివారించాలి
## -ఏ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్




చొప్పదండి, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22 జిల్లాలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఒక ప్రకటనలో అన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. యూరియా కోసం రైతులు రోజుల తరపడి ఎదురుచూడాల్సిన పరిస్థి ఏర్పడిందని అన్నారు. రైతులే రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం యంత్రాంగం కండ్లు మూసుకొని గాడిదపండ్లు తోముతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెనకటి రోజులను చూపిస్తుందని విమర్శించారు.యూరియా కొరత జిల్లా అంతట నెలకొందని ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రలో, మాములు మత్తులో తూలుతుందని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయశాఖ అధికారులు, పర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు కుమ్మక్కు అయ్యి యూరియా కొరతను సృష్టించి బ్లాక్ లో ఎక్కువ రెట్లకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. యూరియాను బ్లాక్ చేయకుండా కొరత లేకుండా రైతులకు అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఏఐఎఫ్ బి ఆధ్వర్యంలో రైతులతో కలసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# నీటి శాఖ మంత్రి జిల్లాలోనే ఎండుతున్న పొలాలు

## -ప్రభుత్వ వైఫల్యమే అంటున్న బిఆర్ఎస్ నాయకులు



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లాలో మునగాల, పెన్ పహాడ్, చివేంల, మోతే మండలాలలో రైతుల పంట పొలాలు ఎండిపోతుంటే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాల, వెంకటరాంపురం, నేలమర్రి గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్ళు అందించి, సూర్యాపేట జిల్లాలో మెట్ట ప్రాంతంలో వేలాది ఎకరాల్లో వరి పంట సేద్యం చేసి లక్షల టన్నుల ధాన్యాన్ని పండించిన రైతులు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వేలాది ఎకరాల్లో సేద్యం చేసిన వరిపంట కళ్ళ ముందు ఎండిపోతుంటే పశు వులను మేపుతూ, గొల్ల కురుమలకు వరి పంటను మేపేందుకు తమ భూమిని అప్పచెబుతూ కన్నీరు మున్నీరవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మునగాల మండల పరిధిలో తాడువాయి, వెంకటరాంపురం, నేలమర్రి, ఈదులవాగు తండా, రేపాల, సీతానగరం, నరసింహుల గూడెం మాధవరం, గ్రామాలలో స్థానిక రైతులు వేలరూపాయలు పెట్టుబడి పెట్టి, పురుగుమందులకు హెచ్చించి ఆర్థికంగా నష్టపోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే శ్రీరాంసాగర్ ద్వారా నీళ్లు విడుదల చేయాలని, లేకపోతే వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ సురేష్ కుమార్ కలిసిన గ్రామ యువ నాయకులు ప్రవీణ్ కుమార్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు ఫిబ్రవరి 22 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పట్టణం లోని సిద్ధి హెూటల్ లో నిర్వహించిన సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్య ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు సెట్విన్ చైర్మన్ గ్రీధర్ రెడ్డి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నెమిల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

## -బతుకు విలువలు తెలిపే దిక్సూచి ఉపాధ్యాయుడు
## -ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్ గౌడ్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22 జీవిత సత్యాన్ని ఆవిష్కరిస్తూ నైతిక విలువలతో బతుకు విలువ తెలిపే దిక్సూచి ఉపాధ్యాయుడని నెమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్ గౌడ్ అన్నారు.శనివారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు.దేశాభివృద్ధికి పిల్లల భవిష్యత్తు తోడ్పడాలని, వేసవిలో ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలని మొక్కల పెంపకం చేపట్టాలని విద్యార్థులకు చెప్పారు.కలెక్టర్ గా పంజా చైతన్య,ప్రధానోపాధ్యాయులుగాఎం.సాత్విక,సర్పంచిగా చందన,ఉపాధ్యాయులుగావరుణ్,మణికంఠ,హారిక,ప రమేశ్వరి,తనుజ,లక్ష్మీ ప్రియ చక్కగా వ్యవహరించారు.న్యాయ నిర్ణయాలుగా ఉపాధ్యాయులైన హేమమత, ఎం.భార్గవి,రజితలు వ్యవహరించారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు.

# బైక్ పై 25 లీటర్ల సారా తరలింపు

**-వెంబడించి పట్టుకున్న పోలీసులు..**
**-ఇద్దరిపై కేసు నమోదు. బైక్ స్వాధీనం.**
**- ఎస్సై రమేష్ బాబు**

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 22: బైక్ పై ఇద్దరు వ్యక్తులు తరలిస్తున్న నాటు సార ను ఎస్ఐ చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు వెంబడించి పట్టుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం మండలంలోని వావిలాలలో పెట్రోలింగ్ చేసి ఆలేరు పెట్రోలింగ్ కోసం వెళ్తున్న క్రమంలో ఆలేరు క్రాస్ రోడ్ వద్ద ఇద్దరు వ్యక్తులు బైక్ పై వస్తూ మా పోలీసు వాహనాన్ని చూసి పారిపోతున్నారు. వెంటనే మేము వారిని వెంబడించి పట్టుకున్నాము. వారి వద్ద 25 లీటర్ల నాటు సారా లభించింది. దీని విలువ రూ. 10వేలు ఉంటుంది. బైకు తో పాటు సంబంధిత సారాయి తో



పట్టుబడిన సంధ్య తండకు చెందిన బానోతు సంతోష్, ధర్మ తండకు చెందిన బానోతు నరేష్ ల ను పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం, గరుడ సేవ

మఠంపల్లి, ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోక్తముగా నిర్వహించబడినది. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామి వారికీ గరుడ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేముల వీరాంజనేయులు, నాగమణి, మద్దెల బిక్షమయ్య అచ్చమ్మ, పాల్వాయి రాములు, పద్మావతి, శ్రీనివాసరెడ్డి వారలు పాల్గొన్నారు.



# లక్ష్యాలకు దూరంగా పర్యావరణ పరిరక్షణ సదస్సులు

ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ఐక్యరాజ్యసమితి గత సంవత్సర కాలంలో నాలుగు సదస్సులు జరిపింది. అందులో ముఖ్యమైనది, నవంబర్-డిసెంబర్ (2024)లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్-సి.ఒ.పి)-29. అది 'బాకు' నగరం (అజర్ బైజాన్)లో జరిగింది. ఈ నగరం వింతగా సముద్రమట్టం కంటే కిందనుండే ప్రదేశం. వాతావరణ తీవ్రతలకు వేగంగా గురయ్యే ప్రదేశాలలో ఇదొకటి. ఈ సమావేశాలు 2023లో జరిగిన దుబై నగర (అరబ్ ఎమిరేట్స్) కాప్-28కి కొనసాగింపుగా జరిగాయి. అదేవిధంగా 2024లో జీవ వైవిధ్యత సంరక్షణపై కొలంబియాలోనూ, భూముల ఎడారీకరణ, కరువుపై సౌదీ అరేబియాలోనూ, ప్లాస్టిక్ వాడకంపై దక్షిణ కొరియాలోను చర్చలు జరిగాయి. ఈ సదస్సులలో వివిధ దేశాల (193) ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణయ నిపుణులు, పరిశ్రమాధిపతులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాల ద్వారా అనుకొన్న లక్ష్యాలు సాధించే దిశగా అన్ని దేశాలు కృషి చెయ్యాలని, వాటికి తగిన సాంకేతికాలు, ఆర్థిక దన్ను సదరు దేశాల మధ్య విస్తరించబడాలని ఐక్యరాజసమితి ప్రణాళిక రూపొందించింది. ఈ నాలుగు సదస్సులు ఎప్పటిలాగే లక్ష్యాలకు దూరంగానే ముగిశాయి. ఈ నాలుగు అంశాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. జీవ వైవిధ్యతకు కలుగుతున్న సంక్షోభం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉంది. అలాగే పర్యావరణ పరిరక్షణలో కీలకమైన సాంకేతికాల వినియోగంతో ముడిపడి వుంది. ప్లాస్టిక్ వాడిక సామాజిక అంశాలు, భూ భాగాల క్షీణత కూడా పర్యావరణ పరిరక్షణతో ముడిపడి వున్నది. వీటివల్ల వలస వాదుల పీడనకు గురైన జాతులు, వర్ధమాన దేశాలు (బీద దేశాలు) అధికంగా నష్టపోతున్నాయని అర్థమౌతూనే వుంది. ఈ సంక్షోభాలు తీవ్రమౌతూనే ఉన్నాయి. ప్రపంచం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతున్నదని అనుభవాలు తెలుపుతూనే ఉన్నాయి. ఈ రకమైన చర్చలు గత 35 సంవత్సరాలుగా వివిధ దేశాల్లో జరపటం ఆనవాయితీగా మారింది. ఆచరణకు నోచుకోని తీర్మానాలను రూపొందించటమూ మానటం లేదు. గత సంవత్సరం జరిగిన ఈ నాలుగు సమావేశాల చర్చలు కూడా సమస్య పరిష్కార దిశలో లేవనే చెప్పాలి. ఒకవేళ పరిష్కారాలు సూచించినా, అవి ఆచరణకు అనుకూలమైనవని ఎక్కువ మంది భావించలేకపోతున్నారు. కారణమేంటి? ధనిక దేశాలకు, పేద దేశాలకు మధ్య ఉన్న అవసరాలు, అవకాశాలు భిన్నంగా ఉండటం ముఖ్య కారణమని తెలుస్తూనే ఉంది. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాలు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడంలేదు. దానికి ముఖ్య కారణం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉన్న 'పోటీ',




రాజకీయ ఎత్తుగడలు, ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే హస్వ దృష్టి. అలాగే పూర్తిగా కార్పొరేట్ల పరిష్వంగంలో చిక్కుకున్న ప్రభుత్వాధినేతలు. కొలంబియాలో జరిగిన జీవ వైవిధ్యతను కాపాడుకొనే చర్చలు విఫలం కావటానికి మూలం, భూ వనరులను, సాంకేతికాలను వినియోగించే విధానాల పరమైన విభేదాలు. దక్షిణ కొరియాలో జరిగిన ప్లాస్టిక్ వినియోగం వల్ల వాటిల్లే ప్రమాదంపై చర్చల్లో వాణిజ్య కార్పొరేట్లకు పర్యావరణ ఉద్యమకారుల మధ్య అంతరం. అలాగే "బాకు" నగరంలో జరిగిన చర్చల్లో, పెట్రోలు ఉత్పత్తి దేశాల మధ్య, బొగ్గుపై ఆధారపడుతున్న దేశాల మధ్యనున్న విరుద్ధ అవగాహనలు, సాంకేతికాల విస్తరణకు సిద్ధపడని కార్పొరేట్ సంస్థల అభిప్రాయాలు%ఔ%వెరసి సరైన తీర్మానాలకు నోచుకోలేదు. ప్లాస్టిక్ ఎగుమతుల వల్ల ఆర్థిక లబ్ధి పొందుతున్న దేశాలు, తమకు అనుకూలమైన ప్రతిపాదలను చేశారు. అలానే శిలాజ ఇంధనాలు (పెట్రోలియం) ద్వారా ఆర్థిక వ్యవస్థను నడిపే దేశాలు వాటి నియంత్రణ విషయంలో సుముఖంగా లేవు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు కావాల్సిన ఆర్థిక సహకారమిచ్చేందుకు మిగతా దేశాలు సుముఖంగా లేవు. అనగా సాలీనా 700 బిలియన్ డాలర్ల ఖర్చుకు జీవ వైవిధ్యత వున్న బడుగు దేశాలు వెనకాడుతున్నాయి. వాతావరణ తీవ్రతల్ని అదుపులో ఉంచేందుకు కావాల్సిన 1.3 ట్రిలియన్ డాలర్ల సహాయాన్ని ధనిక దేశాలు ఇవ్వటానికి సిద్ధంగా లేవు. పైగా ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార వ్యవస్థలు (ధనిక దేశాల్లోవి) ఈ నిధిని సమకూర్చే విధంగా ప్రయత్నం చేయగలవని, అప్పటి వరకు కేవలం 300 బిలియన్ డాలర్లకు అందించగలమని ధనిక దేశాల ప్రతినిధులు చెప్పారు. ధనిక దేశాలకనుకూలంగానే తీర్మానాలు రూపొందాయి. అయినా ఆ నిర్ణయాలు ఆచరణలో అమలుకావడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది.

# ఉద్యోగ ఖాళీల భర్తీ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-టి పి సి సి అధికార ప్రతినిధి ట్రైకాన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ వెల్లడి**

-సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ ఆదేశాల మేరకు సిరిసిల్లలో బంజారా సంఘాల సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బెల్లయ్య నాయక్ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డిని గెలిపించాలని తద్వారా అప్పన హౌస్ లో కాంగ్రెస్ పార్టీ బలం పెరుగుతుందన్నారు. అసెంబ్లీలో చేసిన తీర్మానాలను పాస్ చేయడానికి వీలుంటుందన్నారు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడం కోసం ప్రధానంగా బిజెపి, బీఆర్ఎస్ లు కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు. తాము గెలవలేమని భావించి పోటీ నుంచి తప్పుకున్న టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ఓడితే ఆ పార్టీ ఏమి చేస్తలేదనీ ప్రచారం చేసుకోవచ్చని ఆ పార్టీ నేత కేటీఆర్ భావిస్తున్నారని ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిన బీఆర్ఎస్ ఒకవైపు, కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి 65 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు, గ్రాడ్యుయేట్స్ కు ప్రణాళికాబద్ధంగా ఖాళీగా ఉన్న



ఉద్యోగాలు అన్నింటిని భర్తీ చేస్తూ పోతుందన్నారు. ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వాయిస్ ను చట్టసభలో బలంగా వినిపించి, ముఖ్యమంత్రి ద్వారా పనులు చేయించే సత్తా కలిగిన నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని, గ్రాడ్యుయేట్ ఓటర్లందరినీ కోరుతున్నట్లు బెల్లయ్య నాయక్ తెలిపారు. ఇందులో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్. వేముల స్వరూప రెడ్డి గడ్డం నర్సయ్య .కాముని వనిత మ్యాన ప్రసాద్. చక్రధర్ రెడ్డి వేముల రవి కొడిక్యాల రవీందర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ బొద్దుల శ్రీనివాస్ నల్ల శ్రావణ్ పాల్గొన్నారు

# ప్రజానుకూల దృక్పథంతో మెరుగైన విద్యా వ్యవస్థ

వార్షిక విద్యా స్థితిగతుల నివేదిక-2024 ఈ జనవరి 28న విడుదలైంది. దేశ వ్యాప్తంగా పౌరుల సాయంతో చేసిన ఇంటింటి సర్వే ఇది. గ్రామీణ భారతంలో విద్యార్థుల పఠన స్థాయి, బోధనా స్థాయి ఎలా ఉన్నదనే వివరాలు ఈ నివేదికలో ఉన్నాయి. దేశ పురోగతికి పునాది వంటి పాఠశాల విద్యా ప్రమాణాలు, సౌకర్యాలు గ్రామీణ భారత దేశంలో జాతీయ స్థాయిలోనే ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి. మరీ ముఖ్యంగా మన రాష్ట్రం విషయానికి వస్తే గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో సౌకర్యాలుగానీ, విద్యా ప్రమాణాలు కానీ జాతీయ స్థాయి సగటు కన్నా మరింత తీసికట్టుగా ఉండడం మరింతగా ఆందోళన కలిగిస్తుంది. ఆ నివేదిక నుండి కొన్ని వివరాలు (పట్టిక) మీ దృష్టికి తీసుకువస్తున్నాను. పట్టికలో పేర్కొన్న అంశాలను గమనిస్తే మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో విద్యార్థుల చేరిక అఖిల భారత స్థాయి కన్నా తక్కువగా ఉన్నదని స్పష్టమవుతున్నది. అలాగే రెండవ తరగతి పాఠ్యాంశాలను చదవగలిగిన మూడవ తరగతి, ఐదవ తరగతి విద్యార్థుల శాతం చాలా తక్కువగానూ, అఖిల భారత స్థాయితో పోలిస్తే ఇంకా తక్కువగాను ఉండడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. అలాగే విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యాల అందుబాటులో కూడా మన రాష్ట్రం అఖిల భారత సగటు కన్నా తక్కువ స్థాయిలో ఉన్నది. ఇక కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల సంఖ్య, విద్యార్థులు కంప్యూటర్లను వినియోగిస్తున్న పాఠశాలల సంఖ్య కూడా అఖిల భారత సగటుతో పోలిస్తే తక్కువగా ఉన్నది. గత కొన్నేళ్ళుగా మన రాష్ట్రంలో ఈ ప్రమాణాలు తగ్గుముఖం పట్టాయి. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో అధ్యయన ప్రమాణాలు ఇంతగా పడిపోవడానికి గత కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధి మీద దృష్టి పెట్టకపోవడమే కారణం. వరుసవారీ ప్రభుత్వాలు ప్రైవేటు విద్యాసంస్థల పట్ల ఉన్న మోజుతో గ్రామీణ ప్రాంత విద్యను పెంపొందించడంలో తీవ్ర అలసత్వం పాటించాయి. తగినన్ని నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించాయి. దీని మూలంగా విద్యార్జనలో మన రాష్ట్రం వెనుకబడిపోయింది. బోధనా సిబ్బంది నైతికత, విద్యార్థుల అధ్యయన ప్రమాణాలు, విద్యా ప్రమాణాలు వెనుకపట్టు పడ్డాయి. పైన పేర్కొన్న ప్రమాణాలలో బీహార్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిషా, త్రిపుర వంటి రాష్ట్రాలు మన రాష్ట్రం కన్నా మెరుగైన స్థితిలో ఉండడం మనకు సిగ్గుచేటైన విషయం. నూతన విద్యా విధానంలోని 26.1 పేరాలో ఈ కింది విధంగా పేర్కొన్నారు. 'పిల్లలకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం సమాజ మెరుగైన భవిష్యత్తుకు అవసరం కాబట్టి విద్యా రంగంలో పెట్టుబడులు గణనీయంగా పెంచడానికి ఈ విధానం కట్టుబడి ఉంది. దురదృష్టవశాత్తు 1968 విద్యా విధానం, తదనంతరం సవరించిన 1986 విద్యా విధానం, ఆపై 1992లో పునరుద్ఘాటించిన విద్యా విధానాల్లో పేర్కొన్నట్లు విద్యా రంగానికి స్థూల జాతీయోత్పత్తిలో ఆరు శాతం నిధులు కేటాయించాలన్న లక్ష్యానికి ఇన్నేళ్లుగా చేరుకోలేకపోయాం. ప్రస్తుతం మన దేశంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి కేటాయించిన నిధులు స్థూల జాతీయోత్పత్తిలో 4.43 శాతంగా ఉన్నాయి. అలాగే ప్రభుత్వ మొత్తం వ్యయంలో విద్యా రంగ వ్యయం కేవలం 10 శాతానికే పరిమితమై ఉన్నది (ఆర్థిక సర్వే 2017-18). అభివృద్ధి చెందిన, చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే ఈ గణాంకాలు చాలా స్వల్పం'. ప్రభుత్వ విద్యా రంగంలో పెట్టుబడులు జాతీయ స్థాయిలోనే అత్యల్పంగా ఉన్నాయి. మన రాష్ట్రంలో అయితే మరింత తక్కువగా ఉన్నాయి. ఉదాహరణకు 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ విద్యారంగ వ్యయం 12.3 శాతం ఉన్నది. ఇది 2023-24 సంవత్సరంలో రాష్ట్రాల విద్యా రంగ వ్యయ సగటు 14.7 శాతానికన్నా చాలా తక్కువ. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞాన చోదక అభివృద్ధి, డిజిటల్ పరిపాలన, నాలెడ్జ్ హబ్, కృత్రిమ మేధ వినియోగం పెంపుదల వంటి లక్ష్యాలు సాధించాలని నిర్దేశించుకున్నది. ఈ లక్ష్యాలు సాధించాలంటే విద్యారంగ అభివృద్ధి ముఖ్యంగా గ్రామీణ విద్యారంగ అభివృద్ధి మీద ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. లేకుంటే స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 కాగితం మీద కలగానే మిగిలిపోతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర ప్రాతిపదికన 3-5 ఏళ్ల వయసున్న పిల్లలకు ప్రీ-స్కూలింగ్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధికి అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడం, విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించడం, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం వంటి చర్యలకు అవసరమైన నిధులు కేటాయించాలి. ఎస్సి, ఎస్టి, ఒబిసి విద్యార్థుల వసతి గృహాలు ఎంత దయనీయమైన పరిస్థితులలో ఉన్నాయో వివరిస్తూ గతంలోనే నేను మీకు ఒక లేఖలో తెలియజేశాను. కాబట్టి ప్రభుత్వం తక్షణం ఈ వసతి గృహాలను ఆధునీకరించే పనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ప్రైవేటు విద్యా సంస్థలను ముఖ్యంగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించే వైఖరికి స్వస్తి చెప్పి ప్రభుత్వ విద్యా వ్యవస్థను, ప్రభుత్వ విశ్వవిద్యాల యాలను పటిష్టం చేసే చర్యలు చేపట్టి తద్వారా అల్పాదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించాలి. విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ల నియామకంతో రాజకీయ జోక్యం లేకుండా డాక్టర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి ఉద్దండులను నియమించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. వైస్-ఛాన్సలర్ల నియామకంలో రాజకీయ జోక్యం పెరగడం మూలంగా విశ్వవిద్యాలయాల ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. ఏ రాష్ట్ర భవిష్యత్తు అయినా విశ్వవిద్యాలయాల బోధనా ప్రమాణాలు, బోధనా సిబ్బంది నైతికత మీద ఆధారపడి ఉంటాయి. విద్యారంగ సర్వతోముఖాభివృద్ధికి, వికాసానికిగాను బోధానా సిబ్బంది నియామకాల్లో అన్ని ప్రాంతాల వారికి, నిర్లక్ష్యానికి గురైన తరగతుల వారికి తగు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడంపై తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు

**- మొన్న సుంకిశాలలో రిటైనింగ్ వాల్, నేడు ఎస్-ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలాయన్న హరీశ్ రావు**
**- కాంగ్రెస్ కమీషన్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపాటు**
**- ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదేనని ఎద్దేవా**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలడం కాంగ్రెస్ కమీషన్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఎక్స్ వేదికగా ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ అసమర్థతకు, చేతగానితనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదేనని ఎద్దేవా చేశారు. వరుస ఘటనలు కాంగ్రెస్ కమీషన్ సర్కార్ వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని హరీశ్ రావు అన్నారు. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్న విషయం తెలిసినప్పటికీ ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్-ఎల్‌బీసీ సొరంగం కూలిన ఘటనలో కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు తెలిసిందని రాసుకొచ్చారు. మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లుగా తెలుస్తోందని, వారిని క్షేమంగా బయటకు తీసుకు వచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. వెంటనే డీ-వాటరింగ్ చేసి, విద్యుత్‌ను పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకు రావాలని హరీశ్ రావు అన్నారు. ఈ ప్రమాద ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ దర్యాప్తు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ పనులు జరుగుతుండగా టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ పనులు నాలుగు రోజుల క్రితమే పునఃప్రారంభమయ్యాయి.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం ఎలా జరిగిందో చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**- ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలిపోయిన వైనం**
**- హుటాహుటీన హెలికాప్టర్ లో ఘటనస్థలికి చేరుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్**
**- సహాయక చర్యల పర్యవేక్షణ**

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఆయన హెలికాప్టర్ లో టన్నెల్ వద్దకు చేరుకున్నారు. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా టన్నెల్ కూలిపోయిన ప్రదేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉదయం 8 గంటలకు కార్మికులు సొరంగం లోపలికి వెళ్లారని, ఉదయం 8.30 గంటలకు బోరింగ్ మెషీన్ ను ఆన్ చేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 20 మీటర్లు డ్రిల్లింగ్ చేయగానే టన్నెల్ లోకి నీళ్లు లీక్ అయ్యాయని వివరించారు. టన్నెల్ లో ఒకవైపు నుంచి నీరు లీక్ కావడంతో మట్టి కుంగిపోయిందని తెలిపారు. బోరింగ్ మెషీన్ ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టాడని, దాంతో బోరింగ్ మెషీన్ వెనకున్న 42 మంది కార్మికులను బయటికి పంపించివేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బోరింగ్ మెషీన్ కు ముందున్న 8 మంది బయటికి రాలేక టన్నెల్ లోపల చిక్కుకున్నారని తెలిపారు. వారిలో ఇద్దరు విదేశీ ఇంజినీర్లు, ఇద్దరు



మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. విదేశీ ఇంజినీర్లు మినహా మిగిలిన వారు యూపీ, ఝార?ండ్ కు చెందిన వారు అని వివరించారు. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని ప్రాణాలతో కాపాడేందుకు సర్వశక్తులా కృషి చేస్తున్నామని అన్నారు. 14 కిలోమీటర్ల లోపల ఉన్నందున సహాయ చర్యలు క్లిష్టంగా మారాయని తెలిపారు. ఇలాంటి ఆపరేషన్స్ లో నిపుణులైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తీసుకువస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తుద్ధితో పనిచేస్తుంది

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డినీ గెలిపించండి.
- ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే,బీజేపి ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుంది.
- నరేందర్ రెడ్డి గెలుపు సామాన్యుని గెలుపు.
- త్వరలో హుజురాబాద్ కు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల.
- అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంలో బీజేపీ టాప్.
- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, ఒడితల ప్రణవ్.

హుజురాబాద్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు సామాన్య మానవుని విజయమని,తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియాలో చేయడంలో బీజేపీ టాప్ లో ఉందని,విజయపథంలో ముందున్నం కాబట్టే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.పదేళ్ల బీజేపీ,బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని,2014 ఎన్నికల సమయంలో యాడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ మోడీ ప్రభుత్వం 11ఏళ్లలో 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు.అధికారంలోకి వచ్చిన యాడాదిలో 55,000 వేల ఉద్యోగాలు ఇచ్చామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదని,గతంలో ఉద్యోగుల జీతాల విషయంలో అవస్థలు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి తారీఖున జీతాలు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే,బీజేపి వాటిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని,బీజేపి పార్టీ తెలంగాణకు బడ్జెట్ లో అన్యాయం చేసిందనీ 8 మంది ఎంపీలు ఉన్నా బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని,బీజేపి,బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నాయని అన్నారు.ఫీజ్ రెంబర్స్మెంట్ ద్వారా అనేక మంది పట్టభద్రులుగా మారారని గుర్తు చేశారు.ట్యూషన్ చెప్పుకునే సాధారణ స్థాయి నుండి విద్యావేత్తగా ఎదిగిన నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వాలని,పట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా,శాసన మండలిలో బలంగా కొట్లాడతరని అన్నారు.ఎమ్మెల్సీ గా గెలిచిన జిల్లా




కేంద్రంలో గ్రాడ్యుయేట్ భవన్ నిర్మిస్తానని తెలిపారు.త్వరలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని అన్నారు.రానున్న మూడు నెలల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి చొరవతో నూతన బోర్ మోటర్ ని బిగింపు



**- మున్నూరు కాపు సంఘ భవనం వద్ద**

వెల్గటూర్ ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి లో మున్నూరు కాపు సంఘ భవనం వద్ద ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో బోర్ మరియు బోర్ మోటార్ ను మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పాదం దుబ్బ స్వామి ఆధ్వర్యంలో ఈరోజు బోర్ మోటార్ ను బిగించడం జరిగింది. దుబ్బ స్వామి మాట్లాడుతూ మేము ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దగ్గరికి వెళ్ళి మాకు బోర్ కావాలి అనగానే వెంటనే స్పందించి బోర్ మరియు బోర్ మోటర్ బిగించినందుకు మా స్తంభంపెల్లి మున్నూరు కాపు సంఘం తరుపున లక్ష్మణ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరక్టర్ సప్ప లింగయ్య, హరి ప్రశాంత్, గోరువంతులా రాజయ్య, పాదం మల్లయ్య, గుర్రం రాజారెడ్డి,తర్ర భూమన్న,పాదం రవి,పాదం అశోక్,గూరువంతుల దుబ్బన్న ,పాదం తిరుపతి, గెరువంతుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఖమ్మం జిల్లాప్రధాన కార్యదర్శిగా పేరం మల్లయ్య నియామకం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 22): పేరం మల్లయ్య కు నియామక పత్రాన్ని అందజేస్తున్న జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా పేరం మల్లయ్య ఎన్నికయ్యారు. శనివారం ఖమ్మం లోని మాల మహానాడు సమావేశంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి కమిటీల నాయకుల ఆధ్వర్యంలో పేరం మల్లయ్య ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పేరం మల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి మరింత కృషి చేస్తానని చెప్పారు. జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలు , మండలాలు గ్రామాలు పర్యటించి మాలలను ఏకతాటి పైకి తెచ్చి, జిల్లాలో ఉన్న మాలల సహకారంతో ముందుకు సాగుతానని చెప్పారు. మాలల సమస్యలను ఎదుర్కోవడంలో ఎల్లప్పుడూ ముందుంటానని పేరం మల్లయ అన్నారు. తన ఎంపికకు కృషి చేసిన జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకబ్ ప్రతాప్, మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, మాల మహానాడు ఖమ్మం జిల్లా సలహాదారులు జట్టి నవీన్ బాబు, కొట్టే నాగేంద్రబాబు , మాల మహానాడు యూత్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాసుమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మడుగుల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పాని నాగేష్, మాల మహానాడు రాష్ట్ర యువజన నాయకులు ఎర్రమళ్ళ దినేష్ , మాల మహానాడు రాష్ట్ర





సోషల్ మీడియా కన్వినర్ పెరుమళ్ళ ధనమ్మ, మాల మహానాడు జిల్లా నాయకులు బైరం గోపి, పేరం పవన్, మాల మహానాడు డివిజన్ నాయకులు చింతపల్లి శేఖర్, ఎస్సీ ఉద్యోగస్తుల సంఘం నాయకులు పెట్ట శ్రీనివాస్, తాళ్లపల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మనీరు మింగిన కడుపులో బిడ్డ,సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ టెక్నిషియన్

ఏటూరునాగారం ఫిబ్రవరి22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా మారుమూల ప్రాంతం వెంకటాపురం మండల కేంద్రంలోని రాచపల్లి గ్రామానికి చెందిన ఎగ్గం సునీత 26 సంవత్సరాల గర్భిణీ స్త్రీకి మూడవ కానుపు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది వెంకటాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తీసుకొచ్చారు,అక్కడ పరీక్షించిన వైద్యులు కడుపులో బిడ్డ ఆరోగ్యం సరిగా లేదని ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి రిఫర్ చేశారు,ఇక్కడ స్త్రీ ప్రసూతి ప్రత్యేక నిపునురాల సమక్షంలో ప్రాథమిక పరీక్షలు చెయ్యగా కడుపులో బిడ్డ ఉమ్మనీరు మింగిందని ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతుందని ములుగు జిల్లా ఆసుపత్రికి రిఫర్ చెయ్యగా 108 అంబులెన్స్ లో తీసుకెళ్తున్న క్రమంలో టెక్నిషియన్ ఆరోగ్య పరిస్థితి ని పరీక్షించి ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో గోవిందారావుపేట మండల కేంద్రం చివర్లో పురిటినొప్పులు అధికం అవడాన్ని,రక్త స్రావం అవుతున్న పరిస్థితి ని గమనించిన టెక్నిషియన్ శివలింగంప్రసాద్ తక్షణమే తేరుకొని ఎంతో చాక చక్యంగా మెడకు బొడ్డు చుట్టుకొని ఉన్న శిశువును ఎంతో జాగ్రత్తగా సుఖ ప్రసవం చెయ్యగా పండంటి ఆడ నవజాత శిశువు జన్మించింది.వెంటనే ఆ నవజాత శిశువుకి ప్రాథమిక పరీక్ష సక్షన్ చేసి ఊపిరి పోశారు.అనంతరం తల్లికి బిడ్డకు కావాల్సిన



వైద్యం అందిస్తూ మెరుగైన వైద్య సేవలకై ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాణాపాయం నుండి సుఖ ప్రసవం చేసి పసి పాపా ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది ని,అంబులెన్స్ సంస్థకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి,శివలింగంప్రసాద్,పైలట్ దశరథ్,గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు,స్థానిక ఆశ వర్కర్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల

గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక): అల్ఫోర్స్ విద్యాసంస్థలతో వేలాది మందికి ఉజ్వల భవిష్యత్ అందించిన గొప్ప విద్యావేత్త నరేందర్ రెడ్డినీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ పట్టణంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆంధ్ర విద్యా సంస్థలకు ధీటుగా విద్యాబోధన అందించేందుకు కరీంనగర్ లో నరేందర్ రెడ్డి విద్యా వ్యవస్థలు ఏర్పాటు చేయడంతోనే స్థానికులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకువచ్చారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు స్థాపించి, వేలాది మందికి విద్యా బోధన చేసిన విద్యా వేత్త నరేందర్ రెడ్డి నీ గెలిపించే విధంగా సమిష్టిగా కృషి చేయాలన్నారు. నరేందర్ రెడ్డి గెలుస్తే విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు తెచ్చేందుకే కృషి చేస్తారన్నారు. పట్టణంలో పలు వార్డుల్లో పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత



ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, ఎన్నెల్లి స్వామీ, చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యురుప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు

ఏటూరునాగారం(రొయ్యురు) ఫిబ్రవరి22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరును అకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకై, రోజూ వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వల గదిని, ల్యాబ్ టెక్నీషియన్ రూమును , రిజిస్టర్ లను పరిశీలించారు. అటు తర్వాత సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి , మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, లేనియెడల శాఖ పరమైన కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్. చంద్రకాంత్, స్టాఫ్ నర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాల పట్ల గొప్ప మనసు చాటుకున్న పూర్వ విద్యార్థినీ

గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ పాఠశాలలో గతంలో ఆరవ తరగతి వరకు చదువుకున్న అనంతోజ్ లాస్య సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు ఏ విధంగానైన సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో జనవరి 26 న పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు బుక్స్, రిజిస్టర్, బీరువా, టేబుల్స్, చైర్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థుల బాధలు చూసి ముందుకు వచ్చిన లాస్య కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల తరపున లాస్య దంపతులకు సన్మానం చేశారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొలువుల జాతర..

హైదరాబాద్, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

# రొయ్యూరుప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు...





ఏటూరునాగారం(రొయ్యూరు) ఫిబ్రవరి22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరును అకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకై, రోజూ వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వల గదిని, ల్యాబ్ టెక్నీషియన్ రూమును , రిజిస్టర్ లను పరిశీలించారు. అటు తర్వాత సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి , మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, లేనియెడల శాఖ పరమైన కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్. చంద్రకాంత్, స్టాఫ్ నర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీలత రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినగిరిజన మోర్చా నాయకులు

మఠంపల్లి: ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలు గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి ఎన్నికైన సందర్భంగా శనివారం మఠంపల్లి మండల బిజెపి ఎస్టీ మొర్చా అధ్యక్షులు భూక్యా శివాజీ రాథోడ్ నాయక్ ఆధ్వర్యంలోసూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ని కలసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువ తో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లో పార్టీ బలోపేతం కోసం ఐక్యమత్యంగా కృషి చేయాలని త్వరలో తాను మండలాల పర్యటనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి నాయక్, పాలక వీడు మండల అధ్యక్షులు నరి నాయక్, తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి...

## - లోకేశ్వరంలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక): ఎమ్మెల్సీ ఎన్నికల ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం లోకేశ్వరం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్తించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే డీఎస్సీ నిర్వహించి సుమారు 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకై చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు కూడా నిరుద్యోగుల సమస్యలు తెలిసిన మన నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత పట్టభద్రుల పై ఉందని అన్నారు. అదేవిధంగా లోకేశ్వరం మండలంలో 784 మంది పట్టభద్రులు ఉన్నారని ప్రతీ ఒక్కరు కూడా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసే అధికార పార్టీ అభ్యర్థికే మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి స్వచ్ఛందంగా పట్టభద్రులకు మూడు లక్షల భీమా హామీని కూడా ఆయనను గెలిపించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం,ముధోల్, కుబీర్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కృషి ఐటిఐ జాబ్ వేళాకు అనూహ్య స్పందన




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 22కృషి ఐటిఐ లో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని కృషి ఐటిఐ మరియు పారామెడికల్ ఇన్నిట్యూట్ నిర్మాణ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చిందని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ జాబ్ మేళాకు అర్హత ఉన్న 120 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని అన్నారు. ఎక్కువ అభ్యర్థులు మహిళలే కావడం గమనార్హం.ఈ జాబ్ మేళాలో వెయిటింగ్ లిస్టులో ఉన్న 200 మంది తోపాటు మిగతా అందరికీ కూడా తదనంతరం జరిగే జాబ్ మేళాలలో వారికి కచ్చితంగా ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫార్మా రంగం లో ఎవరైనా ఉద్యోగం రాని వారు ఉంటే వారు నన్ను సంప్రదిస్తే నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఉద్యోగాలు ఇచ్చుటకు ప్రయత్నం చేస్తానని అన్నారు.నిర్మాణ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సంపత్ మాట్లాడుతూ 1000 మందికి పైగా జాబ్ మేళాకు హాజరయ్యారని అన్నారు. ఎటువంటి ఉద్యోగాలు అయినా సరే జాబు కోసం వెతికేవారు కృషి ఐటిఐ ప్రవీణ్ సార్ ని సంప్రదించాలని కోరారు.ఈ



జాబ్ మేళాకు హాజరైన కంపెనీలు వరుసగా కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్, యాక్సిస్ బ్యాంక్,ముత్తూట్ ఫైనాన్స్, స్ట్రైకర్ ఎలక్ట్రికల్స్,పవన్ మోటార్స్,హెచ్ ఆర్ కొ కంపెనీ,బెల్ స్టార్,క్రాఫ్ట్ టెక్ కో ఐటి సొల్యూషన్స్,ఏవీఎస్ డాటా సర్వీసెస్ కంపెనీలకు సంబంధించిన హ్యూమన్ రిసోర్స్ పర్సన్స్, ప్లేస్మెంట్ ఆఫీసర్స్,సీఈవో,కృషి ఐటిఐ ప్రెస్మెంట్ ఆఫీసర్లు రమేష్, శ్యామ్,యాకుబు,శ్రావణ్ రెడ్డి లు పాల్గొని ఈ మెగా జాబ్ మేళా ను విజయవంతం చేశారు.

# టాటా ఏఐఏ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం





## - ప్రజల నుంచి అనూహ్య స్పందన
## - 66 మంది రక్తదానం
## - 526 మందికి వైద్య పరీక్షలు

చిగురుమామిడి,ఫిబ్రవరి22 (తెలంగాణ పత్రిక):టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచిలో శనివారం మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు అనూహ్య స్పందన లభించింది. వైద్య సేవలు పొందేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఈ వైద్య శిబిరంలో న్యూరో,డెంటల్,ఐ కేర్ కన్సల్టేషన్లు ఉచితంగా అందించడంతో పాటు బ్లడ్ డొనేషన్ కార్యక్రమం కూడా చేపట్టారు.మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో 145 మందికి డెంటల్,175 మందికి కంటి, 152 మందికి న్యూరో-ఫిజికల్ పరీక్షలు నిర్వహించారు.మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో 66 మంది పాల్గొని రక్తదానం చేశారు.మొత్తం 526 మంది పరీక్షలు చేయించుకోగా, అవసరమైనవారికి మందులను ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యత అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు టాటా ఏఐఏ నిత్యం ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తుందన్నారు.రతన్ టాటా స్ఫూర్తితో దాతృత్వ సేవలను కొనసాగిస్తున్నామని అందులో భాగంగానే ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గతంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అన్నదానం,అనాథ పిల్లలు, వృద్ధాశ్రమాల్లో అన్నదానం, దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు గుర్తు చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ తమకు ఎంతో ఉత్సాహాన్ని,సంతృప్తిని ఇస్తోందని,భవిష్యత్తులో మరిన్ని సేవా,సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి కుటుంబానికి జీవిత బీమా ద్వారా ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో నిత్యం అవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,టాటా జీవిత బీమా పాలసీలు అన్ని వర్గాల ప్రజల కుటుంబ అవసరాలకు సరిపోయేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా సంస్థలు పారదర్శకత, నాణ్యతకు పెట్టింది పేరుగా ఉంటాయి.ఆ నమ్మకాన్ని కొనసాగిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో వీరస్వామి ఆదర్శ్ చంద్రశేఖర్ వెంకటేష్ వర్మ మహేందర్ శ్రీకాంత్ జి రాజు సృజన్ డి రమేష్ పాల్గొన్నారు.తాటికొండ అనిల్ కుమార్ శ్రీధన్వి మల్టీ స్పెషాలిటీ న్యూరో హాస్పిటల్ శ్రీ వైష్ణవి ఎస్సార్ మల్టీస్పెషల్టి డెంటల్ హాస్పిటల్ వాసన్ ఐ కేర్ సివిల్ హాస్పిటల్ వారు వైద్య సేవలు అందించారు.

# విద్యార్థులు విద్యతో పాటు కుటుంబ విలువలు తెలుసుకోవాలి





హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి ఫిబ్రవరి ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక) విద్యార్థులకు విద్యతో పాటు చిన్నతనం నుంచే కుటుంబ విలువలను తల్లిదండ్రులు తెలియజేయాలని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రుల కాళ్లు కడిగి వాళ్ళ ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు కుటుంబ విలువలను తెలిసే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని చదువుతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తున్న పాఠశాల యజమానియానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు ప్రియాంక,నాగేశ్వరరావు, సబీనా,రమాదేవి, సాజిదా, తేజస్వి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటా ప్రచారం

నిజామాబాద్ జిల్లా కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22.కోటగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్సి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా కోటగిరిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ ఉపాధ్యాయుల ప్రటభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి తమ అమూల్యమైన మొదటి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ పట్టభద్రుల ఓటర్లకు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యలను పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుసేన్ ఏఎంసి సభ్యుడు హైమద్ మైనార్టీ యువ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.



# వర్క్ వీసా పై ఖతర్ కి పంపిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తి రిమాండ్

వేములవాడ , ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక) షాత్రాజుపల్లికి చెందినటువంటి పొన్నాల కనుకయ్య మరియు మొగిలి రామస్వామి అను వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసా మీద పంపిస్తానని హుమాయున్ నగర్ హైదరాబాద్ కి చెందిన షేక్ షాజహాన్ బేగం ఏ షేక్ ఫాతిమా అనునామె మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరివద్ద వద్ద %=ం% 1,15,000/- రూపాయలు తీసుకుని వారిని వర్క్ వీసా పై పంపించకుండా మరియు వారి డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేసి%శీ%ది. ఈమె ఇలాగే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని మరి కొంతమందిని కూడా ఇలాగే మోసం చేసిందని తెలిసింది. బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇంకా ఎవరైనా ఈమె ద్వారా మోసపోయినటువంటి బాధితులు ఉంటే వేములవాడ టౌన్ పోలీస్ వారిని సంప్రదించగలరని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు.

